మన సమగ్ర

ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)

Ph: 9440032006

రాజన్న సిరిసిల్ల	సోమవారం	02.11.2026	సంపుటి : 01	సంచిక : 303	పేజీలు : 12	వెల : 2/-
RAJANNA SIRICILLA	MONDAY	02.11.2026	Volume : 01	Issue :303	Pages : 12	Cost : 2/-

దీపావళికి ముందే ధరల బాదుడు

- వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై మరో రూ.10 పెంపు


2లో

నవంబర్‌లోనూ ఎండల తీవ్రత

● దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ● వర్షపాతం లోటు తప్పదంటున్న భారత వాతావరణ శాఖ


2లో

దెబ్బతిన్న 48 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ

మురసు తుఫానును ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

తెలంగాణ నుంచి 500 మంది సిబ్బంది రాక



అమరావతి, నవంబర్ 01: మురసు తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశిం చారు. తుఫాను ప్రభావిత జిల్లాలకు సిబ్బంది, యంత్రాలు, సామగ్రిని ముందుగానే తరలించాలని సూచించారు. విద్యుత్ వ్యవస్థ దెబ్బతిన్న 48 గంటల్లోనే మిగతా2లో...

ఢిల్లీ వీధుల్లో ఇండియా కూటమి గర్జన!

రాంలీలా మైదానంలో ఓట్ బచావోదేశ్ బచావో సభ

తెలుగు రాష్ట్రాల నుంచి 8 వేల మంది హాజరు


2లో


2లో

ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

92 పట్టణ స్థానిక సంస్థల్లో ఓటింగ్ పూర్తి

తుది పోలింగ్ శాతం సోమవారం ప్రకటిస్తామన్న ఎన్నికల సంఘం

నవంబర్ 3న ఓట్ల లెక్కింపు.. 10,262 మంది అభ్యర్థుల భవితవ్యం తేల్చనున్న ఓటర్లు

మోడీ పీఠం కూల్చే వరకు విశ్రమించం

● దేశంలో 20 కోట్ల ఓట్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర ● 'రాంలీలా' వేదిక సందేశాన్ని గ్రామాలకు తీసుకెళ్లండి: సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు



న్యూఢిల్లీ, నవంబర్ 01: నరేంద్ర మోడీని ఓడించేందుకు కాంగ్రెస్ వానర సైన్యం పోరాడుతోందని, ఈ పోరాటంలో విజయం సాధించే వరకు విశ్రమించబోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ నుంచి వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను వానర సైన్యంగా అభివర్ణించారు. 'ఓట్ బచావోదేశ్ బచావో' నినాదంతో బీజేపీ నేతలకు గట్టి సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాంలీలా మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ సందేశాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కులాలు, మతాల పేరుతో ప్రజలను విభజించి మోడీ రెండుసార్లు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలని భావించారని విమర్శించారు. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును తొలగించేందుకు ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికే 13.50 కోట్ల ఓట్లు తొలగించారని, మరో 20 కోట్ల ఓట్లు తొలగించేందుకు కుట్ర జరుగుతోందని అన్నారు. ఓట్ల తొలగింపు ద్వారా బీజేపీ పలు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ 'ఓట్ బచావోదేశ్ బచావో' ర్యాలీ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు నాంది అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మిగతా2లో...

పోలింగ్ కేంద్రాల్లో ప్రజాస్వామ్యం ఖూనీ: జగన్

● ఓటర్ల అడ్డగింత.. వైసీపీ ఏజెంట్లు, అభ్యర్థులపై దాడులు ● బూత్‌లలో ఏజెంట్లు లేకుండా ఎన్నికలా? మీడియాపైనా దాడులు జరిగాయి: జగన్


2లో

రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణం: కేటీఆర్

కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోయకపోవడంతోనే రాష్ట్రంలో కరవు పరిస్థితులు

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ



ఆదిలాబాద్, , నవంబర్ 01: రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడినవి కావని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందు చూపు లేని పాలన ఫలితమని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని ఎత్తిపోయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. సుమారు 35 లక్షల ఎకరాల్లో వానాకాలం పంటకు నష్టం వాటిల్లిందని, 750 టీఎంసీల నీటిని వృథాగా మిగతా2లో...


2లో

ఓబీసీ కులగణనపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

ఆదివాసీల మత నమోదుకు ప్రత్యేక కాలమ్ కోసం తీర్మానం చేయాలి..

సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ

ఢిల్లీ వీధుల్లో ఇండియా కూటమి గర్జన!

న్యూఢిల్లీ, నవంబర్ 01: ఇండియా కూటమి నిర్వహించిన 'ఓట్ బచావోదేశ్ బచావో' భారీ బహిరంగ సభతో ఢిల్లీ జనసంద్రమైంది. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు, నిరసనకారులతో రాంలీలా మైదానం, కన్నాట్ ప్లేస్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. మధ్యాహ్నం మింటో రోడ్ జంక్షన్ నుంచి సభా ప్రాంగణం వరకు నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. 'ఓట్ బచావోదేశ్ బచావో', 'ఓట్ చోర్‌గద్దీ ఛోడ్' నినాదాలతో మద్దతుదారులు హోరెత్తించారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసం నుంచి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తదితర నేతలు ఓపెన్ టాప్ వాహనాల్లో ర్యాలీకి చేరుకున్నారు. ప్రియాంకాగాంధీ, ఫరూక్ అబ్దుల్లా, తేజస్వి యాదవ్, సంజయ్ రౌత్, సుప్రియా సూలే తదితరులు కూడా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా వివిధ రాష్ట్రాల మద్దతుదారులు సంప్రదాయ దుస్తులు, జానపద నృత్యాలు, డప్పు వాయిద్యాలతో నిరసన తెలిపారు. **తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలింపు** సభకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 8 వేల మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకున్నారు. దీంతో తెలంగాణ, ఏపీ భవన్‌లు కిటకిటలాడాయి. తెలంగాణ భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ సమయంలో సీపీఐ నేత డి. రాజా అస్వస్థతకు గురికాగా, రాహుల్‌గాంధీ తన కాన్వాయ్‌ను నిలిపి ఆయనను ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. భారీ సభ నేపథ్యంలో ఢిల్లీ వ్యాప్తంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. సుమారు 10 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు.

ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

అమరావతి, నవంబర్ 01: ఆంధ్రప్రదేశ్‌లో 92 పట్టణ స్థానిక సంస్థలకు ఆదివారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటలకు పూర్తయింది. నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 99.35 లక్షల మంది ఓటర్ల కోసం 11,378 పోలింగ్ కేంద్రా లు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు 48.03 శాతం పోలింగ్ నమోదైనట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా వెల్లడించారు. సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ సిబ్బంది నుంచి పూర్తి వివరాలు అందిన అనంతరం తుది పోలింగ్ శాతాన్ని ప్రకటిస్తామని తెలిపారు. విజయ వాడ నగరపాలక సంస్థ 55వ డివిజన్‌లో సాంకేతిక కారణాలతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభం కావడం తో రాత్రి 7.30 గంటల వరకు ఓటింగ్‌కు అనుమతి ంచారు. **చెదురుమదురు ఘటనలు.. 275 కేసులు** కడప, కర్నూలు, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని చోట్ల స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ సందర్భంగా సుమారు 40 ఘటనలు నమోదైనట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు 275 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు వెల్లడించారు. వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలి ంచి, ఆధారాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు.**3న ఓట్ల లెక్కింపు** ఈ ఎన్నికల్లో మేయర్, చైర్‌పర్సన్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన 10,262 మంది అభ్యర్థుల భవి తవ్యం బ్యాలెట్ పెట్టెల్లో భద్రంగా ఉంది. నవంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ప్రజాస్వామ్యం ఖూనీ: జగన్

ఓటర్ల అడ్డగింత.. వైసీపీ ఏజెంట్లు, అభ్యర్థులపై దాడులు

బూత్‌లలో ఏజెంట్లు లేకుండా ఎన్నికలా?

మీడియాపైనా దాడులు జరిగాయి: జగన్



పులివెందుల, నవంబర్ 01:పోలీసుల సహకారంతో టీడీపీ నాయకులు పోలింగ్ కేంద్రాలను ఆక్రమించి ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు లేకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఆదివారం పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తన నివాసంలో మీడియాతో మాట్లాడారు.తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే పలు పోలింగ్ కేంద్రాలను టీడీపీ కార్యకర్తలు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. వైసీపీ ఏజెంట్లను కేంద్రాల్లోకి అనుమతించడం లేదని, ఓటు వేసేందుకు వచ్చిన వారిని ఇప్పటికే ఓటు వేశారంటూ వెనక్కి పంపుతున్నారని తెలిపారు. వైసీపీ చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మపై దాడి చేశారని, కౌన్సిలర్ అభ్యర్థులను పోలీసులు స్టేషన్‌కు తరలించారని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులపైనా దాడులు జరిగినట్లు ఆరోపిం చారు.ఈ ఘటనలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు జగన్ తెలిపారు. సుమారు 70 మంది ఏజెం ట్లతో కలిసి మున్సిపల్ రిటర్నింగ్ అధికారిని కలసి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. పులివెందులతో పాటు కడప, జమ్మలమడుగు, మదనపల్లె, తాడిపత్రి, చీమకుర్తి మున్సిపాలిటీల్లోనూ దౌర్జన్యాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పేర్కొంటూ, ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు చేశారు.

మురసు తుఫాన్ ఎఫెక్ట్.. తెలంగాణకు భారీ వర్ష సూచన!

ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. మరో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్

హైదరాబాద్‌లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం



హైదరాబాద్, నవంబర్ 01: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే అక్టోబర్ 28న 'అర్నబ్' తుఫాన్ తీరం దాటగా, వారం రోజులు గడవకముందే మరో తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై పడనుంది. సోమ, మంగళవారాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.**ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్** మురసు తుఫాన్ ప్రభావంతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.**మంగళవారం అత్యంత భారీ వర్షాలు**మురసు తుఫాన్ నెల్లూరునర్సాపూర్ మధ్య దక్షిణ కోస్తాంధ్ర తీరాన్ని సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయంలోపు దాటే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. మంగళవారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. **హైదరాబాద్‌లోనూ వర్షాలు**రాజధాని హైదరాబాద్‌లో వచ్చే 48 గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. బుధ, గురువారాల్లోనూ పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగవచ్చని వెల్లడించింది. ప్రజలు వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

దీపావళికి ముందే ధరల బాదుడు

న్యూఢిల్లీ, నవంబర్ 01:దీపావళి పండుగకు ముందే వాణిజ్య గ్యాస్ ధరలు పెరిగాయి. 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్‌పై రూ.10 పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. నవంబర్ 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి వచ్చాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ.2,820కు, హైదరాబాద్‌లో రూ.3,065కు చేరింది. వరుసగా మూడు నెలలుగా ధరలు పెరుగుతుండటంతో హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులపై అదనపు భారం పడనుంది. గృహావసరాల వంటగ్యాస్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు.

నవంబర్‌లోనూ ఎండల తీవ్రత

న్యూఢిల్లీ, నవంబర్ 01:దేశంలో నవంబర్ నెలలోనూ ఎండల తీవ్రత కొనసాగనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. సాధారణంగా ఈ సమయంలో చలి ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అంచనా వేసింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలు ప్రాంతాల్లో అధికంగా ఉండనున్నాయని తెలిపింది. అక్టోబర్ 31న విడుదల చేసిన నెలవారీ వాతావరణ అంచనాల ప్రకారం హిమాలయ పర్వత ప్రాంతాల దిగువన ఉన్న కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా చోట్ల ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. మరోవైపు నవంబర్‌లో దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. దీర్ఘకాల సగటు వర్షపాతంలో కేవలం 77 శాతం మాత్రమే నమోదయ్యే సూచనలు ఉన్నాయని పేర్కొంది. దక్షిణ భారతదేశంలోనూ ఇదే పరిస్థితి ఉండనుందని, సాధారణంగా 118.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే ప్రాంతంలో ఈసారి 77 శాతం మాత్రమే వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలో బలమైన ఎల్‌నినో పరిస్థితులు కొనసాగుతున్నాయని, నవంబర్, డిసెంబర్ నెలల్లోనూ ఇవి కొనసాగవచ్చని తెలిపింది. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు, వర్షపాతంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరవు, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు సంభవించే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

దెబ్బతిన్న 48 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ

(మొదటి పేజీ తరువాయి)

సరఫరాను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు.విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఉన్నతాధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. అవసరమైతే తెలంగాణ, తమిళనాడు నుంచి అదనపు సిబ్బంది, పరికరాలను తెప్పించాలని సూచించారు. ఇప్పటికే తెలంగాణ నుంచి 500 మంది సిబ్బంది వచ్చినట్లు మంత్రి తెలిపారు. తమిళనాడు కూడా సహకరించేందుకు అంగీకరించిందన్నారు.తుఫాను సహాయక చర్యల కోసం తమిళనాడు సీఎం విజయ్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. విద్యుత్ పునరుద్ధరణకు సిబ్బంది, యంత్రాలు పంపాలని కోరారు. సోమవారం నుంచి ప్రతి నాలుగు నుంచి ఆరు గంటలకు తుఫాను పరిస్థితులపై బులెటిన్లు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

మోడీ పీఠం కూల్చే వరకు విశ్రమించం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాలకు అనుగుణంగా ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శించారు. ఓటరు జాబితా సవరణ పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఓటు చోరీ వ్యవహారంలో ప్రధాని మోడీ పాత్ర ఉందని ఆరోపించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం ఓటర్ల జాబితాలో అక్రమాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించిన తెలంగాణ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సముద్రంలోకి వదిలేశారని విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని కేటీఆర్ ఆరోపించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఎకరాకు ఏటా రూ.15 వేల పెట్టుబడి సాయం, రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. మరోవైపు యూరియా కొరత, విద్యుత్ సమస్యలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. సాగునీరు, పెట్టుబడి సాయం, ఎరువులు సకాలంలో అందక రైతులు నష్టాల పాలవుతు న్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వాటిని పట్టించు కోకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు సభకు ముందు కేటీఆర్ నేరడిగొండ, తలమడుగు మండలాల్లో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రైతుల సంక్షేమం, సాగునీటి సమస్యలు, పంట నష్టాలకు పరిహారం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ రైతు గర్జన సభలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓబీసీ కులగణనపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

● ఆదివాసీల మత నమోదుకు ప్రత్యేక కాలమ్ కోసం తీర్మానం చేయాలి.. సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ

హైదరాబాద్, నవంబర్ 01:జనగణనలో ఓబీసీల కులగణన కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని, ఆదివాసీల మత నమోదుకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆది వారం బహిరంగ లేఖ రాశారు. డిసెంబర్ నుంచి ఇంటింటి జనగణన ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ అంశాలపై చర్చించేందుకు రాష్ట్ర శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఓబీసీల జనాభాపై చట్టబద్ధమైన లెక్కలు లేకపోవడంతో వారికి జనాభా దామాషా ప్రకారం ప్రయోజనాలు అందడం లేదని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీల తరహాలో ఓబీసీల జనాభాను కూడా ప్రత్యేకంగా లెక్కించాలని సూచించారు. అలాగే ఆదివాసీల ప్రత్యేక జీవనశైలి, సంప్రదా యాలను గుర్తించి వారి మత నమోదుకు జనగణనలో ప్రత్యేక కాలమ్ కల్పించాలని కోరారు. ఈ రెండు అంశాలపై వేర్వేరు తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కవిత తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నూతన ఈఓగా నూతక్కి వెంకట సాంబశివరావు బాధ్యతల స్వీకరణ



పెనుగంచిప్రోలు, నవంబర్ 1 మన ప్రజావాణిప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా నూతక్కి వెంకట సాంబశివరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుత కార్యనిర్వహణాధికారి లీలా కుమార్ రెండు నెలల సెలవుపై వెళ్లగా, దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు నూతక్కి వెంకట సాంబశివరావు బాధ్యతలు చేపట్టారు.అనంతరం ఆలయ అధికారులు ఆయనకు అమ్మవారి దర్శనం చేయించారు. వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జంగం శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు లక్ష్మణ్, నాగేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, నవీన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచకాలకు జగన్ కుట్ర

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పులివెం దులలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘన
- పోలింగ్ రోజున రోడ్ షో నిర్వహణ పేరుతో ఘర్షణలకు స్కెచ్
- ప్రజాస్వామ్యంపై జగన్ స్క్రిప్ట్ చదువుతుంటే నవ్వుకుంటున్న జనాలు
- మున్సిపల్ పోరులో కూటమిదే హవా...
- అభివృద్ధికి పట్టం కడుతున్న ఓటర్లు : మంత్రి సవిత
- పెనుకొండలో ఓటేసిన మంత్రి సవిత





అనంత పురం బ్యూరో నవంబర్ 01 ప్రజా వాణి 'రాష్ట్రంలో ఘర్షణలు సృష్టించడానికే జగన్ రెడ్డి కుట్రలు పన్నారు... పులివెందులలో అలజడి సృష్టిస్తే రాష్ట్రవ్యాప్తంగా గొడ్డలి పార్టీ శ్రేణులు రెచ్చిపోతాయనేది ఆయన భావన ... అందుకే ఎన్నికల నిబంధనలకు పాతరేస్తూ పులివెందులలో రోడ్ షో చేశారు. ప్రజాస్వామ్యం గురించి స్క్రిప్ట్ చదువుతూ గొడ్డలి పార్టీ నాయకుడు మాట్లాడుతుంటే జనాలు నవ్వుకుంటున్నారు... వైసీపీ గూండాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ప్రజాస్వామ్యంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి పార్టీలకు పట్టంకట్టబోతున్నారు...' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మున్సిపాల్టీలోని 18 వార్డులోని శాంతినికేతన్ హైస్కూల్ లో మంత్రి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. అన్ని చోట్లా ఓటర్లు అభివృద్ధికి పట్టం కడుతూ, కూటమి పార్టీల అభ్యర్థులకు ఓట్లేస్తున్నట్లు సమాచారం అందుతోందన్నారు రాష్ట్రంలో ట్రిపుల్ సర్కార్ ఏర్పాటుతో పంచాయతీ, మున్సిపాల్టీల్లోనూ అభివృద్ధి మరింత ఊపందుకుంటుందన్నారు. పెనుకొండలో టీడీపీ చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తి, ఆయా వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో విజయం సాధించబోతున్నట్లు తెలిపారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని, కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని మంత్రి సవిత కోరారు.

ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన జగన్

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ, పోలింగ్ రోజున పులివెందులలో జగన్ రోడ్డ్ షో నిర్వహించడంపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఎన్నికల నిబంధనలు తెలియవా..? అంటూ నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతో జగన్ రాష్ట్రంలో ఘర్షణలకు కుట్ర పన్నారన్నారు. పులివెందులలో ఘర్షణల రేగడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున అరాచకాలకు పాల్పడతాయని ఆయన రోడ్ షో చేశారని మండిపడ్డారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా జగన్, గొడ్డలి పార్టీ నాయకులు వ్యవహరించారన్నారు. స్క్రిప్ట్ చదువుతూ, జగన్ ప్రజాస్వామ్యం, గుండాయిజం గురించి మాట్లాడుతుంటే జనాలు నవ్వుతున్నారన్నారు.

లైన్లో నిల్చోని...ఓటేసి...

అంతకుముందు మంత్రి సవిత ఓటేయడానికి 18 వార్డులోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. మంత్రి అని దర్పం చూపకుండా, క్యూలో నిల్చొని, తన వంతు వచ్చిన తరవాతే ఓటేశారు. మంత్రి సవిత నిరాండబరతను చూసి, ఓటేయడానికి వచ్చిన ఓటర్లు ప్రశంసలు కురిపించారు. విలేకరులతో మాట్లాడిన సమయంలో మంత్రి సవిత వెంట టీడీపీ చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తి, పలువురు వార్డు అభ్యర్థులు ఉన్నారు.

ఇంటింటి ప్రచారంలో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి హరి రెడ్డి

- ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి.



తవణంపల్లి, నవంబర్ 1: తవణంపల్లి మండలంలోని వెంగంపల్లి, చెర్లోపల్లి సెగ్మెంట్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి హరి రెడ్డి విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సీనియర్ వైసీపీ నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం అందించిన పథకాలను గుర్తుచేసుకుంటూ, తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలని హరి రెడ్డి కోరారు.అలాగే ఈశనేరి గ్రామంలో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరడం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో చర్చనీయాంశంగా మారిందని, నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుపాను నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రజలకు ఎంపీడీవో "జమలా రెడ్డి" సూచన



బూర్గంపహాడ్ మండలం (ప్రజావాణి)న్యూస్ , నవంబర్ 1.బూర్గంపాడు: జిల్లాలో తుపాను ప్రభావం ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో బూర్గంపాడు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో జమలా రెడ్డి సూచించారు.తుపాను కారణంగా భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తెలిపారు. వర్షాల సమయంలో చెరువులు, వాగులు, కాలువల వద్దకు వెళ్లకూడదని సూచించారు.విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని హెచ్చరించారు. గ్రామాల్లో ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో జమలా రెడ్డి విజ్ఞప్తి చేశారు.

జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటేల్ కు జుక్కల్ మండల బిజెపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 01 కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలానికి చెందిన బిజెపి నాయకులు జుక్కల్ నుండి హైదరాబాదులోని జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పటేల్ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా తన నివాసంలో కలిసి జుక్కల్ మండలం బిజెపి నాయకులు శాలువతో సన్మానించి మిఠాయిలు తినిపించి బోక్కెను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ఇలాంటి జన్మదిన శుభాకాంక్షలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవున్ని మేము మనసారా కోరుకుంటున్నామని ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి పార్టీ జెండా ఎగురవేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.. జుక్కల్ మండలం బిజెపి అధ్యక్షులు ఎం బాలాజీ, జనరల్ సెక్రెటరీ వినోద్ గౌడ్, లక్సెట్టి గంగాధర్, సీనియర్ నాయకులు ప్రశాంత్ పాటిల్ , పాకలి పవన్.బాలాజీ ముదిరాజ్ తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..

శ్రీలపైడ్ కాలనీ సమస్యల పరిష్కారానికి చర్యలు -- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ

- కాలనీలో వీధి దీపాల ఏర్పాటు.. తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి భరోసా



కూకట్‌పల్లి, నవంబర్ 1 (ప్రజావాణి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని శ్రీలపైడ్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాలనీ వాసులకు సూచించారు.అనంతరం కాలనీలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ తదితర సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, స్పందించిన ఎమ్మెల్యే అవసరమైన ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తానని భరోసా ఇచ్చారు.కాలనీల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్, అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నిధుల్లేవు.. అభివృద్ధి పనుల భారం సర్పంచులపైనే!

- ఆరు నెలలుగా ఎదురుచూపులే.. పనులు చేయిస్తున్నారు కానీ బిల్లులు చెల్లించడం లేదు! అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేస్తున్న సర్పంచులు.. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని పెండింగ్ బిల్లులు ఇప్పించాలని వేడుకోలు







నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, నవంబర్ 01:--గ్రామాల అభివృద్ధికి ప్రజలు ఎన్నో ఆశలతో ఎన్నుకున్న కొత్త సర్పంచులు నేడు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు ముగిసి, కొత్త సర్పంచులు, పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టి ఆరు నెలలు గడుస్తున్నా గ్రామపంచాయతీలకు ఆశించిన స్థాయిలో నిధులు అందకపోవడం తో గ్రామ పాలన భారంగా మారుతోంది. ఒకవైపు ప్రజల సమస్యలు.. మరోవైపు అభివృద్ధి పనుల ఒత్తిడి.. ఇంకోవైపు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో సర్పంచులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు ముందు ప్రత్యేక పాలన కాలంలో అధికారులు పర్యవేక్షణలో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. గతంలో పనిచేసిన సర్పంచులు చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. అయితే కొత్త పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టిన తర్వాత పాత సర్పంచులకు సంబంధించిన కొన్ని పెండింగ్ బిల్లులు విడుదలయ్యాయి. కానీ కొత్తగా ఎన్నికైన సర్పంచులు మాత్రం తమ హయాంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లుల కోసం ఇప్పటికీ నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.

పనులకు అనుమతులు.. బిల్లులకు మాత్రం ఎదురుచూపులు!

కొత్త సర్పంచులు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గ్రామాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. వివో భవనాలు, వివో భవనాల షెడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గోదాములు, గ్రామపంచాయతీ భవనాలు తదితర నిర్మాణ పనులను సంబంధిత అధికారుల ఆదేశాలు, జిల్లా కలెక్టర్ ద్వారా కేటాయించిన పనుల ప్రకారం పూర్తి చేసినట్లు పలువురు సర్పంచులు చెబుతున్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ నిధులు, వీబీ-జీ రామ్‌జీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు కూడా పెండింగ్‌లో ఉండటంతో కాంట్రాక్టర్లు, నిర్మాణ సామగ్రి సరఫరాదారులకు చెల్లింపులు చేయలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. పనులు కేటాయించేటప్పుడు చూపుతున్న శ్రద్ధ, వాటిని పూర్తి చేసిన తర్వాత బిల్లుల చెల్లింపులో కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అప్పులు చేసి అభివృద్ధి.. బిల్లుల కోసం నిరీక్షణ!

గ్రామ సర్పంచ్‌గా ఎన్నిక కావాలనే ఆశతో కొందరు అభ్యర్థులు ఎన్నికల సమయంలో తమ భూములు, ఆస్తులు అమ్ముకోవడం, అప్పులు చేయడం ద్వారా ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. గ్రామ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పదవీ బాధ్యతలు చేపట్టిన వారు ఇప్పుడు గ్రామ అభివృద్ధి పనుల కోసం మరోసారి అప్పుల బాట పట్టాల్సి వస్తోందని చెబుతున్నారు. అధికారులు కేటాయించిన పనులను పూర్తి చేయాలనే ఉద్దేశంతో సొంతంగా డబ్బులు సమకూర్చి పనులు చేపట్టామని, ఆరు నెలలు గడుస్తున్నా బిల్లులు విడుదల కాకపోవడంతో అప్పులపై వడ్డీలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో చేసిన అప్పులే ఇంకా పూర్తిగా తీర్చుకోలేని పరిస్థితిలో ఉండగా, అభివృద్ధి పనుల కోసం చేసిన అప్పులు అదనపు భారంగా మారాయని అంటున్నారు.

నిధుల్లేకుండా గ్రామ పాలన ఎలా సాగించాలి?

గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వంటి నిత్యావసర సమస్యలు ప్రతిరోజూ సర్పంచుల ముందుకు వస్తున్నాయి. ప్రజలు తమ సమస్యలను సర్పంచుల దృష్టికి తీసుకెళ్తుంటే, వాటిని పరిష్కరించేందుకు అవసరమైన నిధులు మాత్రం అందుబాటులో ఉండటం లేదని వారు పేర్కొంటున్నారు.గ్రామ అభివృద్ధి కోసం పనుల కేటాయింపులు చేస్తూ, వాటిని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్న అధికారులు, పనులు పూర్తయిన తర్వాత బిల్లుల చెల్లింపుల విషయంలో మాత్రం స్పష్టత ఇవ్వడం లేదని సర్పంచులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిధులు లేకుండా పనులు ఎలా చేపట్టాలి?సొంతంగా అప్పులు చేసి ఎన్నాళ్లు గ్రామాలను అభివృద్ధి చేయాలి? అనే ప్రశ్నలు సర్పంచుల నుంచి వినిపిస్తున్నాయి.

కలెక్టర్ గారూ.. మా సమస్యలను పరిష్కరించండి!

జిల్లా కలెక్టర్ ద్వారా కేటాయించిన అభివృద్ధి పనులను బాధ్యతగా పూర్తి చేసినప్పటికీ, ఇప్పటివరకు బిల్లులు అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పలువురు గ్రామ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ముందుకొచ్చిన ప్రజాప్రతినిధులను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టకుండా ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేకంగా దృష్టి సారించి గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులు, పూర్తయిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లుల వివరాలను సమీక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే విడుదల చేసేలా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు.

"గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు మమ్మల్ని నమ్మి సర్పంచులుగా ఎన్నుకున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు అప్పులు చేసి మరీ పనులు పూర్తి చేస్తున్నాం. కానీ చేసిన పనులకు బిల్లులు రాకపోతే మేము ఎవరికి చెప్పుకోవాలి? నిధులు లేకుండా గ్రామాలను ఎలా అభివృద్ధి చేయాలి? మా కష్టాలను, ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకుని జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని పెండింగ్ బిల్లులు ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలి" అని సర్పంచులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి వెన్నెముకగా నిలవాల్సిన గ్రామపంచాయతీలే నిధుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామాల అభివృద్ధి కేవలం పనుల కేటాయింపులతోనే సాధ్యం కాదు.. వాటికి అవసరమైన నిధులు సకాలంలో విడుదలైనప్పుడే సర్పంచులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చగలరు.

శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో పోక్సో చట్టంపై అవగాహన సదస్సు.

పరిగి:నవంబర్ 01,(ప్రజావాణి)వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి నాగుల శిల్ప ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి నాగుల శిల్ప మాట్లాడుతూ, చిన్నారుల రక్షణ, భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్'ల మధ్య తేడాలను వివరంగా తెలియజేశారు. ఆపద లేదా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు సమర్థవంతంగా తప్పించుకునేందుకు ఐదు కీలక సూచనలను విద్యార్థులకు వివరించారు:

గట్టిగా అరవడం: అనుకోని ప్రమాదం ఎదురైనప్పుడు భయపడకుండా బిగ్గరగా అరవాలి.

అక్కడి నుంచి వెళ్లిపోవడం: ప్రమాదకర పరిస్థితిని గమనించిన వెంటనే ఆ ప్రదేశం నుంచి తప్పించుకోవాలి.

విషయాన్ని పంచుకోవడం: జరిగిన విషయాన్ని స్నేహితులు, తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు నిర్భయంగా చెప్పాలి.

చైల్డ్‌లైన్ నంబర్‌ను సంప్రదించడం: అత్యవసర సహాయం కోసం ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1098కు కాల్ చేయాలి.

పోలీసులకు ఫిర్యాదు చేయడం: ధైర్యంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి.ముఖ్యంగా బాలికలు బాగా చదువుకుని సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమయాన్ని వృధా చేసే మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. న్యాయ సహాయం కోసం డబ్బులు లేకపోయినా ఎవరైనా నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని, లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా న్యాయం చేకూరుస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు రాచూరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధానాచార్యులు కె. మల్లేష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ప్రతినిధి గౌస్ పాషా, పాఠశాల ఆచార్యులు, మాతాజీలు మరియు విద్యార్థులుపాల్గొన్నారు.









పోలీస్ వ్యవస్థ పై విద్యార్థులకు అవగాహన

● జుక్కల్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం..
పోలీసుల విధులు బాధ్యతలను వివరించిన ఎస్సై మురళి





మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 01 విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు, విధులు బాధ్యతలపై ప్రత్యేక అవగాహన కల్పించేందుకు జుక్కల్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. జుక్కల్ ఎస్సై మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివేకానంద పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు..ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్టేషన్లోని వివిధ విభాగాల పనితీరు కమ్యూనికేషన్ వ్యవస్థ, పోలీసుల విధులు బాధ్యతలను ఎస్సై వివరించారు.. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం కేసుల దర్యాప్తు శాంతి భద్రత ల పరిరక్షణ, ప్రజలకు పోలీస్ శాఖ అందించే సేవల గురించి తెలియజేశారు. పోలీస్ శాఖలు వినియోగించే వివిధ పరికరాలు సమాచార వ్యవస్థ పనితీరుపై అవగాహన కల్పించారు.. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చి వారి సందేహాలను నీ వృత్తి చేశారు.. ఈ సందర్భంగా ఎస్సై మురళి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు సమాజంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ విధులు చట్టాలు పౌరుల బాధ్యతల గురించి చిన్ననాటి నుండి తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు.. పోలీస్ స్టేషన్ అంటే భయపడాల్సిన ప్రదేశం కాదని, ప్రజల రక్షణ కోసం నిరంతరం పనిచేసే వ్యవస్థ అని వివరించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా పోలీసులకు సంప్రదించాలని సూచించారు.. ఓపెన్ హౌస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు క్షేత్రస్థాయిలో ప్రయోగిక పరిజ్ఞానం అందడంతో పాటు పోలీసు వ్యవస్థ పై నమ్మకం అవగాహన పెరుగుతాయని తెలిపారు. శాంతి భొద్ధతలో పరిరక్షణలో పోలీసుల పాత్రను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎస్సై మురళితోపాటు పోలీస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

పట్టభద్రుల ఓటరు నమోదుపై బీజేపీ ప్రత్యేక దృష్టి

● మోతీనగర్‌లో వడ్డేపల్లి రాజేశ్వరరావు పర్యటన.. నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని పిలుపు





కూకట్‌పల్లి : నవంబర్ 1(ప్రజావాణి) హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మోతీనగర్ డివిజన్ ఇన్‌చార్జి వడ్డేపల్లి రాజేశ్వరరావు మోతీనగర్ డివిజన్‌లో పర్యటించారు. డివిజన్ అధ్యక్షుడు ఎర్ర స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడి పేరును ఓటరు జాబితాలో చేర్పించాలని, నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు మార్గదర్శకత్వంలో సమష్టిగా పనిచేసి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వడ్డేపల్లి రాజేశ్వరరావును శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఆద్య రెస్టారెంట్ వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం

■ రామాయంపేటలో బీఆర్ఎస్ శ్రేణుల సందడి..
టపాసుల మోతతో మార్మోగిన పరిసరాలు
■ ఆదిలాబాద్ రైతు దీక్షకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్
ప్రెసిడెంట్‌కు నాయకులు, కార్యకర్తల ఆత్మీయ స్వాగతం







ప్రజావాణి ప్రతినిధి, రామాయంపేట, నవంబర్ 1: రామాయంపేట పట్టణంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సందడి నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) రాకతో పట్టణంలోని ఆద్య రెస్టారెంట్ పరిసరాలు రాజకీయ కోలాహలంతో మార్మోగాయి. ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు దీక్ష కార్యక్రమానికి వెళ్తున్న కేటీఆర్ ఆదివారం రామాయంపేటలోని ఆద్య రెస్టారెంట్ వద్ద కొద్దిసేపు ఆగడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని ఆయనకు ఘన స్వాగతం పలికారు.

టపాసుల మోత.. నినాదాలతో స్వాగతం

కేటీఆర్ రామాయంపేటకు వస్తున్నారనే సమాచారం తెలుసుకున్న పార్టీ శ్రేణులు ఆయనకు స్వాగతం పలికేందుకు ఉత్సాహంగా తరలివచ్చాయి. ఆద్య రెస్టారెంట్ వద్దకు కేటీఆర్ చేరుకోగానే నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ, బాణసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. తమ నాయకుడిని దగ్గరగా చూసేందుకు కార్యకర్తలు ఆసక్తి చూపించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో అక్కడ రాజకీయ వాతావరణం ఉత్సాహభరితంగా కనిపించింది.

కేటీఆర్‌కు ఆత్మీయ స్వాగతం

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, చౌదరి సుప్రభాత్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పుట్టి విజయలక్ష్మి యాదగిరి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు చౌదరి చరిత, మద్దెల మాధవి రమేష్ తదితరులు కేటీఆర్‌కు స్వాగతం పలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి అభివాదం చేశారు. వారి అభివాదాలను స్వీకరించిన కేటీఆర్ అందరినీ ఆప్యాయంగా పలకరించారు. నాయకులు, కార్యకర్తలతో కొద్దిసేపు అక్కడ సందడి నెలకొంది.

రైతు దీక్షకు బయలుదేరిన కేటీఆర్

ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు దీక్ష కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తున్న కేటీఆర్ రామాయంపేటలో కొద్దిసేపు మాత్రమే ఉన్నప్పటికీ, ఆయన పర్యటనతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. అనంతరం కార్యకర్తలకు అభివాదం చేస్తూ ఆదిలాబాద్ వైపు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉమా మహేష్, బాదే చంద్రం, నర్సింగారావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కేటీఆర్ రాకతో ఆద్య రెస్టారెంట్ పరిసరాలు కొద్దిసేపు పార్టీ నినాదాలు, టపాసుల మోతతో సందడిగా మారాయి. తమ నాయకుడికి స్వాగతం పలికేందుకు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో రామాయంపేటలో రాజకీయ సందడి నెలకొంది.

మంథని కి స్వామీజీలను తీసుకువస్తే ఒరిగేది ఏంటి



మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. ఈరోజు మంథని కి స్వామీజీ రావడశీ వల్ల ఒరిగేదేమీ లేదని రావడానికి పోవడానికి అయ్యే ఖర్చు అనవసరం ఖర్చు అని మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను అన్నారు ప్రజా అభివృద్ధిపై ఆలోచన చేస్తే ప్రజలు చైతన్యవంతులు అవుతారని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే ఏంటని ని అన్నారు మంథని కి స్వామీజీలను తీసుకువచ్చు డు కాదు మంత్రి శ్రీధర్ బాబు మంథని కి నాలుగు కంపెనీలు తీసుకురండి 20 వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించండి అప్పుడు మంథని ప్రాంత అభివృద్ధికి స్వాగతం పలికిన వారు అవుతారు కానీ స్వామీజీలను తీసుకువస్తే ఇక్కడ ప్రజలకు జరిగేది ఏమి లేదు అని వివరిస్తూ స్వామీజీ రాకపోకలకు అయ్యే ఖర్చు పేద విద్యార్థుల పైన ఖర్చు చేస్తే బాగుండు ప్రజాధనాన్ని అడ్డగోలుగా వృధా చేస్తున్నారు అని మంత్రి శ్రీధర్ బాబు ను సూటిగా ప్రశ్నించారు

కూకట్‌పల్లిలో నూతన డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభం

● వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలి -- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు







కూకట్‌పల్లి : నవంబర్ 1(ప్రజావాణి) కూకట్‌పల్లి పరిధిలోని బిర్లా ఫ్యాక్టరీ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ పాత్ ల్యాబ్స్ (Dr Path Labs) డయాగ్నస్టిక్ సెంటర్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య పరీక్షల సేవలు అందుబాటులో ఉండేలా నూతన డయాగ్నస్టిక్ కేంద్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, డాక్టర్ పాత్ ల్యాబ్స్ నిర్వాహకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేర రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి: కులకచర్ల ఎస్సై రమేష్ కుమార్..

■ బండవెల్కిచర్ల గ్రామంలో ఘనంగా అవగాహన సదస్సు
■ సీసీ కెమెరాల ఏర్పాటు, సైబర్ భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై దిశానిర్దేశం
■ డ్రగ్స్, గంజాయి వాడకంపై ఉక్కుపాదం తప్పదు: ఎస్సై రమేష్ కుమార్ హెచ్చరిక



పరిగి/కులకచర్ల:నవంబర్ 1.ప్రజావాణి : శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేర రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని కులకచర్ల సబ్-ఇన్‌స్పెక్టర్ రమేష్ కుమార్ పేర్కొన్నారు. కులకచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో గ్రామస్తులు, యువతతో కలిసి సీసీటీవీల ఆవశ్యకత, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ మరియు రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

గామ భద్రతకు సీసీ కెమెరాలు కీలకం: నేరాల నియంత్రణలో, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడంలో సీసీటీవీలు మూడో కన్నులా పనిచేస్తాయన్నారు. గ్రామస్తులంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రధాన కూడళ్లు, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం: గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, అనుమానాస్పద మెసేజ్‌లు, లింకుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ (OTP) ఎట్టిపరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

మత్తు పదార్థాలకు యువత దూరం: గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఎవరైనా మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

రహదారి భద్రత -- జీవన రక్ష: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, మితిమీరిన వేగంతో నడపడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు గ్రామ ప్రజలు, యువత పోలీసు శాఖకు ఎల్లప్పుడూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల సౌకర్యమే లక్ష్యం.. కేజీబీవీలో ఇందిరా మహిళా శక్తి స్టాల్ ప్రారంభం: ప్రిన్సిపాల్ సునీత





నల్లబెల్లి, నవంబరు 01 ప్రజావాణి : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) హాస్టల్‌లో విద్యార్థినుల సౌకర్యార్థం 'ఇందిరా మహిళా శక్తి' ప్రత్యేక స్టాల్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కేజీబీవీ ప్రిన్సిపల్ సునీత ప్రత్యేక చొరవ చూపారు. హాస్టల్ విద్యార్థినులకు ప్రతి నెలా రెండవ శనివారం, ఆదివారాల్లో వారికి అవసరమైన వ్యక్తిగత వస్తువులు, సామగ్రిని ఇక్కడే సులభంగా కొనుగోలు చేసేలా ఈ ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ. హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి కావాల్సిన నిత్యవసరాలు ఇతర వస్తువులు వారి చెంతనే అందుబాటులో ఉండేలా ఈ స్టాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థినుల సంక్షేమం, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ స్టాల్‌ను గ్రామ సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ ప్రారంభించగా. కార్యక్రమంలో ఏపీఎం సుధాకర్ మండల సమైక్య అధ్యక్షురాలు జంగిలి మమత, కోశాధికారి ముత్యాల మౌనిక, భారతమాత గ్రామ సంఘం పాలకవర్గం, ఉప అధ్యక్షురాలు కొండ కరుణ, తిరునగరి సుమాంజలి, మార్త వసంత, సీసీలు కొయ్యల యాకుబ్, కొలుపల సాంబయ్య, వీవోఏలు పరుపాటి అరుణ, కొలగాని రవీందర్ విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఢిల్లీలో గడ్డం వంశీకృష్ణ గళం

● రాంలీలా మైదాన్‌లో భారీ ధర్నాలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ
● "ఓట్ చోర్ -- గద్దీ చోర్" నినాదాలతో దద్దరిల్లిన సభా ప్రాంగణం



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి నవంబర్ 01 న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో నిర్వహించిన భారీ ధర్నాలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ చురుకుగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన భాగస్వామ్యమయ్యారు.

ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో రాంలీలా మైదాన్‌కు చేరుకుని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కులను కాపాడటం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

"ఓట్ చోర్ -- గద్దీ చోర్" అంటూ నినాదాలు రాంలీలా మైదాన్‌లో నిర్వహించిన ధర్నా సందర్భంగా "ఓట్ చోర్ -- గద్దీ చోర్" అంటూ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు తరలిరావడం ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల వారికున్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రజల ఓటు హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. ప్రజల గొంతుకను వినిపించేందుకు, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ ధర్నాలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఘనంగా పుష్పాలంకరణ వేడుక

- చిన్నారి అంజన సాత్వికను ఆశీర్వదించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు
- హాజరైన స్థానిక నాయకులు, బంధుమిత్రులు



వెంకటాపురం (నూగురు), నవంబర్ 1 (ప్రజావాణి): వెంకటాపురం మండలం సూరవీడు గ్రామ పంచాయతీ పరిధిలోని విజయపురి కాలనీలో స్థానిక బీఆర్ఎస్ నాయకుడు వాదం సుధాకర్ – వెంకటరమణ దంపతుల ఏకైక కుమార్తె అంజన సాత్విక పుష్పాలంకరణ వేడుక ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబుతో పాటు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, దర్ర దామోదర్, బోదెబోయిన భూచ్చయ్య, పెనుమాళ్ల కృష్ణారెడ్డి, దొడ్డి తాతారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పూలతో అలంకరించిన వేదికపై చిన్నారిని నాయకులు ఆత్మీయంగా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ.. “పుష్పాలంకరణ వేడుక అనేది మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఆడపిల్లలను గౌరవించడం, అభినందించడం అందరి బాధ్యత. చిన్నారి అంజన సాత్విక భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలి” అని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడవర్తి నరసింహమూర్తి, ముడుంబ శ్రీనివాస్, నాయకులు బట్ట నాగేందర్, కుసం దుర్గాప్రసాద్, సూరవీడు సర్పంచ్ మురళి, చెరుకూరి సతీష్, రాజేష్, బంద సాంబం, ఎక్కిబోయిన సాయికిరణ్, డార్రా దామోదర్, స్థానిక ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో ఘనంగా ‘సీనియర్ సిటిజన్స్ అనుభవాల ఆత్మీయ సమ్మేళనం’..

■ వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, మనసును ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంచుకుంటే వందేళ్ల నిండు నూరేళ్ల జీవితాన్ని ఆనందంగా గడపవచ్చని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.



హుజూరాబాద్ ప్రజావాణి నవంబర్ :01 వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, మనసును ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంచుకుంటే వందేళ్ల నిండు నూరేళ్ల జీవితాన్ని ఆనందంగా గడపవచ్చని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. హుజూరాబాద్ పట్టణంలోని హుజూరాబాద్ క్లబ్ లో ఆదివారం రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్థానిక ‘మార్నింగ్ ఫ్రెండ్స్’ ఆధ్వర్యంలో, పట్టణ కౌన్సిలర్, ప్రముఖ పర్యావరణవేత్త వర్ధినేని రవీందర్‌రావు సౌజన్యంతో నిర్వహించిన ‘సీనియర్ సిటిజన్స్ అనుభవాల ఆత్మీయ సమ్మేళనం’ అత్యంత స్ఫూర్తిదాయకంగా సాగింది. ?హుజూరాబాద్ పట్టణంలో నివాసముంటున్న వారితో పాటు ఉద్యోగ, వ్యాపార రీత్యా ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన 70 ఏళ్ల పైబడిన సుమారు 150 మంది వృద్ధులను ఒకే వేదికపైకి చేర్చి ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లను శాలువాలతో ఘనంగా సత్కరించి గౌరవించారు.

అనుభవాల పంపకం – ఆదర్శాల సందేశం...

ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. జీవిత చరమాంకంలో పిల్లలు, ఆస్తిపాస్తులు ఉన్నప్పటికీ ఒంటరిగా జీవించడం వృద్ధులకు నరకప్రాయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ సిటిజన్లు ఒంటరితనానికి గురికాకుండా తమ కుటుంబ సభ్యులతో, మనవళ్లు, మనవరాళ్లతో కలిసి ఆనందంగా గడిపినప్పుడే మానసిక ప్రశాంతత,”సంపూర్ణ ఆరోగ్యం లభిస్తాయని స్పష్టం చేశారు. జీవితంలో సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని సమాజంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి వెచ్చించి చేయూతనివ్వాలని, సమాజ హితమే పరమావధిగా జీవించాలని కోరారు.

అండగా ఉంటాం –మార్నింగ్ ఫ్రెండ్స్

సీనియర్ సిటిజన్లకు ఎలాంటి కష్టాలు, సమస్యలు తలెత్తినా తాము అండగా ఉంటామని, అవసరమైన సమయాల్లో ‘మార్నింగ్ ఫ్రెండ్స్’ గ్రూపు సభ్యులను సంప్రదించవచ్చని నిర్వాహకులు భరోసా ఇచ్చారు. అనంతరం పలువురు వృద్ధులు మాట్లాడుతూ.. గతంలో తాము సమాజం కోసం చేసిన సేవలు, జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులు, కఠిన పరిస్థితులను అధిగమించిన తీరును, అందుకు పాటించిన మెలకువలను సభికులతో పంచుకున్నారు. ఈ తరానికి మార్గదర్శకంగా నిలిచేలా ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల నిర్వాహకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి,వేల్పుల రత్నం, ఆవునూరు సమ్మయ్య,ముక్కెర రాజు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి,బెదరకోట జనార్ధన్, చిరంశెట్టి వీరయ్య, మార్త రవీందర్,బత్తుల సమ్మయ్య,మామిడిపల్లి సాయి పట్టణ ప్రముఖులు, మార్నింగ్ ఫ్రెండ్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం.. ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

- అన్నదానం మహాదానం.. భక్తులకు సేవ చేయడం పవిత్ర కార్యం





కూకట్‌పల్లి :నవంబర్ 1(ప్రజావాణి) కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 2లోని సాయిబాబా ఆలయం వద్ద అయ్యప్ప స్వాముల కోసం ప్రతిరోజూ నిర్వహించనున్న నిత్య అన్నదాన కార్యక్రమాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అయ్యప్ప స్వాముల దీక్షా సమయంలో భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పవిత్రమైన సేవ అని, అన్నదానం మహాదానమని పేర్కొన్నారు. నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకొచ్చిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అయ్యప్ప స్వాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో కొత్త వ్యాపారానికి శ్రీకారం.. ‘బెస్ట్ వాఫిల్స్ ఇన్ ది టౌన్’ ప్రారంభం

- నూతన షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





కూకట్‌పల్లి నవంబర్ 1(ప్రజావాణి) కూకట్‌పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ‘బెస్ట్ వాఫిల్స్ ఇన్ ది టౌన్’ షాప్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలోనూ రాణించేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, చిన్నతులసి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ పార్టీ ప్రచారం





ప్రజావాణి -- నడికూడ, నవంబర్ 1: వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు.టీపీసీసీ, డీసీసీ నాయకత్వంతో పాటు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి పట్టభద్రుడిని సంప్రదించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేయిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ కొంగటి తిరుపతి తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాయిడి రాజిరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు కంటాత్మకూర్ రాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుస ప్రవీణ్, ఓటరు నమోదు బాధ్యులు గూడూరు శ్రీధన్య, సతీష్, క్లస్టర్ ఇన్‌చార్జి రాయిడి జీవన్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదాపూర్ అభివృద్ధికి రూ.9.14 కోట్ల నిధులు!

- తొమ్మిది కాలనీల్లో సీసీ రోడ్లు, వరద కాల్వలు.. గుట్టల బేగంపేట్‌లో స్మశానవాటిక అభివృద్ధికి శంకుస్థాపన
- పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి.. అధికారులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆదేశం



మాదాపూర్, నవంబర్ 1 (ప్రజావాణి): శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రూ.9 కోట్ల 14 లక్షల 35 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. అరుణోదయ కాలనీ, అయ్యప్ప సొసైటీ, గోకుల్ ప్లాట్స్, ఆదిత్య నగర్, మాతృశ్రీ నగర్, సిద్ధి వినాయక నగర్, గుట్టల బేగంపేట్, సర్వే ఆఫ్ ఇండియా, సైబర్ హిల్స్ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, వరద నీటి కాల్వలు, స్మశానవాటిక అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వరద నీటి కాల్వల నిర్మాణం వేగంగా పూర్తి చేసి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

గుట్టల బేగంపేట్ స్మశానవాటికను రూ.2 కోట్లతో ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఇందులో ప్రహరీ గోడ, దహన వాటిక, స్నానపు గదులు, శివుడి విగ్రహం, పూజా మండపం, స్టోర్ రూములు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, వర్షపు నీటి ఇంకుడు గుంత వంటి సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

మంజూరైన అభివృద్ధి పనుల వివరాలు:

అరుణోదయ కాలనీ, సిలికాన్ వ్యాలీ పార్క్, సిద్ధి వినాయక నగర్‌లో సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్ నిర్మాణం -- రూ.1.28 కోట్లు.

అయ్యప్ప సొసైటీలో సీసీ రోడ్ల నిర్మాణం -- రూ.74.40 లక్షలు.

సున్నం చెరువు, గుట్టల బేగంపేట్, సైబర్ హిల్స్ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, వరద నీటి కాల్వల నిర్మాణం -- రూ.3.36 కోట్లు.

గుట్టల బేగంపేట్ స్మశానవాటిక అభివృద్ధి, సుందరీకరణ -- రూ.2 కోట్లు.

ఆదిత్య నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణం -- రూ.57.80 లక్షలు.

గోకుల్ ప్లాట్స్‌లో సీసీ రోడ్ల నిర్మాణం -- రూ.40.50 లక్షలు.

మాతృశ్రీ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణం -- రూ.76.50 లక్షలు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మియాపూర్ సర్వే నంబర్ 100 బాధితులకు అండగా ఉంటాం: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

- ప్రశాంత్ నగర్ కాలనీ వాసులకు భరోసా.. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తా





కూకట్‌పల్లి: నవంబర్ 1 (ప్రజావాణి) మియాపూర్ సర్వే నంబర్ 100 భూములపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రశాంత్ నగర్ కాలనీలో నివసిస్తున్న పలువురు కాలనీ వాసులు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ ఆవేదనను గాంధీకి వివరించారు. దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్నామని, ప్రభుత్వ రికార్డులు, అనుమతులు, రిజిస్ట్రేషన్లను విశ్వసించి తమ జీవితకాల కష్టార్జితంతో ప్లాట్లు కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తమ ఆస్తుల భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నామని పేర్కొన్నారు.

1954 నుంచి 1979 మధ్య రెవెన్యూ రికార్డుల్లో జరిగిన మార్పులు, అప్పటి అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ శాఖలు ఇచ్చిన అనుమతులు, రిజిస్ట్రేషన్లలోని లోపాలకు సామాన్య ప్రజలు బాధ్యులా అని ప్రశ్నించారు. సింగరేణి, హెచ్ఎంటీ, ఆల్విన్, హెచ్ఏఎల్, ఐడీపీఎల్, బీడీఎల్ తదితర సంస్థల్లో పనిచేసిన కార్మికులు, ఉద్యోగులు తమ పదవీ విరమణ ప్రయోజనాలు, జీవితకాల పొదుపును వెచ్చించి ప్లాట్లు కొనుగోలు చేశారని వివరించారు.ప్రభుత్వ వ్యవస్థను నమ్మి ఆస్తులు కొనుగోలు చేసిన అమాయక కుటుంబాలు నేడు ఆస్తులు కోల్పోయే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, నిజమైన కొనుగోలుదారులను గుర్తించి, చట్టపరంగా సాధ్యమైన పరిహారం, ప్రత్యామ్నాయ స్థలాలు లేదా న్యాయమైన పునరావాస మార్గాలను పరిశీలించాలని కోరారు. న్యాయస్థానం తీర్పును గౌరవిస్తూనే బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అదే సమయంలో ప్రభుత్వ రికార్డులు, అనుమతులను నమ్మి తమ జీవితకాల కష్టార్జితంతో భూములు కొనుగోలు చేసిన అమాయక కుటుంబాలకు న్యాయం జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ప్రశాంత్ నగర్ కాలనీ వాసుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, కాలనీ వాసులు ఎవరూ ఆందోళన చెందవద్దని, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు ప్రభుత్వ వ్యవస్థను విశ్వసించి నష్టపోయే పరిస్థితిని ఎదుర్కొంటున్న సామాన్య కుటుంబాల సమస్యలను కూడా మానవతా దృక్పథంతో పరిశీలించాలని కాలనీ వాసులు కోరారు.

శాంతినగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం

- ఎమ్మెల్యే సీడీపీ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మాణం.. ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ







కూకట్‌పల్లి :నవంబర్ 1 (ప్రజావాణి) వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో ఎమ్మెల్యే సీడీపీ నిధులు రూ.10 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. శాంతినగర్ కాలనీ ప్రజలకు అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ భవనాన్ని కాలనీ సంక్షేమం, అభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కాలనీవాసులు సమావేశాలు, సభలు, చిన్నపాటి శుభకార్యాలు, జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా కమ్యూనిటీ హాల్ నిర్మించినట్లు పేర్కొన్నారు. శాంతినగర్ కాలనీ ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. కాలనీ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నానని, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వివేకానంద నగర్ డివిజన్‌తో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూనే మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని గాంధీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, శాంతినగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల అద్దె ధరలు పెంచాలి

- తెలంగాణ కార్ బొలెరో డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల సమ్మె
- డీజిల్ ధరల పెరుగుదలకు అ నుగుణంగా అద్దెలు సవరించాలని వాహన యజమానుల డిమాండ్



పెద్దపల్లి: తెలంగాణ కార్ బొలెరో డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో టీజీఎస్పీడీసీఎల్‌కు సంబంధించిన ఫీల్డ్ వాహనాల యజమానులు తమ సమస్యల పరిష్కారం కోసం రెండు రోజుల సమ్మె నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ వాహనాలను సంస్థ ఆధీనంలో నడుపుతున్నామని, డీజిల్ ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో వాహనాల అద్దె ధరలను సవరించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. గతంలో డీజిల్ ధరలు పెరిగిన సమయంలో తమ విజ్ఞప్తి మేరకు 2,000 కిలోమీటర్లకు 29 సీట్ల వ్యాన్‌కు రూ.31,200 అద్దె పెంచారని తెలిపారు. అప్పటి నుంచి కిలోమీటరుకు రూ.88.50 చొప్పున చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

అనంతరం 2001 ఆగస్టు 1వ తేదీన 2,000 కిలోమీటర్లకు కారుకు రూ.35,250, వ్యాన్‌కు రూ.40,500 చొప్పున అద్దె ధరలను పెంచినట్లు తెలిపారు.

ప్రస్తుతం డీజిల్ ధరలు మూడు సార్లు పెరిగినప్పటికీ, వాహనాల అద్దె ధరల్లో తగిన సవరణలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న డీజిల్ ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు, ఇతర వ్యయాల కారణంగా వాహన యజమానులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

అద్దె ధరలు పెంచాలని విజ్ఞప్తి

ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని 2,000 కిలోమీటర్లకు కారుకు రూ.55,000, వ్యాన్‌కు రూ.60,000 చొప్పున అద్దె చెల్లించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. అదేవిధంగా అదనంగా ప్రయాణించే ప్రతి కిలోమీటరుకు 15 శాతం చొప్పున అదనపు చెల్లింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు.

తమ సమస్యలను అధికారులు పరిశీలించి, వాహన యజమానులకు న్యాయం జరిగేలా అద్దె ధరలను సవరించి పెంచాలని కోరారు. డీజిల్ ధరల పెరుగుదలకు అనుగుణంగా అద్దె ధరలను పెంచితేనే వాహనాల నిర్వహణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో అధ్యక్షుడు తూముల రాజేశం ఉపాధ్యక్షుడు అమ్మకాంటి మల్లేష్ జనరల్ సెక్రెటరీ దాసోహం హరికృష్ణ జాయింటి సెక్రెటరీ కాంపెల్లి తిరుపతి ట్రెజరీర్ క్యాదాసి ప్రశాంత్ కుమార్ ఎజుక్యూటివ్ మెంబర్ మాలేం తిరుపతి కాంపెల్లి అశోక్ ఇరుగురాల అంజనీ ప్రసాద్ మల్లెమ్మారి ప్రభాకర్ తదితరులు అధికాశంఖ్యలో పాల్గొన్నారు

వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

- సిద్ధి మంగళ రకాల విత్తనాలతో పంట ఎదుగుదలపై పరిశీలన



ప్రజావాణి శాయంపేట మండలంలోని మైలారం, జోగంపల్లి, పెద్దకోడెపాక గ్రామాలకు చెందిన రైతులు విక్రమ్ ట్రేడర్స్ విత్తన దుకాణంలో కొనుగోలు చేసిన సిద్ధి, మంగళ రకాల వరి విత్తనాలను సాగు చేయగా పంట ఆశించిన స్థాయిలో ఎదగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇటీవల విత్తన దుకాణం ఎదుట నిరసన తెలిపి వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారుఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్ పరిశోధనా కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు శ్రీధర్, లక్ష్మీప్రసన్న, గోవిందు నాయక్ రైతులతో కలిసి జోగంపల్లి శివారులోని వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారుఈ సందర్భంగా సిద్ధి, మంగళ రకాల విత్తనాలతో సాగు చేసిన వరి పంటల్లో ప్రాథమిక పరిశీలనలో కొన్ని వ్యత్యాసాలు కనిపిస్తున్నాయని శాస్త్రవేత్తలు గుర్తించినట్లు తెలిపారు. వరి కంకులు వచ్చిన తర్వాత విత్తన నమూనాలను సేకరించేందుకు అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. సంబంధిత విత్తన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించాలని సూచించారుసుమారు 150 ఎకరాల్లో ఇదే తరహా పరిస్థితి నెలకొందని, పెట్టుబడులు పెట్టి పంట సాగు చేసిన తమకు తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టంపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని శాస్త్రవేత్తలను కోరారుఈ పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు

బీఆర్ఏఓయూ ద్వారా ఉన్నత విద్యకు విస్తృత అవకాశాలు : డాక్టర్ బి. ధర్మ నాయక్

- ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించే నూతన కోర్సులు విద్యార్థులు ప్రతి ఆదివారం జరిగే బోధనా తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలి



నల్లగొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణిదూరవిద్య ద్వారా ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బీఆర్ఏఓయూ) ఎన్నో అవకాశాలను కల్పిస్తోందని యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్ అన్నారు. విద్యార్థుల అవసరాలు, ప్రస్తుత ఉద్యోగ, ఉపాధి రంగాల డిమాండ్‌కు అనుగుణంగా యూనివర్సిటీ లో నూతన కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఆదివారం నల్లగొండ ప్రాంతీయ సమన్వయ కేంద్రంలో నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థుల కోసం నల్లగొండ ప్రాంతీయ సమన్వయ కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో డాక్టర్ బి. ధర్మ నాయక్ పాల్గొని మాట్లాడారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి బాధ్యతలు స్వీకరించిన అనంతరం దూరవిద్యా విధానంలో అనేక మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు బోధనా విధానాన్ని మరింత మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో బీఆర్ఏఓయూ ప్రవేశాలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, అడ్మిషన్ల పరంగా అత్యధిక సంఖ్యలో విద్యార్థులు చేరడం సంతోషకరమని అన్నారు. దూరవిద్యను అభ్యసించే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఆదివారం నిర్వహించే బోధనా తరగతులకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలని, అధ్యాపకులు అందించే సూచనలు, సలహాలను పాటిస్తూ పాఠ్యాంశాలను



క్రమం తప్పకుండా అభ్యసించాలని కోరారు. తరగతులకు హాజరవుతూ సందేహాలను నివృత్తి చేసుకోవడం ద్వారా పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. దూరవిద్యను కేవలం డిగ్రీలు పొందే మార్గంగా కాకుండా, వ్యక్తిగత అభివృద్ధికి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు ఒక చక్కని వేదికగా విద్యార్థులు ఉపయోగించుకోవాలని డాక్టర్ ధర్మ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ మహిళా డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ భూక్యా వీరన్న, కౌన్సిలర్లు కృష్ణ రెడ్డి, మహేశ్వరీ, పద్మ హరిత, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ గర్జన

- బండి రమేష్ నాయకత్వంలో కూకట్‌పల్లి నుంచి భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు ,





కూకట్‌పల్లి : నవంబర్ 1 (ప్రజావాణి)ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓటు బచావో -- దేశ్ బచావో' భారీ బహిరంగ సభకు టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ నాయకత్వంలో కూకట్‌పల్లి నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో సభకు హాజరై పాల్గొన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ తదితర నాయకుల సమక్షంలో జరిగిన ఈ సభలో ఓటు హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణకు సంబంధించిన నినాదాలు చేశారు.పార్టీ అధిష్ఠానం పిలుపునకు స్పందించి కూకట్‌పల్లి నుంచి భారీగా తరలివచ్చిన శ్రేణులు సభలో తమ పాల్గొనడం ద్వారా పార్టీ కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించాయి. బండి రమేష్ నాయకత్వంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీ సభలో పాల్గొనడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

ఉత్తమ ఉపాధ్యాయుడు చాకలి కృష్ణకు ఘన సన్మానం.



పరిగి/కుల్కచర్ల:నవంబర్ 1.ప్రజావాణి :వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం, కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చాకలి కృష్ణ ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఎర్రం పోటీ మల్లేష్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రం పోటీ మల్లేష్ మాట్లాడుతూ.. విద్యా రంగంలో విశేష సేవలందిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన చాకలి కృష్ణ సాధించిన గుర్తింపు ఇప్పాయిపల్లి గ్రామానికే గర్వకారణమని కొనియాడారు. గ్రామానికి చెందిన ప్రతి ఉద్యోగి కూడా తమ తమ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజానికి మేలు చేస్తూ గ్రామానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు వెన్నచెట్టి ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకుడు పసుల మల్లయ్యలతో పాటు స్థానిక నాయకులు బాల్ రెడ్డి, మాలే రఘు గౌడ్, ఆనంద్, శంకర్, మహేందర్ గౌడ్, వెన్నచెట్టి నరసింహులు, వెంకటయ్య తదితరులు పాల్గొని కృష్ణకు అభినందనలు తెలిపారు.

వివిధ రంగాల మేధావులతో సమృద్ధి కార్యక్రమం

- మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ వైస్ చైర్‌పర్సన్,డైరెక్టర్ జనరల్ శాంతి కుమారి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం



మేడిపల్లి నవంబర్ 01(మన ప్రజావాణి) తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల అభివృద్ధి, విజ్ఞాన మార్పిడి,నూతన ఆలోచనలకు ప్రోత్సాహం కల్పించే లక్ష్యంతో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సమృద్ధి కార్యక్రమం నిర్వహించారు.సంస్థ వైస్ చైర్‌పర్సన్,డైరెక్టర్ జనరల్ శాంతి కుమారి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన మేధావులు,నిపుణులు, దేశం నలుమూలల నుంచి ఈ ఆఫిసర్స్ అందరూ వ్రాసిన దాదాపు 1500 వందల హాజరయ్యారు.ఈ శీర్షికలలో 15 శీర్షికలు మాత్రమే ప్రజెంటేషన్ కి సెలక్ట్ చేశారు.ప్రజంటేషన్ ప్రోగ్రాంలో శ్రీ శౌర్య స్కూల్ అధినేత హేమలత వెంకన్న లో వారసుడు శ్రీధర్ వ్రాసిన శీర్షిక ఆమె బ్యాంకు ఖాతా యూపీఐ అతని చేతిలో అనే శీర్షిక అగ్రస్థానంలో నిలిచారు,ఈ సందర్భంగా శాంతి కుమారి, శ్రీధర్ లు అభినందించారు.ఈ సందర్భంగా ఐపిఎస్ శాంతి కుమారి శ్రీధర్ ని అభినందించి,ఈ శీర్షికను ప్రక్యాతిగాంచిన సంరిద్ధి లో అచ్చువేయడానికి కమిటి నిర్ణయం తీసుకొన్నది. హైదరాబాద్‌లో మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని గురించి, శ్రీధర్ వ్రాసిన ఈ శీర్షిక లో చక్కగా వివరించడం జరిగింది.మహిళల బ్యాంకు ఖాతాలలో ఎంత మందివి వారిచేతిద్వారా లావాదేవీలు జరుగుతున్నవి,ఎంత మందివి వారి ద్వారా కాకుండా భర్తల ద్వారా, తల్లిదండ్రుల ద్వారా,తమ పిల్లల ద్వారా,అన్నదమ్ముల ద్వారా లావాదేవీలు జరుగుచున్నవి,మహిళలు స్వంత లావాదేవీల స్వాతంత్రం జరగాలంటే ఏంచేయాలో ఈ శీర్షిక ద్వారా శ్రీధర్ చక్కగా వివరించడం జరిగింది.

శ్రీధర్ వ్రాసిన శీర్షికకు ఇంత మంచి గుర్తింపు లభించడం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు కారుపోతుల హేమలత వెంకన్నలు,కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

ఆల్మాయిపేటలో దళిత నాయకుడు పొట్టిపల్లి మొగులయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు
- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు



మన ప్రజావాణి । నవంబర్ 01ఆల్మాయిపేట । జిల్లా ప్రతినిధి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దళిత నాయకుడు పొట్టిపల్లి మొగులయ్య జన్మదిన వేడుకలను ఆల్మాయిపేట శివారులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొగులయ్యకు పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు మాసంపల్లి నారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, ఆందోల్-జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు పట్లోళ్ల శేఖర్, నాగరత్నం గౌడ్, డీబీ నాగభూషణం, ఆందోల్ మాజీ జడ్పీటీసీ అర్జునయ్య, చాపల వెంకటేశం ఆందోల్ నియోజకవర్గ దళిత నాయకుడు శంకరయ్య మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఆందోల్ మల్లేశం, ఖజా బీఆర్ఎస్ యువ నాయకులు ఇమ్రాన్, పింటూ, మున్సిపాలిటీ దళిత నాయకుడు తాలూకా లక్ష్మణ్, రొడ్డ కిష్టయ్య, ఎం.డి. గోరె, ప్రశాంత్, అశోక్ తదితరులు పాల్గొని మొగులయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ గుండు రామాంజి గౌడ్

- కులదైవాల ఆరాధనతో గౌడ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం



కాచవారిగూడెం, నవంబర్ 1 (ప్రజావాణి): కాచవారిగూడెం గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి, సురమాంబ తల్లి ఆలయంలో సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కులదైవాల ప్రాముఖ్యతను, గౌడ సమాజ ఆధ్యాత్మిక సంప్రదాయాలను గుర్తు చేసుకున్నారు.

కులదైవాల ఆరాధన మన సంస్కృతికి ప్రతీక

కులదైవాలు తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకలుగా నిలుస్తాయి. గౌడ సమాజం కంఠమహేశ్వర స్వామిని ఇష్టదైవంగా ఆరాధిస్తూ, సురమాంబ తల్లితో కలిసి స్వామివారి పూజలు, కల్యాణోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుంది. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

తెలంగాణ వీరత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి గౌడ సమాజానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కులవృత్తి జీవనాధారం.. కులదైవం ఆధ్యాత్మిక బలం.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి మనకు ఆదర్శం అనే సందేశాన్ని చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెనిగల శ్రీనివాస్, లకారం మాజీ సర్పంచ్ గురుపాదం, హుజూర్‌నగర్ మాజీ గౌడ సంఘం అధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గుడిపాటి నరేందర్, అయితగాని శ్రీనివాస్, అయితగాని సత్యనారాయణ, అయితగాని శ్రీనాథ్, వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మెడికల్ సెల్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా డా.కొమ్ము జనార్ధన్ నియామకం



ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం అక్టోబర్ 01మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి: నల్గొండ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి సలహా మేరకు రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు మరియు బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ గౌతమ్ రావు ఆదేశాలతో నకిరేకల్ నియోజక వర్గ పరిధిలో ఉన్న, కేతేపల్లి మండలం,ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన,ప్రముఖ దంత వైద్యులు,మిర్యాలగూడ పట్టణం లో జయ డెంటల్ హాస్పిటల్ స్థాపించి,గత 16 ఏళ్లకు పైగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ కొమ్ము జనార్ధన్ ని బిజెపి స్టేట్ మెడికల్ సెల్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి తన నియమకానికి సహకరించిన పెద్దలు,పార్టీ జిల్లా అధ్యక్షులు, నాగం వర్షిత్ రెడ్డికి, రాష్ట్ర బిజెపి స్టేట్ మెడికల్ సెల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి కి,రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గౌతమ్ రావుకి,మిత్రులు,శ్రేయోభిలాషులందరికీ,హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలోకి తేవడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అశ్వారావుపేట మాజీ మెచ్చా నాగేశ్వరరావు





ప్రజావాణి భద్రాద్రి జిల్లా ప్రతినిధి నవంబర్ 1 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం. వినాయకపురం శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మతల్లి అమ్మవారిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అలాగే అక్కడే డా.పూర్ణ చాంద్ మొక్కులు చల్లించుకుంటున్న సందర్భంగా పాల్గొన్నారు.పాత నారంవారిగూడెం గ్రామంలో పేరుబోయిన వెంకటేశ్వరరావు. మనవరాలు (పేరబోయిన రమేష్– చెల్లమ్మ దంపతుల కుమార్తెల) ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు.పాపిడిగూడెంలో బి ఆర్ ఎస్ నాయకులు,వార్డ్ మెంబర్ ఆళ్ల రాంబాబు. తండ్రి ఆళ్ల మల్లయ్య. దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జూపల్లి రమణారావు.మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి. మోహన్ రెడ్డి.యుఎస్ ప్రకాశ్ రావు. సంక ప్రసాద్. మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జుజ్జురివెంకన్న బాబు.స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

పీర్జాదిగూడలో ఘనంగా బొడ్రాయి పండుగ

- పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్
- ప్రజలు సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు



మేడిపల్లి నవంబర్ 01 (మన ప్రజావాణి) బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ లో బొడ్రాయి పండుగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు కొత్త కిషోర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్వాల దేవేందర్ గౌడ్,కుర్ర శ్రీకాంత్ గౌడ్,కొల్తూరు సాయి, రాపోలు రాము తదితరులు పాల్గొన్నారు.

తల్లి దివ్యంగుల సేవా సమితి నూతన కమిటీ అధ్యక్షునిగా కూచన రాజేందర్



ప్రజావాణి శాయంపేట మండలంలోని పెద్దకొడెపాక గ్రామంలో తల్లి దివ్యాంగుల సేవా సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో జోగంపల్లి గ్రామానికి చెందిన కూచన రాజేందర్ నూతనంగా ఎన్నికయ్యారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీకాంత్ హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా తల్లి దివ్యాంగుల సేవా సమితి శాయంపేట మండల కార్యదర్శి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో అబ్బు రఘుపతిరెడ్డి (అధ్యక్షుడు), చింతల రమేష్ (ఉపాధ్యక్షుడు), బైండ్ల ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా పాదయాత్రకు చిలుకూరు బీజేపీ శ్రేణుల సమాయత్తం

- రాజ్యాంగ సంస్థల పరిరక్షణే లక్ష్యం: బీజేపీ మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్



చిలుకూరు, నవంబర్ 1 (ప్రజావాణి): కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో నవంబర్ 2న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ఎం.జె. మార్కెట్ వరకు నిర్వహించనున్న మహా పాదయాత్రకు చిలుకూరు మండలం నుంచి యువతీ యువకులు, బీజేపీ శ్రేణులు భారీగా తరలివెళ్లనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలపై అనవసర ఆరోపణలు చేస్తూ వాటి ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని విమర్శించారు. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతను ప్రశ్నించడం, దర్యాప్తు సంస్థలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాజ్యాంగ సంస్థల పరిరక్షణకు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహిస్తున్న పాదయాత్రకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కొండ శ్రీనివాస్, రామినేని నరసింహ వర్మ, ఉపాధ్యక్షుడు తిప్పిరిశెట్టి బసవయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీను, మోదుగు శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, నాగచారి, దుస్సా వెంకటరాజు, బుడిగ వీరబాబు, కట్టెకొల్ల ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన టేకుమట్ల మాజీ జెడ్పిటిసి

- మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి



టేకుమట్ల/నవంబర్ 01:టేకుమట్ల మండలం లోని ఎంపేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య కుమారుని ఎంగేజ్మెంట్ కార్యక్రమం లో టేకుమట్ల తొలి జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మరియు మండల ముఖ్య నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ట్రెజరీ శాఖలో 36 సంవత్సరాల విశిష్ట

- సేవలందించిన కామ్రేడ్ మన్నేపల్లి వెంకటేశ్వరరావు
- తెలంగాణ ఉద్యమాల లో క్రియాశీలక పాత్ర
- ఏలూరి శ్రీనివాసరావు ఘన నివాళి





ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి ట్రెజరీ శాఖలో సుమారు 36 సంవత్సరాల పాటు సుదీర్ఘమైన, విశిష్టమైన సేవలందించి, సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా పదవీ విరమణ పొందిన ఆప్తులు మన్నెపల్లి వెంకటేశ్వరరావు గుండెపోటుతో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈ జేఏసీ సెక్రటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు.
ఈ సందర్భంగా వారి పార్థివ దేహానికి ఏలూరి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి కార్యవర్గ సభ్యులు, టీఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాసరావు, మల్లెల రవీంద్ర ప్రసాద్ గంగవరపు నరేంద్ర తాళ్లూరు శ్రీకాంత్ పెద్దినేని రాధాకృష్ణ శ్రీనివాసరావు ట్రెజరీ శాఖ నుండి వి సత్యనారాయణ దుర్గా ప్రసాద్ ఎన్ వి కృష్ణారావు ఎస్కే ఖాజామియా విఠల్ రెడ్డి ఎమ్ వెంకటేశ్వర్ ఉమామహేశ్వరరావు బానోత్ దస్రు ప్రసన్నకుమార్ శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు రామకృష్ణ రామ్మూర్తి కృష్ణకుమారి రాజా సాహెబ్ రవిచంద్ర ప్రవీణ్ సౌజన్య జ్యోతి తదితరులు మరియు ఖమ్మం జిల్లా రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ నుండి సుబ్బయ్య వై వెంకటేశ్వర్లు వేణు రమణ యాదవ్ కల్యాణ నాగేశ్వరావు రవికుమార్ పి.పుల్లయ్య రవికుమార్ జిల్లా నాయకులు, ట్రెజరీ శాఖ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొని మన్నెపల్లి వెంకటేశ్వరరావు భౌతికకాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మన్నెపల్లి వెంకటేశ్వరరావు గారు ట్రెజరీ శాఖలో 36 సంవత్సరాల పాటు అంకితభావంతో, నిబద్ధతతో పనిచేసి ఉద్యోగ వర్గాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక లావాదేవీలు, ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్ల చెల్లింపులు వంటి కీలకమైన బాధ్యతలు నిర్వహించే ట్రెజరీ శాఖలో సుదీర్ఘకాలం పనిచేస్తూ, తన విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, సమయపాలనకు ప్రాధాన్యతనిచ్చారని కొనియాడారు.
అధికారిగా మాత్రమే కాకుండా సహచర ఉద్యోగులకు ఆప్తుడిగా, స్నేహశీలిగా, ఆపదలో అండగా నిలిచే వ్యక్తిగా ఆయన అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, సహచరులతో ఆత్మీయ సంబంధాలను కొనసాగించేవారని గుర్తుచేసుకున్నారు.
ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వెంకటేశ్వరరావు గారు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని, సకల జనుల సమ్మెతో పాటు ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక ఉద్యమ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఖమ్మం జిల్లాలో జరిగిన ఉద్యమ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొని, ఉద్యమ నాయకుడిగా మంచి గుర్తింపు సంపాదించుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆయన చేసిన సేవలు, ఉద్యోగుల హక్కుల సాధన కోసం చూపిన చొరవ ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు. 36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎన్నో సేవలందించి, ఉద్యోగుల ఉద్యమాల్లోనూ తనదైన ముద్ర వేసిన ఒక మంచి సహచరుడిని, ఉద్యమ స్ఫూర్తి కలిగిన నాయకుడిని కోల్పోవడం ఉద్యోగ లోకానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.వారి అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

రిజర్వేషన్లు అనుభవిస్తూ కూడా అంబేద్కర్ ను విమర్శల

- విజయవంతంగా 402వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
- అంబేద్కర్ ని విమర్శిస్తే పుట్టగతులు ఉండవు
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



మేడిపల్లి నవంబర్ 01 (మన ప్రజావాణి) అంబేద్కర్ ని విమర్శిస్తే పుట్టగతులు ఉండవని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు.ఈ మేరకు బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల అలంకరణ చేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకునే కార్యక్రమం జరిగింది.ఈ ఆదివారం 402వ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బజ్జురి శ్రీనివాస్ గుప్తా, ఫెడరేషన్ అధ్యక్షుడు అబ్రహం లింకన్, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు.అనంతరం సాయి బండారి జన్మదినం సందర్భంగా ఆయన ను ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల పుణ్యమా అని ఉన్నత ఉద్యోగాలు, అత్యున్నత పదవులు అనుభవిస్తూ వారంలో కనీసం ఒక్క రోజైనా అంబేద్కర్ ను స్మరించుకునే తీరిక లేదని, పైగా అంబేద్కర్ ఆశయాల కార్యక్రమాలను నిర్వహిస్తున్న వారిపై చులకనగా మాట్లాడడం సిగ్గుచేటని,భవిష్యత్తులో అలాంటి వారికి పుట్టగతులు ఉండవని నత్తి మైసయ్య హెచ్చరించారు.ఉన్నత స్థానాల్లో ఉన్న దళిత, బహుజనులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నిత్యం స్మరించుకుంటూ ఆయన ఆశయాల కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,గరుగుల యాకయ్య,బండారి సాయి,రాపోలు వెంకటేష్, రామకృష్ణ,చిల్ల అంజయ్య, జి శ్రీనివాస్,రమణ తదితరులు పాల్గొన్నారు.

SIR' పేరిట ప్రజాస్వామ్య హత్య -- కేంద్రం కుట్రలను తిప్పికొడతాం

- 13 కోట్ల ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ ఆగ్రహజ్వాల.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి
- షాద్‌నగర్ నుండి M LA శంకరన్న ఆధ్వర్యంలో పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు డిల్లీలో ధర్నాలో పాల్గొన్నారు!
- ఓటు హక్కుపై దాడి చేస్తే సహించేది లేదు.. 'SIR' ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలి
- 140 కోట్ల జనాభాలో 13 కోట్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కడమే
- ప్రజాస్వామ్యం అమ్మకానికి లేదు -- CEC జ్ఞానేశ్ కుమార్ గద్దె దిగాల్సిందే
- ఓటు హక్కును కాలరాస్తున్న 'SIR' విధానానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, మిత్రపక్షాలు డిల్లీలో పోరుబాట.
- MLA శంకరన్న గారికి తో కాంగ్రెస్ పార్టీ ది సీనియర్ నాయకుడు బొట్టు శ్రీను





కొందుర్గ్ నవంబర్01(మన ప్రజా వాని)దేశంలో రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక ఓటు హక్కును తీవ్రంగా హరించేలా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కుట్రపూరితంగా చేపట్టిన 'ఖ×=' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో విఫలమై, కోట్ల మంది ఓట్లను హరిస్తున్న ముఖ్య ఎన్నికల కమిషనర్ (CEC) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు పట్టుబట్టారు.
ఈ క్రమంలో షాద్‌నగర్ మీూా శంకరన్న ఆధ్వర్యంలో
కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి
మండల పార్టీ పెద్దల ఆదేశాల మేరకు
రాంలీలా మైదానంలో పెద్ద సంఖ్యలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది.
140 కోట్ల జనాభాలో 13 కోట్లు ఓట్లు తొలగిస్తారా?
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... "దేశంలోని 140 కోట్ల జనాభాలో ఏకంగా 13 కోట్ల మంది ఓటు హక్కును అన్యాయంగా రద్దు చేయడం ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా తుంగలో తొక్కడమే. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కుమ్మక్కై పేదలు, దళితులు, గిరిజనులు, మైనార్టీల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించడం దారుణం. ఓటు హక్కు రాజ్యాంగం ఇచ్చిన హక్కు. దానిని కాలరాసే అధికారం ఎవరికీ లేదు. ప్రజాస్వామ్యం అమ్మకానికి లేదు (డెమోక్రసీ ఇస్ నాట్ ఫర్ సేల్). కేంద్రం వెంటనే ఖ×= ప్రక్రియను రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు..

ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహణ
- ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్



చిన్నంబావి, ప్రజావాణి నవంబర్ 1: ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలను వెల్లడించారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చిన్నంబావి మండల పరిషత్ కార్యాలయసమావేశ మందిరంలో ప్రతి సోమవారంఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమంకొనసాగుతుందని
పేర్కొన్నారు. మండల ప్రజలు తమ సమస్యలు, వివిధ విజ్ఞప్తులకు సంబంధించి దరఖాస్తులను నేరుగాఅధికారులకు సమర్పించి పరిష్కారం పొందవచ్చని సూచించారు.
అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలి
ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరూ నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించినట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.
మండల ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ కోరారు.

భగవంతుడు సర్వాంతర్యామి

- ధన్వాడ, మంథనిలో గణపతి సచ్చిదానంద స్వామిజీ దివ్య ప్రవచనం
- రెండు మూడేళ్ల నిరీక్షణ ఫలించింది..
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు..
- స్వామివారి రాకతో పులకించిన మంథని గడ్డ





మంథని నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 1, ప్రజావాణి:

భగవంతుడు సర్వాంతర్యామి. అనేక రూపాలు.. కోటానుకోట్ల పేర్లు. ఏ విధంగా స్మరించినా భక్తులకు కనిపించి, వారి కోరికలు తీరుస్తారని అవధూత దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. అయితే ఆ కోరికలు నిస్వార్థమైనవిగా, సహేతుకమైనవిగా ఉండాలని ప్రవచించారు.

ఆదివారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు ధన్వాడ, మంథనిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులను ఉద్దేశించి స్వామీజీ ప్రసంగించారు. భగవంతుడిని నిస్వార్థంగా స్మరిస్తూ, ధర్మాన్ని ఆచరిస్తే జీవితంలో విజయం సాధించవచ్చని, మానవసేవే మాధవసేవగా భావించి అహింసా మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు.

ధన్వాడకు స్వామివారి రాక.. భక్తుల ఆనందం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు ఆదివారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ విచ్చేశారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో చేరుకున్న స్వామీజీకి మంత్రి శ్రీధర్‌బాబు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికి, తోడ్కొని వచ్చారు. అనంతరం మంత్రి నివాసానికి చేరుకున్న స్వామీజీ, ధన్వాడలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో లోకకల్యాణార్థం నిర్వహించిన మహా పూర్ణాహుతి యజ్ఞంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులను ఉద్దేశించి దివ్య ప్రవచనం చేశారు.

భగవంతుడికి జయం అక్కర్లేదు.. భక్తులకు విజయాన్ని ప్రసాదిస్తారు

భగవంతుడు ఎక్కడో లేడని, మన హృదయాల్లోనే కొలువై ఉంటాడని స్వామీజీ పేర్కొన్నారు. మనం భగవంతుడిని పూలతో పూజించి, నైవేద్యం సమర్పిస్తామని, భక్తితో సమర్పించిన నైవేద్యాన్ని భగవంతుడు సూక్ష్మరూపంలో ఆరగిస్తారని వివరించారు. భగవంతుడికి జయం అవసరం లేదని, ఆయనను విశ్వసించే భక్తులకు విజయాన్ని అందిస్తారని అన్నారు. భగవంతుడిని కుటుంబ సభ్యుడిగా భావించి, మనస్ఫూర్తిగా ఆరాధించాలని సూచించారు. కోరికలు కోరడంలోనూ నిస్వార్థం, సహేతుకత ఉండాలని హితవు పలికారు. మనిషి ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా భగవంతునిపై విశ్వాసాన్ని కోల్పోకూడదని, ధర్మాన్ని పాటిస్తూ ముందుకు సాగాలని చెప్పారు.

బ్రిటిష్ కాలం నాటి తిరుపతి కథను వివరించిన స్వామీజీ

భగవంతుడి మహిమను వివరిస్తూ బ్రిటిష్ పాలన కాలంలో తిరుపతిలో జరిగిన ఒక కథను స్వామీజీ భక్తులకు వివరించారు. అప్పట్లో తిరుమల శ్రీవారికి నైవేద్యం సమర్పించే అర్చకులు, దేవుడికి సమర్పించిన నైవేద్యాన్ని వారే తింటున్నారని ఒక కలెక్టర్ అనుమానించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని నిరూపించాలనే సంకల్పంతో ప్రధాన అర్చకుడు, ఇతర అర్చకులతో కలిసి కలెక్టర్ సమక్షంలోనే నైవేద్యాన్ని సమర్పించారని చెప్పారు.

తెర లేకుండా పూజలు నిర్వహించిన అనంతరం నైవేద్యాన్ని కలెక్టర్ ముందు ఉంచగా, ముందుగా సమర్పించిన ఆహారానికి, తర్వాత తీసుకొచ్చిన నైవేద్యానికి తేడా కనిపించిందని వివరించారు. ఈ ఘటనతో భగవంతుడి మహిమను గుర్తించిన కలెక్టర్ అర్చకులను అభినందించారని స్వామీజీ పేర్కొన్నారు. భగవంతుడి లీలలు అపారమని, ఆయన సర్వాంతర్యామి అని ఈ కథనం ద్వారా వివరించారు.

స్వామివారి రాకతో మంథని గడ్డ పులకించింది

ధన్వాడలో కార్యక్రమం అనంతరం స్వామీజీ రోడ్డు మార్గంలో మంథనికి చేరుకున్నారు. అక్కడి శివకిరణ్ గార్డెన్స్‌లో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు దర్శనమిచ్చి, వారిని ఉద్దేశించి ప్రసంగించారు. స్వామివారి రాకతో మంథని ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు.

మంథని ప్రాంతంలో స్వామివారు అడుగుపెట్టడం గొప్ప అదృష్టం..

రెండుమూడేళ్ల నిరీక్షణ ఫలించింది..

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

స్వామి వారు మంథని, ధన్వాడ ప్రాంతంలో అడుగుపెట్టడంపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భావోద్వేగంగా మాట్లాడారు. "స్వామివారి దర్శన భాగ్యం లభించాలంటే ఎన్నో ఏళ్ల నిరీక్షించాల్సి వస్తుంది. ఒక్క క్షణం, రెండు క్షణాలు స్వామివారి దివ్య ఆశీస్సులు పొందే అవకాశం లభించడం కూడా గొప్ప అదృష్టం. గత రెండుమూడేళ్లుగా మా అమ్మగారు జయశ్రీ, నా సతీమణి, కుటుంబ సభ్యులు స్వామివారు ఈ ప్రాంతానికి వచ్చి ప్రజలకు ఆశీర్వచనాలు అందించాలని కోరుకుంటున్నాం. ఇన్ని రోజుల నిరీక్షణకు నేడు ఫలితం దక్కింది" అని పేర్కొన్నారు.

ధన్వాడలో దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని స్థాపించుకున్న తర్వాత స్వామివారు అక్కడికి విచ్చేసి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప విశేషమని మంత్రి అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు శుభాశీస్సులు ఆశీర్వచనాలు అందించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రముఖులు జిల్లా ఎస్పీ కలెక్టర్ ప్రజలు భక్తులు వేలాదిగా తరలివచ్చి పాల్గొనడం అభినందనీయమన్నారు.స్వామివారి పాదాలకు నమస్కరించి, మంథని ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల కష్టాలు తొలగి.. సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

స్వామివారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రజలు, ముఖ్యంగా మంథని, ధన్వాడ ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రజల కష్టాలు తొలగిపోయి, అందరూ బాగుండాలని, ప్రశాంతంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.స్వామివారి దివ్య ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలకు మంచి జరుగుతుందని, ఎన్ని కష్టాలు ఎదురైనా దత్తాత్రేయ స్వామివారి ఆశీస్సులతో వాటిని అధిగమించగలమనే విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఎల్లప్పుడు మంథని ప్రాంతం పై స్వామివారి ఆశీస్సులు ఆశీర్వాదం ఉంటాయని మంత్రి తెలిపారు.స్వామి వారికి అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్‌సింగ్ దంపతులు, మంత్రి లక్ష్మణ్‌కుమార్ సతీమణి, జిల్లా కలెక్టర్ రామగుండం పోలీస్ కమిషనర్, స్థానిక ఆధ్యాత్మికవేత్తలు, రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తగూడలో ఘనంగా కొమురం భీమ్ 86వ వర్ధంతి వేడుకలు

- స్వయం పాలన ఉద్యమ సారథి -కుంభ్రం భీం



కొత్తగూడ మండల ప్రతినిధి:- నవంబర్ 01. (మన సమగ్ర ప్రజావాణి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం లో ఆదివాసి హక్కుల కోసం, ఆదివాసి ప్రజల స్వేచ్ఛ స్వతంత్రం కోసం పోరాడి అమరుడైన గోండ్ వీరుడు కుంభ్రం భీం 86 వ వర్ధంతి వేడుకలను కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, ఆదివాసి ఉద్యోగ సంఘాలు, ఆదివాసి ప్రజలు వర్ధంతి వేడుకల సందర్భంగా కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు కుంజ నరసింగరావు, పూనేం సందీప్ కుమార్, మల్లెల సారయ్య, పొనక ప్రకాష్, వట్టం నిశాంత్, కల్తీ సురేందర్, మల్లెల రమేష్, సిద్దబోయిన భద్రయ్య, సిద్దబోయిన కిషోర్, తాటి సుదర్శన్, మంకిడి ఉపేందర్, ఈక నగేష్, తాటి అనిల్, సిద్దబోయిన సతీష్, ముయ్యబోయిన నరేష్, కల్తీ నరేష్ ఆదివాసీ సేన, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పజ్జ సారయ్య, భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఈసం స్వామి, సర్పంచ్ లు మల్లెల భాగ్యమ్మ, దనసరి ముత్తయ్య, గొంది రాజు, బంగారి నరేష్ పటేల్, సిద్దబోయిన వీరాస్వామి, ఆదివాసీ ఉద్యోగులు చుంచ సారయ్య, వాసం నర్సయ్య, వట్టం సాయిలు, వాసం కిషేందర్, బంగారి ఆదిలక్ష్మి, అలెం సాంబయ్య, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

ఎండిన పంటలు.. నేలకొరిగిన వరి.. అన్నదాతకు అపార నష్టం

- పంట నష్టాలను పరిశీలించిన రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డా వెంకటయ్య





చిలుకూరు నవంబర్ 01(ప్రజావాణి): మండల కేంద్రంలో ఎండిపోయిన కంది, పెసర పంటలతో పాటు గాలి, వానకు నేలకొరిగిన వరి పంటలను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దొడ్డా వెంకటయ్య రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం దొడ్డా వెంకటయ్య మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఎండిపోయిన పంటలకు, దెబ్బతిన్న వరి పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు వ్యవసాయ శాఖ అధికారి సల్మాబేగం, రైతు అలసగాని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సేవా గుణంలో సాటిలేని వ్యక్తి.. ప్రదీప్ కుమార్

- సీనియర్ న్యాయవాది జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ
- న్యాయసేవతో పాటు సామాజిక సేవలోనూ ప్రత్యేక గుర్తింపు



మోతె, నవంబర్ 1 (ప్రజావాణి):-ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ.. న్యాయసేవతో పాటు సామాజిక సేవలోనూ తనదైన గుర్తింపు పొందిన సీనియర్ న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం మోతె మండలంలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డుతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, స్నేహితులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అన్నా అని పిలిస్తే నేనున్నానంటూ భరోసా ఇచ్చే ప్రదీప్ కుమార్ ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్నేహితులు కొనియాడారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి సైతం తనవంతు సహాయం అందిస్తూ, గ్రామాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ న్యాయ, సామాజిక సేవలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మద్ది మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మూడు కృష్ణ, శ్రీలక్ష్మి ప్రసన్న ఎలక్ట్రికల్ బొర్రాజు మల్లయ్య, సామ ప్రభాకర్ రెడ్డి, బత్తిని కనకయ్య, మండవ రాము, గుండాల సైదులు, పజ్జురి ప్రవీణ్, బత్తిని శ్రీకాంత్, బత్తిని క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో భారీ స్థాయిలో 'ఓట్ చోరీ' నిరసన

- పాల్గొన్న వజ్రేష్ యాదవ్, బొమ్మక్ కళ్యాణ్ కుమార్





మేడిపల్లి నవంబర్ 01 (మన ప్రజావాణి) ఢిల్లీలో భారీ స్థాయిలో నిర్వహించిన 'ఓట్ చోరీ' నిరసన కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తో కలిసి బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్,వివిధ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు, ఓటు హక్కును కాపాడేందుకు సంఘీభావం తెలుపుతూ ఈ నిరసనలో భాగస్వాములయ్యారు.

నవంబర్ 2,2026 హైదరాబాద్ లో జరగనున్న బిజెపి మహాపాదయాత్రకు భారీగా తరలిరండి



మక్తల్ నియోజకవర్గం నవంబర్ 2 (ప్రజావాణి):అరాచక వాదాన్ని అంతంచేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న బిజెపి మహా పాదయాత్ర కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కిసాన్ మోర్చా నారాయణపేట జిల్లా అధ్యక్షులు వెంకట రాములు ముదిరాజ్. బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. అపరచానిక్యుడు కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా,ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలలనుంచి బిజెపి శ్రేణులు,బిజెపి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఎన్నికలలో బిజెపితో పోటీ చేయలేక దేశంలో అరాచకాలు సృష్టించి కేంద్ర ప్రభుత్వాన్ని పడగొట్టి అక్రమ మార్గాన అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్ దాని తోక పార్టీలకుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలు జరిగి బిజెపి విజయం సాధించిన ప్రతిసారి బిజెపి ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ,ఆపార్టీ నాయకులు ఆరోపిస్తూ సిజెపి పేరిట కొత్త పార్టీని సృష్టించి వెనుక నుంచి మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ దాని మిత్రపక్షాల కుట్రను బయటపెట్టాలని అన్నారు.ఓట్ చోరీ జరిగిందని వెంటనే ఎన్నికల కమిషన్ చీఫ్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించిన ప్రజల నుంచి స్పందన రాకపోవడంతో కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు కంగుతిన్నాయన్నారు. ఎన్నికలను ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహిస్తే విజయం తమదేనని బీరాలు పలికిన కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జరిగిన 28 ఎమ్మెల్సీ స్థానాలలో కేవలం ఒకే ఒక స్థానాన్ని గెలుచుకోవడం చూస్తే ఆపార్టీ పని అయిపోయిందని తెలుస్తోందన్నారు.దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రధాని మోదీని టార్గెట్ చేసి కాంగ్రెస్ దాని తోక పార్టీల నాయకులు రాద్ధాంతం చేయడాన్ని ప్రజలు సహించలేకపోయారని అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగినశాస్తి కలిగించారని కిసాన్ మోర్చా నారాయణపేట జిల్లా అధ్యక్షులు వెంకట రాములు, దుయ్యబట్టారు. దేశంలోని నాలుగు రాష్ట్రాలలో జరిగిన 28 ఎమ్మెల్సీ స్థానాలలో కేవలం ఒకే ఒక్క స్థానాన్ని గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ,ఢిల్లీలో ధర్నా చేయడాన్ని ప్రజలు ఎంత మాత్రం సహించబోరని అన్నారు.కాంగ్రెస్ దానితోక పార్టీల కుట్రలను బయటపెట్టేందుకు నవంబర్ 2న బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున హైదరాబాద్కు తరలి రావాలని పిలుపునిచ్చారు.

హిందీ టీచర్ సంగీతను వెంటనే సస్పెండ్ చేయాలి:

- బీఎస్పీ నేత తుకారం



ప్రజా వాణి న్యూస్ నవంబర్ 01 సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్: జూకల్ శివారులోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకులంలో పదో తరగతి విద్యార్థి హర్షిత్ గౌడ్ ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంపై బీఎస్పీ నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు అనుముల తుకారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు ఎదుర్కొంటున్న హిందీ టీచర్ సంగీతను విచారణ పూర్తయ్యే వరకు తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలల క్రితం ఇదే గురుకులంలో బెల్లాపూర్ గ్రామానికి చెందిన ఐదో తరగతి విద్యార్థి మృతి చెందిన ఘటనను గుర్తుచేస్తూ, గురుకులాల్లో విద్యార్థుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు ఆర్సీఓ అధికారులు వచ్చి తూతూమంత్రంగా పరిశీలించి వెళ్లిపోవడం వల్ల సమస్యలు పరిష్కారం కావని, గురుకులంలో విద్యార్థులపై వేధింపులు, ఒత్తిళ్లు లేదా ఇతర సమస్యలు ఉన్నాయా అనే కోణంలోనూ విచారణ జరపాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ ఉపాధ్యక్షులు కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌కేఎస్ కాటన్ నూతన శాఖ ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు

- అకోట్‌లో నూతన బ్రాంచ్ ప్రారంభం.. వ్యాపారాభివృద్ధిలో మరిన్ని విజయాలు సాధించాలని యోగేశ్ వర్మ (సోను) ఆకాంక్ష



నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, నవంబర్ 01:--మహారాష్ట్రలోని అకోట్‌లో ఆర్‌కేఎస్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం సందర్భంగా భైంసాలోని సరస్వతి ట్రేడింగ్ కంపెనీ తరఫున యోగేశ్ వర్మ (సోను) హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యం, డైరెక్టర్లు, సూరబ్ గార్గ్ మరియు సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ నూతన శాఖ వ్యాపారాభివృద్ధికి మరింత దోహదపడాలని ఆకాంక్షించారు. కాటన్ వ్యాపార రంగంలో ఆర్‌కేఎస్ కాటన్ సంస్థ మరింత అభివృద్ధి సాధిస్తూ, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో ముందుండాలని పేర్కొన్నారు. అకోట్‌లో ప్రారంభమైన నూతన శాఖ విజయవంతంగా కొనసాగుతూ సంస్థకు మంచి పేరు, మరిన్ని వ్యాపార అవకాశాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యోగేశ్ వర్మ యోగేశ్ వర్మ (సోను), సరస్వతి ట్రేడింగ్ కంపెనీ, కాటన్ బ్రోకర్, భైంసా మాట్లాడుతూ నూతన శాఖ ప్రారంభం సంస్థ ప్రగతిలో మరో ముందడుగు అని, భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాలకు వ్యాపార కార్యకలాపాలు విస్తరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, peerzadi guda, GHMC, medchal malkaj giri AND PUBLICATIONS, , Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONSContact No : 9440032006. MAIL ID : prajavaani006@gmail.comepaper.prajavaani.net

దళితులపై దాడి చేసిన నిందితులను రిమాండ్ చేయాలి



చెన్నారావుపేట నవంబర్ 01 ప్రజావాణిమండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామంలో దసరా ఉత్సవాల సందర్భంగా దళితులపై భౌతిక దాడికి పాల్పడిన నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలని అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలో చెలపాక ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. అట్రాసిటీ కేసు నమోదైనా పోలీసులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం శోచనీయమన్నారు. 48 గంటల్లోగా నిందితులను రిమాండ్ చేయకపోతే కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందేల అరుణ్ కుమార్, సాధు నర్సింగరావు, అలువాల శ్రీనివాస్, మంచాల హరీష్, మేకల చందు, ఒంటరి రాములు, మంతెన బాబు, పసునూరి స్వామిమేల్, చిలపాక రాకేష్, బొమ్మల రవీందర్, బరపట్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

2001-03 ఇంటర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక.

హుజూర్నగర్ నవంబర్ 1 (ప్రజావాణి)



హుజూర్ నగర్ చైతన్య జూనియర్ కళాశాల 2001-2003 విద్యా సంవత్సరానికి చెందిన హెచ్ఈసి మరియు సిఈసి విభాగాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక వేడుక ఆదివారం కనక దుర్గ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. రెండు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత ఒకే చోట కలిసిన పూర్వ విద్యార్థులు తమ కళాశాల రోజుటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యను బోధించి, సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలబడేలా తీర్చిదిద్దిన అధ్యాపకులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం నాటి రోజుల్లో కలిసి చదువుకున్న స్నేహితులు ప్రస్తుత తమ వృత్తి, కుటుంబ విశేషాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... ఎంతటి ఉన్నత స్థాయికి ఎదిగినా కళాశాల రోజులు నాటి స్నేహబంధం మరచిపోలేనివని ఈ కలయిక తమకు ఎనలేని సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆత్మీయ కలయికలు కొనసాగిస్తూ, ఒకరికొకరు తోడ్పాటుగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు, హెచ్ ఇ సి మరియు సిఇసి గ్రూపుల పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మధనాపురం గ్రామ ఎంఆర్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

● గూడూరు మండల ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు మందుల ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో



గూడూరు మండల ప్రతినిధి:- నవంబర్ 01. (మన సమగ్ర ప్రజావాణి):- మహబూబాద్ జిల్లా, ఎంఆర్పీఎస్. వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, గూడూరు మండల కేంద్రం పరిధిలోని మధనాపురం గ్రామంలో ఆదివారం రోజున ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక, ఎమ్మార్పీఎస్ గూడూరు మండల అధ్యక్షుడు మందుల ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మదనాపురం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా మనుబోతుల యాకయ్య మాదిగ, ఉపాధ్యక్షుడిగా ముదిగొండ సాయి కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మనుబోతుల స్వామి మాదిగ, అధికార ప్రతినిధిగా బొక్కుల స్వామి, కార్యదర్శిగా బొక్కుల ప్రతాప్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా మట్టె రాజు, సలహాదారులు బొక్కుల శ్రీనివాస్ మాదిగలను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి కందిక రాజ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మనుబోతుల సంపత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కోశాధికారి జన్ను శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మదనాపురం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రస్సెల్ వైఫర్ అత్యంత ప్రమాదకరమైన విషపూరిత పాము

● చిన్న మాసన్ పల్లి గ్రామంలో అత్యధిక సంఖ్యలో రైతులను భయపెడుతున్న పాము

రక్త పింజర (రస్సెల్ వైఫర్)



రాయపోల్ ,నవంబర్ 01 (ప్రజావాణి)సిద్దిపేట జిల్లారాయపోల్ మండలం చిన్న మాసన్ పల్లి గ్రామంలో కలకలం రేపుతున్న రస్సెల్ వైఫర్ (రక్తపింజరి పాము) ప్రస్తుతం ఇవి చాలా రోజుల నుండి ఎక్కువ మొత్తం లో కనిపిస్తున్నాయని అటువైపు రైతులు తెలిపారు.ఒకప్పుడు ఇవి అతి తక్కువగా కనిపించేవని నల్లరేగడి నేలల్లో అక్కడక్కడ ఉండేవని ప్రస్తుతం ఇవి గ్రామానికి దగ్గర ప్రాంతాల్లో చెట్ల పొదల్లో ,పత్తి ,మొక్కజొన్న,కంది వంటి చేలల్లో కూడా అధిక సంఖ్యలో కనపడడం రైతుల్లో భయాన్ని రేకెత్తిస్తుందన్నారు,అయితే ఇది ఆదివారం రోజున సొక్కం స్వామి జర్నలిస్ట్ అతని పత్తి చేనులో మహిళలకు కనపడి భయాన్ని రేకెత్తించింది అని అన్నారు. ఇవి భారతదేశంలో కనిపించే అత్యంత ప్రమాదకరమైన, తీవ్రమైన విషపూరితమైన పాములలో ఒకటి. దీని శరీరంపై గొలుసు ఆకారం లేదా గుండ్రటి మచ్చల వరుసలు ఉంటాయి.ఇది గోధుమ లేదా పసుపు-గోధుమ రంగు శరీరంపై మూడు వరుసలలో నల్లటి రింగుల వంటి మచ్చలు ఉంటాయి. దీని తల త్రిభుజాకారంలో ఉండి, మెడ భాగం సన్నగా ఉంటుంది.దీని విషం హీమోటాక్సిక్ అంటే, ఇది కరిచినప్పుడు తీవ్రమైన నొప్పి, వాపు, కణజాలం దెబ్బతినడం మరియు రక్తం గడ్డకట్టే ప్రక్రియ స్తంభించిపోవడం వంటి ప్రాణాంతక సమస్యలు వస్తాయని ప్రాణాలకు తెలియకుండానే ముప్పు వాటిల్లుతుందని తెలిపారు.ఇవి ఒకే చోట పొంచి ఉండి వేటాడతాయి. వీటిని కదపడానికి ప్రయత్నించినప్పుడు లేదా పొరపాటున వీటిపై కాలు వేసినప్పుడు, ఇవి గట్టిగా బుసలు కొడుతూ చాలా వేగంగా దాడి చేస్తాయి.అలాగే వాటికి ఎదురుగా ఉండి చూడడం కానీ కొట్టే ప్రయత్నం కానీ చేసినపుడు అవి దూరంలో ఉన్న కూడా విషాన్ని ముఖం పై చిమ్ముతాయని వీటికి దూరంగా ఉండాలని పామును తాకడానికి, బంధించడానికి లేదా భయపెట్టడానికి అస్సలు ప్రయత్నించకూడదు అని ఆయన తెలిపారు.కాబట్టి రైతులు తమ పంట పొలాల్లో చాలా జాగ్రత్తలు పాటించాలని వారు కోరారు..

సంగారెడ్డిలో రాహుల్ గాంధీ సభ ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన జగ్గారెడ్డి

■ ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో రాహుల్ గాంధీ సభ.. సంగారెడ్డి అంబేద్కర్ చౌక్‌లో లైవ్ ఏర్పాట్లు
■ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా సభ‌ను వీక్షించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు
■ ఢిల్లీ సభకు హాజరైన నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు





మన ప్రజావాణి ,నవంబర్ 01 ,సంగారెడ్డి: జిల్లా ప్రతినిధి ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్న సభను సంగారెడ్డిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. సంగారెడ్డిలోని అంబేద్కర్ చౌక్ వద్ద సభ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు జగ్గారెడ్డి ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయించారు.ఈ ఏర్పాట్ల ద్వారా ఢిల్లీలో జరుగుతున్న సభను సంగారెడ్డి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు



ప్రత్యక్షంగా వీక్షించారు. రాహుల్ గాంధీ ప్రసంగాన్ని ఆసక్తిగా తిలకించారు.మరోవైపు, ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన సభకు నిర్మలా జగ్గారెడ్డితో పాటు సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఢిల్లీలో సభకు హాజరైన నాయకులతో పాటు సంగారెడ్డిలో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన పార్టీ శ్రేణులతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

బయ్యారం ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

■ ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సుల్లో చేరేం దుకు ఈ నెల 12 వరకు అవకాశం
■ బడి మధ్యలో మానేసిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
■ కోఆర్డినేటర్ ధనుంజయ

ప్రజావాణి నవంబర్ 01, బయ్యారం.. చదువుకోవాలనే ఆసక్తి ఉండి వివిధ కారణాలతో మధ్యలోనే బడి మానేసిన విద్యార్థులకు ఓపెన్ స్కూల్ మరో మంచి అవకాశాన్ని కల్పిస్తోంది. పదో తరగతి (ఓపెన్ టెన్త్), ఇంటర్మీడియట్ (ఓపెన్ ఇంటర్) కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 12వ తేదీ (12-11-2026) వరకు పొడిగించినట్లు బయ్యారం ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఎం. ధనుంజయ తెలిపారు.
చదువుకు దూరమైన వారు తమ విద్యాభ్యాసాన్ని తిరిగి కొనసాగించేందుకు ఓపెన్ స్కూల్ ఎంతగానో



ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు, ఇతర వ్యక్తిగత కారణాలతో చదువును మధ్యలో నిలిపివేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వయస్సు, విద్యార్హతలకు అనుగుణంగా అర్హత కలిగిన విద్యార్థులు ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు.
దరఖాస్తుకు అవసరమైన ధ్రువపత్రాలు
ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆధార్ కార్డు, చివరిగా చదివిన పాఠశాల నుంచి పొందిన ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ), విద్యార్హత మెమో, స్టడీ సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలను జతచేసి దరఖాస్తు సమర్పించాలని సూచించారు.
ఈ నెల 12 చివరి గడువు
ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కోర్సుల్లో చేరాలనుకునే ఆసక్తిగల విద్యార్థులు ఎలాంటి ఆలస్యం చేయకుండా నవంబర్ 12వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోఆర్డినేటర్ కోరారు. గడువు పొడిగింపును విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ విద్యా లక్ష్యాలను నెరవేర్చుకోవాలని అన్నారు.
మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:- ఎం. ధనుంజయ, కోఆర్డినేటర్: 9949407795
- జి. దస్తగిరి, అసిస్టెంట్ కోఆర్డినేటర్: 9550634184
- బి. రమేష్: 8106602041 మరిన్ని వివరాలు, ప్రవేశాల ప్రక్రియపై సందేహాల నివృత్తి కోసం పై నంబర్లను సంప్రదించాలని కోఆర్డినేటర్ ధనుంజయ తెలిపారు...

రాష్ట్ర స్థాయి మాక్ పార్లమెంట్ పోటీల్లో అక్కెనపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

● ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్న జీల రక్షిత

నంగునూరు నవంబరు 01: రాష్ట్ర స్థాయి మాక్ పార్లమెంట్ పోటీల్లో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని జీల రక్షిత ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు సాధించి పాఠశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో తన ప్రతిభను చాటుకొని అవార్డుకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్‌టీ), హైదరాబాద్ ఆధ్వర్యంలో అక్టోబర్ 30, 31 తేదీల్లో రెండు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర స్థాయి పాఠశాలల మాక్ పార్లమెంట్ పోటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఎంపికైన 66 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన, పార్లమెంటరీ విధానాలపై పట్టు, సభలో మాట్లాడే తీరు, సమస్యలను ప్రస్తావించే విధానం తదితర అంశాలను నిర్వాహకులు నిశితంగా పరిశీలించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన ఎనిమిది మంది విద్యార్థులను ఉత్తమ పార్లమెంటేరియన్లుగా ఎంపిక చేసి అవార్డులు అందజేశారు.



వారిలో అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని జీల రక్షిత చోటు దక్కించుకుంది. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకుంది.గైడ్ టీచర్ సీహెచ్. రజని మాట్లాడుతూ.. రక్షితలోని ప్రతిభను గుర్తించి రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం చేశామని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం, సభా మర్యాదలను పాటించడం, పార్లమెంటరీ విధానాలను అర్థం చేసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. రక్షిత తన ప్రతిభ, కృషితో ఈ విజయాన్ని సాధించడం ఆనందంగా ఉందన్నారు.పాఠశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎస్. శ్రీనివాస్ రక్షితను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సాంఘిక శాస్త్ర అధ్యాపకులు ఎ. శ్రీనివాస్, ఎస్. రవీందర్ రెడ్డి, ఎం. శ్రీనివాస్‌తో పాటు సీనియర్



అధ్యాపకులు నర్సయ్య, సుధాకర్, పరశురాములు, స్వాతి, మాధవి, రవీందర్ తదితరులు రక్షితకు శుభాకాంక్షలు తెలిపారు. తోటి విద్యార్థులు సైతం ఆమె విజయాన్ని ప్రశంసించారు.రాష్ట్ర స్థాయి వేదికపై అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని జీల రక్షిత సాధించిన ఈ గుర్తింపు పాఠశాల విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఇలాంటి విద్యా, ప్రతిభా పోటీల్లో పాల్గొనేందుకు ప్రోత్సాహాన్నిస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

పేదల సొంతింటి కలకు ఇందిరమ్మ ఇళ్లతో సాకారం!

● కీతవారిగూడెం ఎస్సీ కాలనీలో ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం
● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో లబ్ధిదారుల్లో ఆనందం

కీతవారిగూడెం, నవంబర్ 1 ప్రజావాణి:పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల్లో కొత్త ఆశలు నింపుతోంది. ఈ పథకంలో భాగంగా ఆదివారం కీతవారిగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎంపికైన లబ్ధిదారులు తమ నూతన గృహ నిర్మాణాలకు ముగ్గులు పోసి పనులను ప్రారంభించారు.రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ, సహకారంతో గ్రామంలోని అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం



చేస్తున్నారు.ఏళ్ల తరబడి సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఊరటనిస్తోంది. సొంతింటి నిర్మాణం ప్రారంభం కావడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.
ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె. చాందుమియా, గ్రామ వార్డు సభ్యులు బండారు సైదులు, ఎస్.కె. సఫియా మీరా, బండారు అంజయ్య తదితరులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమ సొంతింటి కల నెరవేరుతున్నందుకు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం..

- గులాబీమయమైన ఆర్మూర్
- భారీ బైక్ ర్యాలీతో తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- కేటీఆర్ రాకతో కార్యకర్తల్లో నూతనోత్సాహం
- స్వాగత కార్యక్రమం విజయవంతం

కావడంపై జీవన్ రెడ్డి హర్షం





ఆర్మూర్ టౌన్,నవంబర్ 01(మన సమగ్ర ప్రజావాణి):
ఆదిలాబాద్‌లో నిర్వహించిన రైతు గర్జన సభకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మార్గమధ్యంలో ఆర్మూర్ పట్టణంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కేటీఆర్‌కు అపూర్వ స్వాగతం అందించారు.
ఆర్మూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలతో పాటు పట్టణం నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు జీవన్ రెడ్డి నాయకత్వంలో ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్దకు చేరుకున్నాయి. కొద్దిసేపటికే కేటీఆర్ వాహనశ్రేణి అక్కడికి చేరుకోవడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ‘కేటీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి’, ‘వచ్చేది కేసీఆర్ రాజ్యమే’ అంటూ నినాదాలతో పరిసర ప్రాంతాలను హోరెత్తించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు కేటీఆర్‌కు గజమాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ముందుభాగంలో కేటీఆర్ వాహనశ్రేణి కదలగా, పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై పార్టీ కార్యకర్తలు అనుసరించారు. ఈ ర్యాలీగా కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. అక్కడ భోజనం చేసిన అనంతరం ఆదిలాబాద్‌లో జరిగే రైతు గర్జన సభలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

గులాబీమయమైన ఆర్మూర్.. శ్రేణుల్లో నూతనోత్సాహం
కేటీఆర్‌కు స్వాగతం పలికే సందర్భంగా ఆర్మూర్ పట్టణమంతా గులాబీ రంగు జెండాలు, ఫ్లెక్సీలతో సందడిగా మారింది. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు గులాబీ జెండాలతో అలంకరించడంతో ఎటుచూసినా పార్టీ వాతావరణం కనిపించింది. కేటీఆర్ కొద్దిసేపు ఆర్మూర్‌లో బస చేయడం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.
తన నాయకత్వంలో కేటీఆర్‌కు స్వాగత కార్యక్రమం విజయవంతం కావడంపై మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీ శ్రేణులు చూపిన ఐక్యత, ఉత్సాహం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

నేడు మోతె మండలానికి ఎమ్మెల్యే రాక

- మూడు గ్రామాల్లో పరామర్శలు..
- విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే



ప్రజావాణి మోతె, నవంబర్ 01:- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సోమవారం మోతె మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు రాయికుంట తండాలో భూక్య బిచ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు. 11:30 గంటలకు రాందాస్ తండాలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూక్య దస్రు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు రాంపురం తండాలో అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొర్ర రాములు నాయక్‌ను పరామర్శిస్తారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి కోరారు.

మాజీ వార్డు సభ్యురాలి మృతి.. జక్క అశోక్ నివాళి





చెన్నారావుపేట నవంబర్ 01 ప్రజావాణిమండలంలోని జల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు జరుపుల బుల్లి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న చెన్నారావుపేట మాజీ ఎంపీపీ జక్క అశోక్ యాదవ్ మృతురాలి నివాసానికి చేరుకుని, ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తన మిత్రుడు, మృతురాలి కుమారుడైన జరుపుల స్వామి (విజయ్) కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెరుగు బాబు, వార్డు సభ్యులు అంబాల బిక్షపతి, రఘుపతి, కొర్ర మోహన్, కొర్ర శ్రీను, గంధం బాలరాజు, అంబాల ప్రవీణ్, జరుపుల సక్రు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిల సాధనకు నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలి!

- ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు

ఏకతాటిపైకి రావాలి
- ఉద్యమాన్ని నీరుగార్చే సంఘాలకు

దూరంగా ఉండాలి
- పెన్షనర్ రవీందర్ రెడ్డి పిలుపు



చిన్నంబావి, ప్రజావాణి: నవంబర్ 1 రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, నాలుగో తరగతి సిబ్బంది తమ దీర్ఘకాలిక పెండింగ్ బకాయిలు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె, ధర్నాలకు సిద్ధం కావాలని పెన్షనర్ రవీందర్ రెడ్డిపిలుపునిచ్చారు. ఆదివారం చిన్నంబావి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నిసార్లు నిరసనలు తెలిపినా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు.పెండింగ్ బకాయిలు, చిరకాల కోరికల సాధన కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు వివిధ రూపాల్లోఆందోళనలు చేస్తున్నా ఆశించిన ఫలితం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు 50 రోజులకు పైగా నిరవధిక సమ్మె చేపట్టినప్పుడు ప్రభుత్వం దిగివచ్చి డిమాండ్ల పరిష్కారానికి అంగీకరించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కూడా అలాంటి ఐక్య ఉద్యమం ద్వారానే సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల నాయకులు పరస్పర విభేదాలను పక్కనపెట్టి ఏకతాటిపైకి రావాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే తాత్కాలిక హామీలు, తాయిలాలకు ఆశపడి ఉద్యమాన్ని నీరుగార్చే అవకాశవాద సంఘాలకు దూరంగా ఉండాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చిత్తశుద్ధితో పోరాడే సంఘాలతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
సమస్యల పరిష్కారానికి ఇదే సరైన సమయం
రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు ఇప్పుడే గట్టి నిర్ణయం తీసుకోవాలని రవీందర్ రెడ్డి అన్నారు.
ఎన్నికల సమయం సమీపించిన తర్వాత పరిస్థితులు మారే అవకాశం ఉందని, ప్రస్తుతం ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంఘాల నాయకులందరూ సమిష్టి నిర్ణయంతో నిరవధిక సమ్మెకు కార్యాచరణ రూపొందించి, డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు వెనుకడుగు వేయకుండా పోరాడాలని పిలుపునిచ్చారు. ఐక్య ఉద్యమంతోనే పెండింగ్ బకాయిలు, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంసాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

విధి నిర్వహణలో ప్రతిభ.. సీఐకి అప్రిసియేషన్ రివార్డు!

- పెద్ద మారూర్ వాసి చక్కెరవెంకటేశ్వర్లుకు సీపీ చేతుల మీదుగా పురస్కారం



చిన్నంబావి: ప్రజావాణి నవంబర్ 1విధి నిర్వహణలో ప్రతిభాపాటవాలు కనబరిచి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్న చిన్నంబావిమండలం పెద్ద మారూర్ గ్రామానికి చెందిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చక్కెరవెంకటేశ్వర్లుకు పోలీస్ శాఖలో అప్రిసియేషన్ రివార్డు లభించింది. హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖలో విధులునిర్వహిస్తున్న ఆయన అంకితభావం, నిజాయితీ, నిబద్ధత, సమర్థతను గుర్తించిన ఉన్నతాధికారులు ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. సీపీ మేడమ్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.
గ్రామానికి గర్వకారణం
పోలీస్ శాఖలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రతిభకు గుర్తింపుగా పురస్కారం అందుకోవడం పట్ల పెద్ద మారూర్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి చెందిన చక్కెర వెంకటేశ్వర్లు హైదరాబాద్ నగర పోలీస్ శాఖలో గుర్తింపు పొందడం గ్రామానికే గర్వకారణమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఇదే స్ఫూర్తినికొనసాగిస్తూ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని, ప్రజలకుఅంకితభావంతో సేవలందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రామస్థులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీఐ చక్కెరవెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు.

భజన పోటీల్లో పెంచికలపాడు బృందం హవా!

- జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం..

రూ.15 వేల నగదు బహుమతి కైవసం
- వికాస తరంగిణి ఆధ్వర్యంలో 15 బృందాల

పోటాపోటీ ప్రదర్శన
- 70 ఏళ్లు పైబడిన నలుగురు వృద్ధ

దంపతులకు ఘన సన్మానం



చిన్నంబావి ప్రజావాణి: నవంబర్ 1 భక్తి గీతాలతో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లిన జిల్లా స్థాయి భజన పోటీల్లోపెంచికలపాడు బృందం సత్తా చాటింది. త్రిదండి చిన్నజీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాన్ని పురస్కరించుకొని వికాస తరంగిణి ఆధ్వర్యంలో వనపర్తిలోని దాశలక్ష్మి ఫంక్షన్ హాల్‌లోనిర్వహించిన భజన పోటీల్లో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. జిల్లా వ్యాప్తంగా 15 భజన బృందాలు పాల్గొని తమ ప్రతిభను చాటగా, మధ్యాహ్నం ప్రారంభమైన పోటీలు రాత్రి 10.30 గంటల వరకు ఉత్సాహంగా కొనసాగాయి.
పెంచికలపాడుకు రూ.15 వేలు.. రాయనిపల్లికి రూ.10 వేలు
భక్తి గీతాల ఆలాపనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న పెంచికలపాడు బృందం ప్రథమ స్థానంలో నిలిచి రూ.15 వేల నగదు బహుమతిని అందుకుంది. రాయనిపల్లి బృందం ద్వితీయ స్థానంలో నిలిచి రూ.10 వేలు, మందాపురం బృందం తృతీయ స్థానాన్ని సాధించి రూ.5 వేల నగదు బహుమతిని దక్కించుకున్నాయి. ఇతర బృందాలకు ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.
వృద్ధ దంపతులకు ఘన సన్మానం
కార్యక్రమంలో భాగంగా వెంకటేశ్వరస్వామి ఆలయంలో 70 ఏళ్లు పైబడిన నలుగురు వృద్ధ దంపతులను చిన్నజీయర్ స్వామివారి శిష్యులైన శ్రీశ్రీశ్రీ వీరభద్రస్వామి ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. వయోవృద్ధులను గౌరవించడం, వారి అనుభవాలను భావితరాలకు అందించడం భారతీయ సంప్రదాయంలో అంతర్భాగమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
భక్తి సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యం
భజనసంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడం, యువతలో భక్తిభావాన్ని పెంపొందించడం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరించడమే లక్ష్యంగా జిల్లా స్థాయి పోటీలను నిర్వహించినట్లు వికాస తరంగిణి ప్రతినిధులు తెలిపారు. భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది.
ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రతినిధులు శ్రీనివాస్, గంగాధర్, బద్రీనాథ్,వెంకటరాముడు, నాగేష్, మాధవరెడ్డి, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న

- నారాయణఖేడ్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాపు మల్ శెట్టి



ప్రజా వాణి న్యూస్ నవంబర్ 01 సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ డివిజన్-కింగ్స్ ప్యాలెస్ కరాస్ గుత్తి రోడ్ నారాయణఖేడ్‌మనూర్ మండలం దవ్వూర్ గ్రామానికి చెందిన మల్కనోల శ్రీమతి లక్ష్మి- కాశీనాథ్ గా× పుత్రిక తనశ్వి మరియు పుత్రుడు నిశాంత్ నూతన వస్త్రధారణ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాపు మల్ శెట్టి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు వారితోపాటు తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలయ్య, సంతోష్ రావు పాటిల్, మారుతి ఆర్టిసి, మల్ గొండ, లక్ష్మణ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.ం

తెలంగాణ అంబేద్కర్ సంఘం పోచారం డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



ఘట్‌కేసర్, నవంబర్ 1 (ప్రజావాణి):తెలంగాణ అంబేద్కర్ సంఘం పోచారం డివిజన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏనుతుల నాగేష్, ప్రధాన కార్యదర్శి ముత్యాల జంగయ్య, కోశాధికారి మోటుపల్లి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మీసాల శ్రీరాములు, కిన్నెర రవీందర్ హాజరై నూతన కమిటీని ప్రకటించారు.
నూతన కమిటీ అధ్యక్షుడిగా మోటుపల్లి ప్రదీప్, అధికార ప్రతినిధిగా గ్యార గోవర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుండె అర్జున్, ప్రధాన కార్యదర్శిగా మంద కృష్ణ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చిన్న పోసి కుమార్, కిన్నెర కమలాకర్, పూలగోని మహేష్ గౌడ్, సహాయ కార్యదర్శిగా బొడ్డు సత్యనారాయణ, ప్రచార కార్యదర్శులుగా మీసాల శ్రీరాములు, ఎర్రబెల్లి భాస్కర్ తదితరులను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనా విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం కమిటీలను ఏర్పాటు చేయాలని, దళితులంతా ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ మేకల నర్సింగరావు, ఎన్ఎఫ్‌సీ నగర్ మాజీ సర్పంచ్ స్టీవెన్, చౌదరిగూడ మాజీ వార్డు సభ్యులు మంద స్వామిదాస్, మాటూరి రవీందర్, దయ్యాల ఆంజనేయులు, మంద విజయ్ కుమార్, నాగులపల్లి శ్రీనివాస్, పంగా అయోధ్య, చుంచు నవీన్, ఎనుతూల నరేందర్, కిన్నెర ప్రవీణ్, సుధాకర్, శ్యామ్, భిక్షపతి, మధు తదితరులు పాల్గొన్నారు. సుమారు పది గ్రామాల నుంచి 60 మంది హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. జై భీమ్ నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం



చెన్నారావుపేట నవంబర్ 01 ప్రజావాణి చెన్నారావుపేట కేంద్రంలో బిజెపి ఎమ్మెల్సీ కన్వీనర్ సంగెం శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ ఓటు హక్కును ఆయుధంగా మలుచుకుని సమస్యల పరిష్కారం కోసం ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. హామీలను అమలు పరచడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఎదిరించడం కోసం ఇది మంచి అవకాశం పట్టభద్రుల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కోసం భారతీయ జనతా పార్టీ బలపరిచే అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు దామెరుప్పుల శేఖర్, నాయకులు దుంకదువ్వ రంజిత్, కీసర సాంబరాజు, మురహరి విజయ్, చంద్రమౌళి, వీరేంద్రనాథ్, మేడి వంశీ, లక్ష్మీనారాయణ, మేడి సంతోష్, మరాటి ఉప్పలయ్య, శ్రవణ్, మహేందర్, నరేష్, రాకేష్, నవీన్, నారాయణ, శ్రీను, మెరుగు కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ ధ్వంసం.. తాగునీటి సరఫరా బంద్



మంథని నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 1, ప్రజావాణి:మంథని మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు గౌతమీనగర్ (గంగాపురి)లో రెడీమేడ్ గార్మెంట్స్ కంపెనీ నిర్మాణ పనుల్లో భాగంగా పైపులైన్ ధ్వంసం కావడంతో ఎస్సీ వాడ, గుంటూరు గుడిసెల ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. పైపులైన్ మరమ్మతులు చేపడుతున్నామని, ఆదివారం సాయంత్రం, సోమవారం నీటి సరఫరా ఉండదని పంపు డ్రైవర్ స్వామి స్థానికులకు తెలిపినట్లు సమాచారం. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదానం

- భక్తిశ్రద్ధలతో పూజలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



నారాయణపురం--పాలెఅన్నవరం నవంబర్ 01ప్రజావాణి): నారాయణపురం, పాలెఅన్నవరం గ్రామాల్లో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పెదనాగు బండ వద్ద అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, అయ్యప్ప మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కోలూరు మహాలక్ష్మి గురూజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ప్రసాదంగా అన్నదానాన్ని స్వీకరించారు.గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అయ్యప్ప స్వాములు, గ్రామ ప్రజలు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భక్తి, సేవాభావంతో నిర్వహించిన ఈ మహా అన్నదాన కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

దీపావళి టపాసుల విక్రయ దుకాణాలు ఏర్పాటు చేసే వ్యక్తులు తప్పనిసరిగా జీఎస్టీ లైసెన్స్ కలిగి ఉండాలి



- ఎస్ ఐ జి అమూల్య

టేకుమట్ల/నవంబర్ 01:టేకుమట్ల మండలం లోని వివిధ గ్రామం లో దీపావళి టపాసుల విక్రయ దుకాణాలు (క్రాకర్స్ స్టాల్స్) ఏర్పాటు చేసే వ్యక్తులు తప్పనిసరిగా జీఎస్టీ లైసెన్స్ కలిగి ఉండాలి.అలాగే, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని పోలీస్ శాఖ మరియు అగ్నిమాపక శాఖ నుంచి అవసరమైన అనుమతులు పొందాలి.నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మంథని కి స్వామీజీలను తీసుకువస్తే ఒరిగేది ఏంటి



మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. ఈరోజు మంథని కి స్వామీజీ రావడశే వల్ల ఒరిగేదేమీ లేదని రావడానికి పోవడానికి అయ్యే ఖర్చు అనవసరం ఖర్చు అని మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను అన్నారు ప్రజా అభివృద్ధిపై ఆలోచన చేస్తే ప్రజలు చైతన్యవంతులు అవుతారని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే ఏంటని ని అన్నారు మంథని కి స్వామీజీలను తీసుకువచ్చు డు కాదు మంత్రి శ్రీధర్ బాబు మంథని కి నాలుగు కంపెనీలు తీసుకురండి 20 వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించండి అప్పుడు మంథని ప్రాంత అభివృద్ధికి స్వాగతం పలికిన వారు అవుతారు కానీ స్వామీజీలను తీసుకువస్తే ఇక్కడ ప్రజలకు జరిగేది ఏమి లేదు అని వివరిస్తూ స్వామీజీ రాకపోకలకు అయ్యే ఖర్చు పేద విద్యార్థుల పైన ఖర్చు చేస్తే బాగుండు ప్రజాధనాన్ని అడ్డగోలుగా వృధా చేస్తున్నారు అని మంత్రి శ్రీధర్ బాబు ను సూటిగా ప్రశ్నించారు

బిజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా దేశెట్టి సునీల్



టేకుమట్ల/నవంబర్ 01: టేకుమట్ల మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన దేశెట్టి సునీల్ ను బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఉడత నాగరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియమకానికి సహకరించిన భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి. బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశీధర్ రెడ్డి , మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ సునీల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

మంచాల మండల బీఆర్ఎస్ నాయకులతో మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమీక్ష.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలి!



ప్రజావాణి ప్రతినిధి ఇబ్రహీంపట్నం రానున్న మహబూబ్‌నగర్ – రంగారెడ్డి – హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంచాల మండల పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.జిల్లాలోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థికి భారీ మెజారిటీ వచ్చేలా ప్రతి పట్టభద్రుడిని కలిసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బీఆర్ఎస్ పాలన ప్రాధాన్యతను వివరించాలని సూచించారు.సమీక్షా సమావేశం కొనసాగుతున్న సమయంలో కిషన్ రెడ్డి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ ద్వారా సంప్రదించగా నాయకులతో మాట్లాడి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమష్టిగా కృషి చేసి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇదే స్ఫూర్తితో పనిచేస్తే రానున్న ఎన్నికల్లో ఇబ్రహీంపట్నంలో మళ్లీ గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

శ్రీరాంనగర్ కాలనీలో కొండచిలువల సంచారం...

- కాలనీ వాసులు తస్మాత్ జాగ్రత్త..?
- ప్రజా ప్రతినిధుల గడప లోనే నీటి ఏరులు..?
- శ్రీరాంనగర్ 8వ వార్డులో పట్టించుకునే నాథుడే కరువు..?
- మున్సిపల్ అధికారులు ఏమి చేస్తున్నట్లు..ప్రజా ప్రతినిధులు ఎక్కడున్నట్లు..?





యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 01

తెలంగాణ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధి గాంచుతున్న యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువుదీరి ఉన్న యాదగిరిగుట్ట పట్టణ శ్రీరాంనగర్ కాలనీ 8వ వార్డులో ఇటీవల పలు చోట్ల విషపూరితమైన (కొండచిలువలు) పాములు సంచరిస్తూ ఎక్కువగా కని పిస్తున్నాయి. కావున కాలనీవాసులు రాత్రి వేళలో అప్రమత్తంగా ఉండాలి..చిన్నపిల్లలను ఒంటరిగా బయటకు పంపించరాదు..పిల్లల పట్ల తల్లిదండ్రులు కాలనీ వాసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి..ఎప్పుడైనా ఎక్కడైనా కొండచిలువలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు స్థానిక అధికారులకు వెంటనే సమాచారం అందించాలి. పాముల సంగతి అలా ఉంటే శ్రీరాం నగర్ కాలనీ వాసుల పలు సమస్యలు పరిష్కారానికి నోచు కోవడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతి నిధుల ఇంటి ఆవరణలోనే మంచి నీరు ఏరులై పారు తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా , ప్రజా ప్రతినిధులకు విన్నవించు కున్నా స్పందన లేదని స్థానికులు ఆరో పిస్తున్నారు. ప్రజల సమస్యలు వినాల్సిన వారే మౌనంగా ఉంటే తమ గోడు ఎవరికి చెప్పు కోవాలని ప్రశ్నిస్తున్నారు.

చిన్నపాటి సమస్యను సైతం పరిష్కరించలేని పరిస్థితి ఎందుకు..? ప్రజల ఇబ్బందులు అధికారులకు కనిపించడం లేదా..? ప్రజా ప్రతినిధుల బాధ్యత ఇదేనా..? ఓట్ల సమయం లో ఇంటింటికీ వచ్చే నాయకులు..ప్రజా సమస్యలు వచ్చినప్పుడు మాత్రం కనిపించరా..?

ఇప్పటికైనా సంబంధిత అధికారులు , ప్రజాప్రతి నిధులు స్పందించి శ్రీరాం నగర్ కాలనీ 8వ వార్డులో నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని స్థాని కులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడం బాధ్యత కాదా..? అధికారులు స్పందించారా..? లేక ప్రజలు మరోసారి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందేనా..?

ప్రజా ప్రతినిధుల ఇంటి వద్దే నీటి ఏరులు..ప్రజల సమస్యలు మాత్రం గాలికి వదిలేస్తారా..? లేదా వేచి చూద్దాం.

ఆత్మీయతకు చిరునామా.. రవీందర్ రెడ్డి!

- ఘనంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడి ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు
- హాజరైన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి
- జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ఉపాధ్యాయులు, అభిమానులు



చెన్నారావుపేట నవంబర్ 01 ప్రజావాణి

ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, సంఘటిత శక్తికి ప్రతీకగా నిలిచిన పీఆర్టీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చెన్నారావుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఈదునూరి రవీందర్ రెడ్డికి ఉపాధ్యాయ లోకం ఆత్మీయ వీడ్కోలు పలికింది. ఆయన ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ సందర్భంగా ఆదివారం నర్సంపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభ అభిమానులు, సహచర ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తన రాజకీయ ప్రస్థానంలో, ముఖ్యంగా ఎమ్మెల్సీగా విజయం సాధించడంలో ఈదునూరి రవీందర్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రవీందర్ రెడ్డి సహకారం లేకపోతే తన గెలుపు సాధ్యమయ్యేది కాదని పేర్కొన్నారు. పీఆర్టీయూ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను తన తోబుట్టువులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తూ అందరితో ఆత్మీయ సంబంధాలు కొనసాగించిన వ్యక్తి అని కొనియాడారు.తనపై ఎన్నో విమర్శలు వచ్చిన సమయంలో వాటిని ఎదుర్కొంటూ, సంఘాన్ని బలోపేతం చేయడంలో రవీందర్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. తన విజయానికి తొలి అడుగుగా నిలిచి, గెలుపులో భాగస్వామ్యమైన ఆయన సేవలను ఎప్పటికీ మరువలేనని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో వరంగల్ జిల్లాలోని వివిధ మండలాల పీఆర్టీయూ అధ్యక్షులు, కార్యదర్శులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు తదితరులు పాల్గొని ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు.

జిల్లా మహిళా న్యాయ వాదుల కన్వీనింగ్ కమిటీ ఎన్నిక...

- కన్వీనర్ గా కలకుంట్ల జయ.
- కో- కన్వీనర్లుగా సంతోష వెన్నెల.



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 01

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) అను బంధంగా యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా న్యాయవాదుల కన్వీనింగ్ కమిటీని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. జిల్లా



కమిటీ కన్వీనర్‌గా సీనియర్ మహిళా న్యాయవాది కలకుంట్ల జయ , కో- కన్వీనర్లుగా సంతోష , వెన్నెల లు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా కీమా సరసిజ , రేణుక , సౌమ్య , నాగారం సరిత , వసంత రాణి , భాగ్యశ్రీ , సుమన , కీర్తి , కొండ మదుగు నాగమణి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా



అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్ లు నూతనంగా ఎన్నికైన మహిళా న్యాయ వాదుల కమిటీ సభ్య లను శాలువాలతో ఘనంగా సత్కరించి , అభి నందనలు తెలిపారు. జిల్లాలోని కోర్టులలో మహిళా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. కోర్టు లలో మహిళా న్యాయ వాదులకు అవసరమైన మౌలిక సదుపాయాలు , ప్రత్యేక విశ్రాంతి గదులు , మరుగుదొడ్లు , భద్రతతో పాటు వృత్తిపరమైన సమాన అవకాశాల కల్పనకు నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు.

ఘనంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పుట్టినరోజు వేడుకలు

- పుట్టినరోజె ప్రజా ఉద్యమంలో పాల్గొన్న యువ ఎమ్మెల్యే !
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు



చిన్నశంకరపేట,నవంబర్01, మన ప్రజావాణి:యువ ఎమ్మెల్యే, మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పుట్టినరోజు వేడుకలను చిన్నశంకరంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రాజిరెడ్డి ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద భారీ కేక్ కట్ చేసి సంభరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ ఎమ్మెల్యేకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మాజీ సర్పంచ్ కొల్కూరి రాజిరెడ్డి



మండల మాజీ అధ్యక్షులు సాసత్యనారాయణ మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, శ్రీనివాస్, రమేష్ గౌడ్, యాదవరావు, గుడ్డు, రాజాసింగ్, గణేష్ నాయక్, సర్పంచులు పుల్లారావు,ప్రవీణ్ కుమార్, అశోక్ నాయక్,నవీన్ కుమార్ తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాపన్న స్ఫూర్తితో శ్రామిక రాజ్య స్థాపనకు కృషి చేద్దాం...

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రమణ
- మరుగున పడ్డ పాపన్న చరిత్రను వెలుగులోకి తెద్దాం..
- బీసీ కమి షన్ సభ్యురాలు బాలలక్ష్మి
- తాటి చెట్టుపై నుంచి పడ్డ గీత కార్మికులకు ఉచిత వైద్యం...
- డాక్టర్ శివ విజయ్ కుమార్ గౌడ్ హామీ
- బహుజన విప్లవ వీరుడు పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం..
- కేజీకేఎస్ నాయకుల పిలుపు
- దేవరుప్పుల మండలం రాంబోజిగూడెంలో డప్పు చప్పుళ్లు, కోలాటాల మధ్య ఘనంగా పాపన్న విగ్రహావిష్కరణ...







జనగామ జిల్లా ప్రతినిధి జె.ఉపేందర్, నవంబర్ 01 (ప్రజావాణి): బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో శ్రామిక రాజ్య స్థాపన కోసం కృషి చేయాలని, అదే పాపన్న ఆశయాల కొనసాగింపని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ అన్నారు.

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం, రాంబోజిగూడెం గ్రామంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ సభ ఘనంగా జరిగింది. గ్రామంలో మహిళలు, యువకులు, గీత కార్మికులు డప్పు చప్పుళ్లు, కోలాటాలతో ప్రదర్శన నిర్వహించారు.

అనంతరం పాపన్న విగ్రహాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి రమణ, బీసీ కమిషన్ మెంబర్ రంగు బాలలక్ష్మి, సుప్రజ హాస్పిటల్ ఎండీ డాక్టర్ శివ విజయ్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు.

దేవరుప్పుల మండల అధ్యక్షులు భాస్కర్, గుర్రం రామచంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం.వి రమణమాట్లాడుతూ

"సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను ముందుకు తీసుకుపోవడం కోసం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం గత 15 సంవత్సరాలుగా అనేక రూపాలలో కార్యక్రమాలు, పోరాటాలు చేసింది. ఈ పోరాటాల ఫలితమే గత ప్రభుత్వాలు పాపన్న జయంతులు, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేజీకేఎస్ నిర్వహించిన బస్సు యాత్ర ఫలితంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహాన్ని ఇటీవల ఆవిష్కరించింది. అలాగే పెండింగ్ లో ఉన్న గీత కార్మికుల ఎక్స్ గ్రేషియా 20 కోట్ల రూపాయలను విడుదల చేసింది" అని తెలిపారు.

"కల్లుగీత వృత్తి ఆధునీకరణ, వృత్తిలో ఉపాధి పెంపొందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. దానికి గీత కార్మికులు, గౌడులు రాజకీయాలకు అతీతంగా కల్లుగీత కార్మిక సంఘ ఉద్యమంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.

బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మి మాట్లాడుతూ పాపన్న విగ్రహావిష్కరణ చేసుకోవడం అంటే మరుగున పడ్డ చరిత్రను, పాపన్న వీరత్వాన్ని, పరిపాలన దక్షతను గుర్తు చేసుకోవడమే అన్నారు. పాపన్న స్ఫూర్తితో మనమందరం ఐక్యంగా ఉండి అన్ని వర్గాలను కలుపుకొని గ్రామాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వపరంగా పరిష్కారం అయ్యే విధంగా తన వంతుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి వారధిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.సుప్రజ హాస్పిటల్ ఎండీ డా. శివ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో పాపన్న చరిత్రను బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాలంతో ఉన్న చరిత్రకారులు మరుగున పెట్టారని, చరిత్రను అణచివేసే కుట్రలు చేశారని అన్నారు. కానీ శ్రామిక ప్రజలు, శ్రమజీవులు, పల్లె సుద్దులు, పగటివేషాలు, ఒగ్గు కళాకారులు, బుర్రకథల్లో పాపన్న చరిత్ర కీర్తించబడిందని గుర్తు చేశారు. నేటి శాస్త్ర సాంకేతిక అభివృద్ధి చెందిన తరుణంలో పాపన్న చరిత్రను మరింత ముందుకు తీసుకెళ్లి భవిష్యత్ తరాలకు విస్తృతంగా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వివరించారు. అలాగే తాను కేజీకేఎస్ మహాసభలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం తాటి చెట్టు మీది నుండి పడి గాయాలపాలై వైద్యం అందక ఇబ్బంది పడే గీత కార్మికులకు ఎంతటి ఖర్చైనా భరించి ఉచిత వైద్యం అందిస్తున్నానని, భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూడిద గోపి, వెంకట మల్లయ్య, హైకోర్టు న్యాయవాది రాంపల్లి శ్రీనివాస్, ఆర్టీఏ మెంబర్ చిలువేరు ఆబి గౌడ్, దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్, రాంబోజీగూడెం గ్రామ సర్పంచ్ ఫరీదుల ధనలక్ష్మి భాస్కర్, కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, కమ్మగాని నాగన్న, మాచర్ల రఘురాములు, బండపల్లి శంకరయ్య, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, మండల కార్యదర్శి ఉడుగుల ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు బసవగాని మహేందర్, బాల్నే ఉమాపతి, ఘనగాని రమేష్, యాదన్న, పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

చలో ఆదిలాబాద్ రైతు గర్జనకు తరలివెళ్లిన కోటగిరి బిఆర్ఎస్ శ్రేణులు.

- గాంధారి ఎక్స్ రోడ్ వద్ద కేటీఆర్ కు ఘన స్వాగతం.



కోటగిరి/ప్రజావాణి: -ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో ఆదివారం నిర్వహించిన రైతు గర్జన బహిరంగ సభకు నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం, కోటగిరి మండలానికి చెందిన బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు.కోటగిరి మండల మాజీ ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ సభకు హాజరయ్యారు.ఈ సందర్భంగా సభకు ప్రయాణిస్తున్న బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు గాంధారి ఎక్స్ రోడ్ వద్ద కోటగిరి మండల నాయకులు ఘన స్వాగతం పలికి,అనంతరం రైతు గర్జన సభకు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు సమీర్,వల్భాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,బస్వాపూర్ మాజీ ఎంపీటీసీ శివ,కోటగిరి వార్డు సభ్యులు అంబటి సౌజన్య గంగ ప్రసాద్ గౌడ్,కమ్మరి గగన్,సాజిదా బేగం నజీర్,మాజీ వార్డు సభ్యులు జలాల్, హాస్గుల గంగారం,నాయకులు తెల్ల చిన్న అరవింద్,కన్నం సాయిలు,బేగరీ మారుతి,హాస్గుల రవి,రాంపూర్ అనిల్, యాద్గాపూర్ హైమద్,సుద్దులం శ్రీనివాస్,బస్వాపూర్ ఫాజిల్,తదితరులు పాల్గొన్నారు.

వెలిదండలో అంగన్వాడీ భవన స్లాబ్ పనులకు శ్రీకారం

- కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన సర్పంచ్ చెన్నగాని సాంబయ్య
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నిర్మాణ పనులు



వెలిదండ, నవంబర్ 1(ప్రజావాణి) గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనుల్లో భాగంగా శుక్రవారం స్లాబ్ వేసే పనులను గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా సర్పంచ్ చెన్నగాని సాంబయ్య మాట్లాడుతూ.. గ్రామంలో అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం అందిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మాణం పూర్తయితే చిన్నారులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. చిన్నారుల విద్య, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో కీలకమని అన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జంగం కోటేశ్వరరావు, వార్డు సభ్యులు కామళ్ళ వెంకటి, దుగ్గి చైతన్య, తిరుపయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కామళ్ళ ధైర్యప్ప, తుల్లూరి లూకాస్, నాగరాజు, చింతమల్ల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్ర హాలకు చుట్టు కంచె ఏర్పాటు చేయాలి...

- సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ విజ్ఞప్తి.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 01

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మహనీయుల విగ్రహాలకు రక్షణ కంచె ఏర్పాటు చేసి సుందరీక రించాలని సామాజిక కార్య కర్త కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజు ఆయన మీడియాతో మాట్లాడారు. భువనగిరి జిల్లా కేంద్రం లోని మహనీయుల విగ్ర హాలకు రక్షణ కంచె ఏర్పాటు చేయాలని గత కొంత కాలంగా నాయ కులకు , ప్రభుత్వ అధి కారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ , మున్సిపల్ చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి , మున్సిపల్ కమీషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డిలు తక్షణమే స్పందించి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మహనీయుల విగ్రహాలకు చుట్టు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. విగ్రహాలను పాక్షికంగా ధ్వంసం చేసిన వారిపై



చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత మూడు రోజుల క్రితం స్వామి వివేకానంద విగ్రహ ప్రదేశాన్ని గుర్తు తెలియని దుండగులు పాక్షికంగా ధ్వంసం చేసా రని , సంఘటన జరిగి మూడు రోజులవుతున్నా ఇంతవరకు మున్సిపల్ అధికారులు కానీ , ప్రజా ప్రతినిధులు కానీ మహ నీయుల విగ్రహాన్ని సందర్శించక పోవడం విచారకరమన్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ , మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ , స్వామి వివేకా నంద విగ్రహాలకు మరియు అమరవీరుల సంస్మరణ స్థూపం వద్ద రక్షణ కంచె ఏర్పాటు చేసి సుందరీక రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహ నీయుల జయంతి , వర్ధంతి వేడుకల సందర్భం గా పూలమాలలు వేసి నివాళులు అర్పించడం , ఆ తర్వాత మహనీయుల విగ్రహాలను పట్టించుకోక పోవడం పరిపాటిగా మారిందన్నారు. నాయ కులకు , అధికారులకు భువనగిరి జిల్లా కేంద్రం అభివృద్ధి పై చిత్త శుద్ధి ఉంటే వెంటనే మహ నీయుల విగ్రహాలకు రక్షణ కంచె ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో సుందరీకరించాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.

స్వేరో ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

- డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సమ్మేళనం విజయవంతానికి సన్నాహాలు



వరంగల్: డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ ఆదేశాల మేరకు నిర్వహించనున్న స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో భాగంగా సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.సభ కన్వీనర్ మంద శ్యామ్ స్వేరో అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని తన చేతుల మీదుగా స్వేరో ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సమ్మేళనం నిర్వహణ, ఏర్పాట్లు, కార్యక్రమ విజయవంతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులు చర్చించారు. స్వేరో ఉద్యమ ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, సమాజంలో విద్య, చైతన్యం, సమానత్వం, సామాజిక మార్పు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ నియోజకవర్గ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, స్వేరోస్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం నిషేధ తీర్మానం చేసిన గ్రామ పంచాయతీ లకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు కల్పించాలి...

- ప్రజా పార్టీ రాష్ట్ర కార్య దర్శి పెంట రమేష్.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 01

యాదాద్రి భువనగిరి జిల్లా రాజా పేట మండలం సింగారం , బేగంపేట మద్యం నిషేధం అమలు చేయాలని గ్రామసభల్లో తీర్మానాలు చేసిన ఈ గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకం గా ప్రోత్సహించాలని ప్రజా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ డిమాండ్ చేశారు. ఆది వారం రోజు రాజాపేటలో ఏర్పాటుచేసిన విలేకరు లతో మాట్లాడుతూ మద్యం వినియోగం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా , సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని , కుటుంబ కలహాలు , ఆరోగ్య సమస్యలు , రోడ్డు ప్రమాదాలు వంటి పరి



ణామాలు చోటు చేసు కుంటున్నాయని , ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో యువత మద్యానికి దూరంగా ఉండేలా అవ గాహన కార్యక్రమాలు నిర్వహించాలని , మహి ళలు మరియు గ్రామ ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.మద్యం నిషేధానికి స్వచ్ఛందంగా ముందు కొచ్చి గ్రామసభల్లో తీర్మా నాలు చేసిన గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు , అభివృద్ధి పనుల్లో ప్రాధాన్యత , పారి శుద్ధ్యం , తాగునీరు , విద్య , మౌలిక సదుపాయాల కల్పనలో అదనపు ప్రోత్సాహకాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మద్యం రహిత గ్రామా లుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక విధానం రూపొందించాలని , గ్రామ స్థాయిలో ప్రజల భాగ స్వామ్యంతో మద్యపాన నియంత్రణ చర్యలు చే పట్టాలని పెంట రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సీనియర్ జర్నలిస్టు అనారోగ్యంతో మృతి జర్నలిస్ట్ వర్గాల్లో విషాదం



మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. మంథని పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పెండ్యాల రాము అనారోగ్యంతో మృతి చెందాడు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు ఆయన మృతిపట్ల జర్నలిస్ట్ వర్గాలు స్థానిక ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు జర్నలిజం రంగంలో సీనియర్ పాత్రికేయుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన మృతి తీరని లోటు అని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

రాఘవపూర్--గిద్దముత్తారం గ్రామాల కు జమ్మికుంట ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభోత్సవం

- ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



టేకుమట్ల/నవంబర్ 01 :టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామ సర్పంచ్ అంబాల కిరణ్ కుమార్ రాఘవపూర్--గిద్దముత్తారం గ్రామ ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు రాఘవపూర్, గిద్దముత్తారం గ్రామాల ప్రజల రవాణా సౌకర్యం కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హుజూరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఆదేశించి, గిద్ద ముత్తారం--జమ్మికుంట ఆర్టీసీ బస్సు సర్వీసును కేటాయించేలా చర్యలు తీసుకున్నారు.ఎమ్మెల్యే చొరవతో ఆర్టీసీ బస్సు సర్వీసును జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీ దొంతుల శ్రీనివాస్ , గిద్ద ముత్తారం గ్రామ సర్పంచ్ శ్రీమతి చంద్రకళ రవీందర్ గారు, రాఘవపూర్ గ్రామ సర్పంచ్ శ్రీ అంబాల కిరణ్ కుమార్ టేకుమట్ల మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కుర్రె మల్లయ్య గ్రామ ప్రజల సమక్షంలో జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ విజ్ఞప్తికి వెంటనే స్పందించి బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అలాగే చొరవ తీసుకున్న గిద్ద ముత్తారం గ్రామ సర్పంచ్ శ్రీమతి చంద్రకళ రవీందర్ మరియు రాఘవపూర్ గ్రామ సర్పంచ్ శ్రీ అంబాల కిరణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బెల్టు షాపులకు మద్యం ఇవ్వొద్దు.

- వైన్స్‌కు కోటగిరి జిపి నోటీసులు.



కోటగిరి/ప్రజావాణి:మండల కేంద్రం లోని బెల్టు షాపులకు మద్యం సరఫరాను వెంటనే నిలిపివేయాలని కోటగిరి వైన్స్ యజమాన్యానికి స్థానిక గ్రామపంచాయతీ ఆదివారం నోటీసులు ఇచ్చారు.బెల్టు షాపుల వల్ల ప్రజలు,మహిళలు ఇబ్బందులు వ డు తు న్నా ర ని . ని బం ధ నలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వారు వెల్లడించారు. ఈ నోటీసులు ఇచ్చిన వారిలో గ్రామ సర్పంచ్,మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్,గ్రామ కార్యదర్శి ఆర్.సందీప్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి సొంత మండలాన్నే కరువు మండలంగా ప్రకటించకపోవడం బాధాకరం

● ఎకరాకు రూ.20 వేల పరిహారం అందించాలి -- పీయూ విద్యార్థి నాయకుడు పవన్ కుమార్



చిన్నంబావి, ప్రజావాణి: నవంబర్ 1 చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయంఅందించాలని పాలమూరు యూనివర్సిటీ బీఆర్ఎస్ సీనియర్ విద్యార్థి నాయకుడు పవన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రి సొంత మండలమైన చిన్నంబావిని కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా మంత్రి విదేశీ పర్యటనల్లో ఉండటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే కరువు మండలంగా ప్రకటించి,నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.“ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు” అని పవన్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

కోదాడలో ఘనంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు అవగాహన కార్యక్రమం..



కోదాడ, నవంబర్ 1 (ప్రజావాణి ప్రతినిధి): వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కోదాడ పట్టణంలో ఓట్ల నమోదు అవగాహన కార్యక్రమం ముమ్మరంగా సాగింది. కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు, కోదాడ టౌన్ పార్టీ అధ్యక్షులు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని 2, 3, 4 మరియు 33వ వార్డులలో స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ తిరుగుతూ పట్టభద్రులకు ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరగా, పట్టభద్రుల నుండి విశేష స్పందన లభించింది.టౌన్ పార్టీ అధ్యక్షులు షేక్ నయీమ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో 2వ వార్డు ఇంచార్జ్ చందు, 3వ వార్డు ఇంచార్జ్ కృష్ణయ్య, 4వ వార్డు ఇంచార్జ్ శ్రీధర్, 33వ వార్డు ఇంచార్జ్ అబ్బుల నాయకత్వంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంపేట ఉపేందర్, 16వ వార్డు ఇంచార్జ్ షేక్ కరీముల్లా బాబా, 35వ వార్డు ఇంచార్జ్ బత్తుల ఉపేందర్, మరియు చలిగంటి వెంకట్, కందుల శ్రీకాంత్, పొదిల క్రాంతి, సైదులు, జానీ, సైదాబీ, సతీష్, గోరేమియా, షేక్ కాజా మీరా, లాజర్, నసీర్, చీమ శీను, మస్తాన్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢిల్లీలో ‘ఓట్ చోరీ’కి వ్యతిరేకంగా కాంగ్రెస్ సమరభేరి!

● ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి నిరసనలో పాల్గొన్న పెద్దవంగర మండల కాంగ్రెస్ నేతలు

● మండల అధ్యక్షులు రంగు మురళి గౌడ్



పెద్దవంగర, నవంబర్ 01 ప్రజావాణి:దేశ రాజధాని ఢిల్లీలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ లక్ష్యంగా నిర్వహించిన ‘ఓట్ చోరీ’ వ్యతిరేక మహా ధర్నా కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ముసుకు మహేందర్, బీసు హరికృష్ణ,ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి పాల్గొని నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి ఓటు విలువను కాపాడాల్సిన అవసరం ఉందనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు భాగస్వాములయ్యారు.

తెర్పోల్ ఎదురుగూడెంలో కమాన్ నిర్మాణ పనులు ప్రారంభం

● గ్రామ అభివృద్ధిలో మరో ముందడుగు





మన ప్రజావాణి । నవంబర్ 01 తెర్పోల్ ఎదురుగూడెం। జిల్లా ప్రతినిధి తెర్పోల్ ఎదురుగూడెం గ్రామంలో ఈరోజు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కమాన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేలా కమాన్ నిర్మాణ పనులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్, ఉపసర్పంచ్ బేగరి మల్లేశం పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

మాధ్వార్ గ్రామంలో ఘనంగా వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు



మక్తల్ నియోజకవర్గం నవంబర్ 2 ప్రజావాణి): నారాయణపేట జిల్లా మక్తల్ మండలం,మాధ్వార్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన సందర్భంగా యువకులు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం మాట్లాడతు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యా వంతుడిగా ఉండి రాబోయే రోజుల్లో మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో మాధ్వార్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి బాలు ఉపాధ్యక్షులు వడ్ల నరసింహ, సక్రె మ్మోల శంకరప్ప,బాట రాజు, పిడ్డేమోల మల్లేష్, కురువ వెంకటరమణ, బుద బోయి శాంతప్ప, కావలి అంజప్ప, ఏ వెంకటయ్య, లింగంపల్లి వెంకటేష్, బుడబోయి సురేష్, తమ్మలి చెన్న బస్సప్ప, బొంబాయి మల్లేష్, సాకలి వెంకటప్ప, తదితరులు పాల్గొన్నారు

పామేన.గేటు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

● క్షతగాత్రులను ఆసుపత్రికి 108 అంబులెన్స్ సిబ్బంది తరలింపు.

● గతంలో కూడా ఇదే బ్రిడ్జి వద్ద ప్రమాదంలో ఒకరి మృతి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో నవంబర్ 1. ప్రజావాణి. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామేనా గేటు వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంతో ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి అవతలి రోడ్డుపై బోల్తా పడింది. ఈ సమయంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు ఉండగా ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలైనట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి గురైన వారు రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామానికి చెందిన రాజు కుమార్ గౌడ్. మురళి గౌడ్. ఒగ్గు వెంకటయ్య. కాల్ రా శివకుమార్ గా గుర్తించారు. సంఘటన జరిగిన ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు దీంతో క్షతగాత్రులను మొదట మొయినాబాదులోని భాస్కర ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రాథమిక వైద్యం అందించిన తర్వాత మెరుగైన వైద్యం కోసం నగరంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించినట్లు విశ్వానీయ సమాచారం ఈ ప్రమాదానికి కారు అతివేగంగా ప్రయాణించడం ఒక కారణమైతే రోడ్డుపై వర్షం నీరు వెళ్లేందుకు నిర్మించిన చిన్న బ్రిడ్జిపై రోడ్డు బాగు లేకపోవడంతో ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా గత సంవత్సరంలో కూడా ఒక సంఘటన జరిగి పోతుగల్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మృతి చెందడం జరిగిందని పోతుగల్ గ్రామస్తులు పేర్కొన్నారు ఇలా ప్రమాదాలు జరుగుతుంటే అధికారుల్లో చలనం.లేదా అని పోతుగల్ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు వెంటనే మరమ్మత్తులు చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముమ్మరమైన చర్యలు తీసుకోవాలని పోతుగల్ గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది

25 ఏళ్ల తర్వాత కలిసిన చిన్ననాటి స్నేహితులు: రాధ కుమార్తె వివాహంలో సందడి..



కోదాడ,నవంబర్ 1(ప్రజావాణి ప్రతినిధి):కోదాడ మండల పరిధిలో గుడిబండ గ్రామ పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత చిన్ననాటి పాఠశాల మిత్రులందరూ ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మారగని రాధ (పైనంపల్లి గ్రామం) కుమార్తె పూజిత వివాహ వేడుక ఇందుకు వేదికైంది. ఖమ్మం పల్లెగూడెంలోని సీఎంఆర్ కళ్యాణ మండపంలో ఈ వివాహం అత్యంత వైభవంగా జరిగింది.
ఈ వివాహ వేడుకకు 2004 వ సంవత్సరం పదో తరగతికి చెందినవారితో పాటు, 25 ఏళ్ల క్రితం నాటి 7వ తరగతి, 10వ తరగతి సహచర విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఒకప్పుడు ఒకే తరగతి గదిలో కలిసి చదువుకుని, కాలక్రమేణా వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడిన మిత్రులంతా ఇన్నాళ్ల తర్వాత మళ్లీ కలుసుకోవడం పట్ల తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు. స్నేహితులంతా కలిసి వధువు పూజితకు ప్రత్యేకంగా ‘చెవి కమ్మలు’ బహుకరించి తమ ఆత్మీయతను చాటుకున్నారు.
ఈ సందర్భంగా ప్రవళిక, పార్వతి, ధనలక్ష్మి, వీరలక్ష్మి, కోటమ్మ, ఇసాక్, చంద్రశేఖర్, చియ్య శ్రీను, గఫూర్,వీరేంద్ర బాబు, రవి మాట్లాడుతూ... ఎన్నాళ్లో వేచి చూసిన స్నేహితుల కలయిక రాధ కుమార్తె పెళ్లి రూపంలో సాధ్యమవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇన్నాళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడం, పాత ముచ్చట్లు పంచుకోవడం మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో పైన పేర్కొన్న మిత్రులతో పాటు విలేఖరి పులి నాగరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

రోడ్లపై వరి ధాన్యం ఆరబోతతో మళ్లీ ప్రమాదాల భయం

● జిల్లాలో రోడ్లపైనే వరి ధాన్యం ఆరబోస్తుండటంతో ప్రమాదాల భయంరంగమ్మపల్లె వద్ద కారు-బైక్ ఢీకొని ప్రమాదం స్పందించాలని వాహనదారుల విజ్ఞప్తి



జమ్మికుంట నవంబర్ 1 (ప్రజావాణి)కరీంనగర్ జిల్లా జమ్మికుంట, ఇల్లంతకుంట వీణవంక మండలాల్లో రైతులకు మళ్లీ ధాన్యం కష్టాలు మొదలయ్యాయి. మరింతో మంది మృతి చెందుతారో ఎన్ని కుటుంబాలు రోడ్డు మీద పడతాయో మృతి చెందిన బంధువుల ఆవేదన. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వీణవంక మండలం ఇల్లంతకుంట మండలంలో రైతులు పంట చేతికొచ్చి వరి కోతలు ప్రారంభమైన వేళ. తమ కష్టాన్ని ధాన్యంగా మార్చుకున్న రైతులకు ఆ ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేసుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో వరి కోతలు పూర్తయిన తర్వాత ధాన్యాన్ని పొలాల దగ్గర్నే కల్లాలు చేసుకుని ఆరబెట్టేలి రైతులు ఇంట్లో పెట్టుకోవాలి లేక, కొనుగోలు కేంద్రాల్లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ పోసుకోవాలి రైతులు రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబోసి, రోజుల తరబడి పరిస్థితి వాహనదారులకు కుటుంబాలు తీవ్రఇబ్బందులు వ్యవసాయ వార్తలు సంగీత కార్యక్రమాలు వార్తలు చదవండి చూడు ఛానెల్స్ చూడండి ఎదుర్కొంటున్నాయి.ఇప్పుడు మళ్లీ వరి కోతలు ప్రారంభం కావడంతో అదే పరిస్థితి పునరావృతం మవుతుంది భయంతో వాహనదారులు రైతులు వన్ సైడు వల్ల వచ్చి పోయేటి బైకులు వాహనాలు రోజు 24 గంటలు హైవే మీద తిరుగుతాయని ఇంట్లో నుండి బయటికి వెళ్లిన వ్యక్తి ఎప్పుడు తిరిగి వస్తాడో భయం భయంగా ఉంటుందని అప్పట్లో యాక్సిడెంట్ అయి 15 మంది మృతి చెందారు మృతి చెందిన కుటుంబాలు వేడుకుంటున్నారు ఇకనైనా రైతులు రోడ్డుపై వరి ధాన్యాలు పోయావద్దని వినడం లేదు రైతులుకరీంనగర్ హైవే రంగమ్మపల్లె నుండి జగ్గయ్యపల్లి ఉదయం రోడ్డుపై పోసిన వారి ధాన్యం వన్ సైడ్ చేయడం వల్ల కారు బైక్ ఢీకొనడంతో తీవ్ర గాయాలు ఆసుపత్రిలో చికిత్స పొందినారు ఉదయం పూటనే ఇలా జరుగుతే ఇంకా రాత్రి ఎంత జరుగుతదో అని భయాందోళన గురి అవుతున్నారు వాహనదారులు ఇప్పటికైనా అధికారులు స్పందించాలివరి ధాన్యాలు పోసిన రైతులపై పోలీసులు కేసులు పెట్టాలని ఇప్పటివరకు ఒక్క కేసు కూడా రైతుల మీద పెట్టలేదని అసలు పోలీస్ శాఖ అసలు పట్టించుకోవడమే లేదని మృతి చెందిన బంధువులు వేడుకుంటున్నారు ఇలాంటి ప్రాణాలు నష్టం జరగ ముందుకే ఇప్పటికైనా పోలీసు శాఖ పట్టించుకోవాలి అని వాహనాదారులు రోడ్డుమీద ఇప్పుడే వరి ధాన్యాన్ని ఆపాలని డిమాండ్ చేస్తున్నారు.మ్యాప్‌లు చూడండి

మత్తు మాఫియాపై ఎక్సైజ్ ఉక్కుపాదం

● హెరాయిన్ కేసులో పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకున్న పటాన్‌చెరు ప్రత్యేక బృందం

● బెంగాల్‌లో నిందితుడి అరెస్ట్!

● సంగారెడ్డి కోర్టు ఆదేశాలతో జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు



పటాన్‌చెరు, నవంబర్ 1 (ప్రజావాణి):మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై పటాన్‌చెరు ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం మోపుతోంది. హెరాయిన్ (బ్రౌన్ షుగర్) కేసులో గత కొంతకాలంగా పరారీలో ఉన్న నిందితుడిని పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా ప్రాంతంలో ప్రత్యేక బృందం అరెస్టు చేసింది. ఆగస్టు 11న పటాన్‌చెరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన ఎన్‌డీపీఎస్ కేసులో నిందితుడు అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు అక్టోబర్ 25న ప్రత్యేక బృందం పశ్చిమ బెంగాల్‌కు వెళ్లి స్థానిక పోలీసుల సహకారంతో నిందితుడిని అదుపులోకి తీసుకుంది. ట్రాన్సిట్ రిమాండ్‌పై స్థానిక న్యాయస్థానంలో హాజరుపరిచిన అనంతరం నవంబర్ 1న పటాన్‌చెరుకు తీసుకొచ్చి సంగారెడ్డి న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వై. రాధాకృష్ణ రెడ్డి, పటాన్‌చెరు ఎక్సైజ్ సీఐ ఆర్. శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో ఏఈఎస్ సాయిరాం, ఎస్ఐ ఫయాజ్, కానిస్టేబుళ్లు నెహ్రూ, రవికిరణ్, సంజయ్ ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. రాష్ట్రం దాటి వెళ్లి నిందితుడిని పట్టుకున్న ప్రత్యేక బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు. ఎన్‌డీపీఎస్ కేసుల్లో పరారీలో ఉన్నవారిని ఉపేక్షించేది లేదని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగిస్తామని ఎక్సైజ్ సీఐ ఆర్. శ్రవణ్ కుమార్ స్పష్టం చేశారు. ఆపరేషన్‌కు సహకరించిన పశ్చిమ బెంగాల్ పోలీసులకు ఎక్సైజ్ శాఖ కృతజ్ఞతలు తెలిపింది.

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి చేస్తున్న ఓటు చోరీ కార్యక్రమం

● ఖండిస్తున్నజిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్య

● జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిషరామారావు



జమ్మికుంట నవంబర్ 1 ప్రజావాణి)దేశంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి చేస్తున్న ఓటు చోరీ కార్యక్రమానికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో ఢిల్లీలో నవంబర్ 1న పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహిస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ కమిషన్ పైన గాని ఓటు చోరీ విషయం లో గాని బిజెపి పై ఖండించకపోవడం బి ఆర్ ఎస్ పార్టీ స్టాండ్ కూడా వరకు కూడా ఏందో తెలంగాణ ప్రజలకు చెప్పలేదుబిజెపి బీఆర్ఎస్ ఒక్కటనే నమ్మవలసి వస్తుంది ఒకవైపు దేశంలో ఢిల్లీలో పెద్ద ఎత్తున ప్రదర్శన జరుగుతున్న సందర్భంలో తెలంగాణలో ఆదిలాబాద్ లో బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు రైతు సభ నిర్వహించడం కాంగ్రేస్ పై అవాకులు చేవాకులు మాట్లాడడం రైతు వ్యతిరేకంగా పనిచేస్తుందని ఎలినోవా ప్రభావం కాంగ్రెస్ ప్రభావం అని ఆదిలాబాద్ లో రైతు సదస్సు పెట్టినా విధానాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్య ఖండించినారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిషరామారావు జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బుడిగ శ్రీకాంత్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దొగ్గల భాస్కర్ అన్నం ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

మహిళా సర్పంచుల శిక్షణకు పెద్దపల్లి జిల్లా నుంచి రాగిడి మంగ ఎంపిక!

● గ్రామీణ పాలనలో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా కీలక అడుగు

ఓదెల / పెద్దపల్లి, ప్రజావాణి ప్రతినిధి:మహిళా సాధికారతకు, గ్రామీణ ప్రాంతాల్లో సమర్థవంతమైన పాలనకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించనున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా తరఫున మహిళా సర్పంచులుగా ఓదెల మండలం జిలకుంట గ్రామ సర్పంచ్ రాగిడి మంగ, సుల్తానాబాద్ మండలం మంచిరాల గ్రామ సర్పంచ్ ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ శిక్షణ కార్యక్రమానికి వీరు ఎంపిక కావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

మహిళా నాయకత్వానికి ప్రత్యేక శిక్షణ

గ్రామపంచాయతీల పరిపాలనలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయడం, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ప్రజాప్రతినిధులుగా మహిళా సర్పంచులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు అవసరమైన అవగాహన, పరిపాలనా పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలపై నిపుణులు శిక్షణ అందించనున్నారు.

గ్రామ పాలన నుంచి రాజ్యాంగ చట్టాల వరకు అవగాహన



ఈ మూడు రోజుల శిక్షణలో మహిళా సాధికారత, గ్రామసభల నిర్వహణ, సమాచార హక్కు చట్టం, గ్రామపంచాయతీ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం, సమకాలీన రాజకీయాల్లో మహిళల పాత్ర వంటి కీలక అంశాలపై చర్చించనున్నారు. అదేవిధంగా సమర్థవంతమైన గ్రామ పరిపాలన కోసం నాయకత్వ నైపుణ్యాలు, ప్రజల ముందు మాట్లాడే సామర్థ్యాన్ని పెంపొందించేలా పబ్లిక్ స్పీకింగ్‌పై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.

వికసిత్ భారత్ లక్ష్యాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, అంగన్‌వాడీ కేంద్రాల సమర్థవంతమైన నిర్వహణ, ఎలినో ప్రభావం వంటి అంశాలతో పాటు స్వయం సహాయక సంఘాల పనితీరు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామపంచాయతీల సొంత ఆదాయ వనరుల సమీకరణ, రాజ్యాంగ సవరణ చట్టాలపై కూడా అవగాహన కల్పించనున్నారు.

గ్రామాభివృద్ధికి శిక్షణ ఎంతో దోహదం

గ్రామస్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరవేయడంలో మహిళా సర్పంచుల పాత్ర కీలకమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు మహిళా ప్రజాప్రతినిధుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, గ్రామసభల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం, నిధుల వినియోగం, అభివృద్ధి పనుల ప్రణాళిక రూపకల్పనలో మరింత సమర్థతను పెంచుతాయని పేర్కొంటున్నారు.పెద్దపల్లి జిల్లా తరఫున శిక్షణకు ఎంపికైన జిలకుంట గ్రామ సర్పంచ్ రాగిడి మంగతో పాటు మంచిరాల గ్రామ సర్పంచ్‌కు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందనలు తెలిపారు. శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని గ్రామాల అభివృద్ధికి వినియోగించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ఓటు బచావో - దేశ్ బచావో నిరసనలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

● ప్రజాస్వామ్య పరిరక్షణకు మద్దతు.. ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపు





చిన్నశంకరంపేట,నవంబర్01, మన ప్రజావాణి: ఇండియా కూటమి పిలుపు మేరకు దేశ రాజధాని ఆదివారం నిర్వహించిన ఓటు బచావో – దేశ్ బచావో నిరసన కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను, ఓటు దొంగిలింపునకు నిరసనగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడడం పాలకుల బాధ్యత అని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు.ఓటు అనేది ప్రతి పౌరుడికీ ఉన్న హక్కు అని, ఆ హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు రాజ్యాంగ విలువలను నిలబెట్టేందుకు తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట మండల అధ్యక్షుడు డాక్టర్ హలవత్ మోహన్ నాయక్,ఉపాధ్యక్షులు సింగమొల్ల ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శంభుని రాజకుమార్, మాజీ ఎంపీటీసీ ఉప్పలపు శివకుమార్, యువ నాయకుడు పుట్టి శివరాజ్, శేరి స్వామి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

● పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్



జమ్మికుంట నవంబర్ 01 (ప్రజావాణి) జమ్మికుంట పట్టణ పరిధిలోని 24వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ ఘనంగా ప్రారంభమైంది వార్డుకు చెందిన లబ్ధిదారు కాసూరి స్వరూప మొగిలి నిర్మించుకోనున్న నూతన ఇందిరమ్మ ఇంటికి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా చైర్మన్ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరువవుతాయని పేర్కొన్నారు. భూమి పూజ ద్వారా ఇంటి నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బూరుగుపల్లి రాము, రాజేశ్ లతో పాటు పలువురు నాయకులువార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

కంకర వేసి వదిలేశారు.. రూ.1.96 కోట్ల రోడ్డు పనులు ఎప్పటికి పూర్తయ్యేను?

■ ప్రారంభించి ఏడాది దాటినా బీటీ రోడ్డు ఊసే లేదు.. రైతులు, వాహనదారులకు తప్పని తిప్పలు!

■ కొమిర--ఓదెల మల్లికార్జున ఆలయ రహదారిపై ప్రయాణం నరకప్రాయం

ఓదెల, నవంబర్ 01, ప్రజావాణి ప్రతినిధి:

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పనులు మాత్రం ముందుకు సాగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు నిదర్శనంగా కొమిర గ్రామం నుంచి ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం వరకు చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు నిలుస్తున్నాయి. రూ.1.96 కోట్ల భారీ వ్యయంతో ప్రారంభించిన ఈ రహదారి నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో రైతులు, స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కంకర వేసి వదిలేయడంతో ఈ రహదారిపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రారంభోత్సవం ఘనం.. పనుల్లో మాత్రం జాప్యం!

కొమిర గ్రామం నుంచి ఓదెల మల్లికార్జున ఆలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.96 కోట్ల నిధులు కేటాయించారు. 2025 జనవరి 25న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ రహదారి సమస్యకు పరిష్కారం లభిస్తుందని రైతులు, గ్రామస్థులు ఆశించారు. అయితే ప్రారంభంలో కొంతమేర పనులు జరిగినప్పటికీ, అనంతరం పనులు పూర్తిస్థాయిలో ముందుకు సాగకపోవడంతో వారి ఆశలు నిరాశగా మారుతున్నాయి.

రోడ్డుపై కంకర పోసి వదిలేయడంతో బీటీ రోడ్డు నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు ఇలా మధ్యలోనే నిలిచిపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు పనుల పురోగతిపై దృష్టి సారించి రహదారిని త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

రైతులకు తప్పని ఇబ్బందులు

ఈ రహదారి ప్రధానంగా వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లే రైతులకు, గ్రామాల మధ్య రాకపోకలు సాగించే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అయితే ప్రస్తుతం రోడ్డుపై కంకర మాత్రమే ఉండటంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వ్యవసాయ పనుల కోసం ప్రతిరోజూ పొలాలకు వెళ్లాల్సిన రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పంటలను వ్యవసాయ క్షేత్రాల



నుంచి తరలించే సమయంలోనూ ఇబ్బందులు తప్పడం లేదని వారు చెబుతున్నారు.కంకర రోడ్డుపై వాహనాలు అదుపు తప్పే ప్రమాదం ఉండటంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రహదారి పూర్తిస్థాయిలో నిర్మాణం కాకపోవడంతో ప్రయాణ సమయం పెరగడమే కాకుండా వాహనాల రాకపోకలు కూడా ఇబ్బందికరంగా మారుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

నిధులు కేటాయించినా ప్రయోజనం ఎక్కడ?

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించి రోడ్డు పనులను ప్రారంభించింది. అయితే పనులు పూర్తికాకపోతే ప్రజలకు ఆ నిధుల వల్ల ఆశించిన ప్రయోజనం ఎలా అందుతుందని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించడం ఎంత ముఖ్యమో, వాటిని నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కూడా అంతే ముఖ్యమని అభిప్రాయపడుతున్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ఎందుకు నిలిచిపోయాయి? పనులు పూర్తయ్యేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది? బీటీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలేమిటి? అనే ప్రశ్నలకు సంబంధిత శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించాలి!

కొమిర నుంచి ఓదెల మల్లికార్జున ఆలయం వరకు ఉన్న రహదారిపై ప్రయాణించే రైతులు, గ్రామస్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనుల ప్రస్తుత స్థితిని పరిశీలించి, మిగిలిన పనులను వేగవంతం చేసి బీటీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.కంకర వేసి





వదిలేసిన రహదారిపై ఇకనైనా తారు వేస్తారా? లేక ప్రజలు, రైతులు మరికొంత కాలం ఇబ్బందులు పడాల్సిందేనా? అన్న ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఈ సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని రహదారి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు.

సిర్ పై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తరిమికొట్టాలని న్యాయవాదుల ఫోరం డిమాండ్ చేస్తుంది

● ప్రముఖ న్యాయవాది మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి





హుజూరాబాద్ ప్రజావాణి నవంబర్ :01 హుజూరాబాద్ నియోజకవర్గం పరిధిలోని మేధావులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రముఖ న్యాయవాది బిజెపి మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి నూతల శ్రీనివాస్ డాక్టర్ ఉడుగుల సురేష్ నల్ల భూమిరెడ్డి మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ పై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలు సరైనవి కావు అని వారు పేర్కొన్నారు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో సరియైన మార్గదర్శకాలు వివరించడం జరిగిందని వాటికి అనుగా మాత్రమే ఓట్లను తొలగించి ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటి పరిష్కారానికి మార్గాలు చూపించడం జరిగిందని తెలిపారు ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ముందుండే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చూస్తున్నారని ఎన్నికల సంఘం ప్రత్యేక ప్రతిపత్తిని కలిగి ఉందని తెలిపారు అలాంటి దానిపై కాంగ్రెస్ కావాలని సమస్యను ఉద్భుతం చేస్తుందని వక్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు చెన్నమదపనేని నరసింహారాజు, సంపెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కనుమల్ల గణపతి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ వివిధ మండలాల అధ్యక్షులు మేధావులు తదితరులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

● ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మందుల ప్రవీణ్ మాదిగ



గూడూరు మండల ప్రతినిధి:- నవంబర్ 01. (మన సమగ్ర ప్రజావాణి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్ర పరిధిలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన, బాషికాల సాయిలు, వెంకన్న ల తల్లి బాషికాల ఎల్లమ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబసభ్యులకు అండదండగా ఉంటామని భరోసా కల్పించి, 2500 రూపాయల ఆర్థిక సహాయం అందించిన, ఎమ్మార్పీఎస్. గూడూరు మండల అధ్యక్షుడు మందుల ప్రవీణ్ మాదిగ. ఈ కార్యక్రమంలో గూడూరు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు జన్ను శ్రీను మాదిగ, మెరుగు యాకయ్య, బాషికాల విజయ్ కాంత్ మాదిగ, బాషికాల రాజు మాదిగ, బాషికాల స్వామి మాదిగ, బాషికాల భరత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

గుగ్గిళ్లలో వీధి కుక్కల స్వైరవిహారం.. భయాందోళనలో గ్రామస్తులు!

● చిన్నారులు, మహిళలు, వాహనదారులకు తప్పని తిప్పలు..

● తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

బెజ్జంకి,నవంబర్ 1 (ప్రజావాణి)సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. గ్రామంలోని చికెన్ సెంటర్ నుంచి తిమ్మాయపల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే చిన్నారులు వీధి కుక్కల భయంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళలు, ద్విచక్ర వాహనదారులను



కుక్కలు వెంబడిస్తూ దాడులకు ప్రయత్నిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గతంలో పలువురిని కుక్కలు కరిచిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని,మూడు రోజుల క్రితం మరో దాడి ఘటనచోటుచేసుకోవడంతో గ్రామస్తుల్లో ఆందోళన మరింత పెరిగింది. తంగళ్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గుగ్గిళ్లలో పెయింటింగ్ పని ముగించుకుని సాయంత్రం ఇంటికి వెళ్తున్న సమయంలో వీధి కుక్క దాడి చేయడంతో గాయపడినట్లు తెలిసింది.రాత్రి సమయంలో ఈ మార్గంలోప్రయాణించాలంటే గ్రామ ప్రజలు,మహిళలు, వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు.ముఖ్యంగా ద్విచక్రవాహనాల వెంట కుక్కలు పరిగెత్తుతూ దాడి చేసేందుకు ప్రయత్నిస్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం తక్షణమే స్పందించి వీధి కుక్కల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలని గుగ్గిళ్ల గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

కమలాపూర్ శివారులో బైకు ప్రమాదం తండ్రి కూతుర్లకు తీవ్ర గాయాలు





ప్రజావాణి నవంబర్ 1 కమలాపూర్ నుండి దేశరాజుపల్లి వెళ్లే మార్గమధ్యలో ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొన్న ఘటనలో తండ్రి కూతుర్లకు తీవ్ర గాయాలయ్యాయి దేశరాజు పల్లి గ్రామానికి చెందిన మాట్ల ఐలయ్య అనే 40 సంవత్సరాల వ్యక్తి కమలాపూర్ నుండి బైక్ పై దేశరాజుపల్లి కి వెళ్తుండగా ఎదురుగా వచ్చే బైక్ ఢీకొనడంతో కుడికాలు తీవ్ర గాయాలయ్యాయి ఐలయ్య కూతురు మాట్ల స్వాత్విక కి కూడా కుడి కాలికి గాయాలయ్యాయి వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఈఎంటి ఉపేందర్ పైలట్ తిరుపతి హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందిస్తూ ఇద్దరినీ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు

వనపర్తి లో మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కలకలం

● మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్



మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :వనపర్తి పట్టణంలోని మర్రికుంట ప్రాంతంలో 16 సంవత్సరాల మైనర్ బాలికకు సంబంధించిన ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.బాధిత కుటుంబం చేసిన ఆరోపణల ప్రకారం, మటన్ షాప్ రహీం అనే 42 సంవత్సరాల వ్యక్తి, ఇప్పటికే వివాహమై నలుగురు పిల్లలు ఉన్నప్పటికీ, సుమారు రెండేళ్లుగా మైనర్ బాలికను మాయమాటలతో లోబరుచుకుని లైంగికంగా దోపిడీ చేశాడని,బాధిత కుటుంబాన్ని సైతం బెదిరింపులకు గురిచేయడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు, హిందూవాహిని కార్యకర్తలు, స్థానిక నాయకులు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. వారికి ధైర్యం కల్పిస్తూ, బాలికకు న్యాయం జరగాలని సంబంధిత అధికారుల దృష్టికి ఈ ఘటనను తీసుకెళ్లి న్యాయపోరాటం చేశారు.బీజేపీ నాయకులు, హిందూవాహిని కార్యకర్తలు బాధిత కుటుంబానికి అండగా నిలిచి చేసిన కృషి నేపథ్యంలో పోలీసులు స్పందించి రహీంను అదుపులోకి తీసుకుని చట్టపరంగా పూర్తిగా విచారించి ఫోక్సొ కింద కేసు నమోదు చేయడం జరిగింది
మైనర్ బాలికలపై జరిగే లైంగిక దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. నిందితులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత బాలికకు పూర్తి రక్షణ, వైద్య సహాయం, మానసిక భరోసా కల్పించాలి. ఇందు వాహిని బిజెపి నాయకులు డిమాండ్ చేశారుద

ఆపదలో మహిళకు అండగా పోలీసులు

● ఎల్లారెడ్డిపేట కానిస్టేబుల్, హోంగార్డు సేవలకు డీజీపీ అభినందనలు



మన ప్రజావాణి / ఎల్లారెడ్డిపేట:ఆపదలో ఉన్న మహిళకు సకాలంలో సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులకు రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని మొదటి బైపాస్ రోడ్డుపై ఫిట్స్‌తో ఓ మహిళ అకస్మాత్తుగా కుప్పకూలడాన్ని గమనించిన కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డు శ్రీనివాస్ వెంటనే స్పందించారు. ఆమెకు ప్రథమ చికిత్స అందించి అవసరమైన సహాయం చేశారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి మహిళకు అండగా నిలవడంపై పలువురు ప్రశంసలు కురిపించారు.ఈ ఘటనపై జిల్లా పోలీసు శాఖ సోషల్ మీడియాలో చేసిన పోస్టును పరిశీలించిన డీజీపీ సీవీ ఆనంద్ స్పందించారు. విధి నిర్వహణలో బాధ్యతతో పాటు మానవత్వాన్ని చాటుకున్న పోలీసులను అభినందించారు. వారి సేవలను గుర్తించి తగిన రీతిలో ప్రశంసించడంతో పాటు రివార్డులు అందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

ఇంటింటి ప్రచారంలో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి హరి రెడ్డి

● ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి.

తవణంపల్లి, నవంబర్ 1: తవణంపల్లి మండలంలోని వెంగంపల్లి, చెర్లోపల్లి సెగ్మెంట్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి హరి రెడ్డి విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సీనియర్ వైసీపీ నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో



అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన పథకాలను గుర్తుచేసుకుంటూ, తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలని హరి రెడ్డి కోరారు. నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటగిరిలో ఘనంగా ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

■ సందడిగా షాట్ బౌండరీ క్రికెట్ హంగామా.40 టీమ్‌ల హోరాహోరీ.
■ బ్యాటింగ్ చేసిన సర్పంచ్ మధుకర్.బౌలింగ్ చేసిన రవికుమార్.
■ వికెట్ కీపింగ్‌తో ఆకట్టుకున్న డా.ఎం.ఏ.హకీమ్.

కోటగిరి/ప్రజావాణి:- నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం కోటగిరి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పక్కన ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ క్రికెట్ షాట్ బౌండరీ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్,మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్,బీఆర్ఎస్ నాయకులు డా.ఎం.ఏ. హకీమ్,తేల్ల రవి కుమార్,బీజేపీ నాయకులు పబ్బ శేఖర్,శ్రీ వివేకానంద హైస్కూల్ డైరెక్టర్ గోగినేని హనుమంతరావులు సంయుక్తంగా టోర్నమెంట్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్,మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్ బ్యాటింగ్ చేయగా బీఆర్ఎస్ నాయకులు తేల్ల రవికుమార్ బౌలింగ్ వేశారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఎం.ఏ.హకీమ్ వికెట్ కీపింగ్ బాధ్యతలు నిర్వర్తించి టోర్నమెంట్‌ను వినూత్న రీతిలో ప్రారంభించారు.ఈ టోర్న మెంట్ లో మొత్తం 40 జట్లు పాల్గొంటున్నాయని.విజేతగా నిలిచిన విన్నర్ జట్టుకు రూ.20 వేల నగదు,రన్నరప్గా నిలిచిన జట్టుకు రూ.10 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేయనున్నారనీ మేనేజ్మెంట్



నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్



మేనేజ్‌మెంట్ నిర్వాహకులు హరికృష్ణ (చింటూ),శివ,మంజూరు, ముదస ర్,హజార్,కృష్ణ లతో పాటు పలువురు గ్రామ పెద్దలు, గ్రామస్థులు,వివిధ జట్ల సభ్యులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటన

■ కేంద్ర కరువు బృందంలో వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయ్ గోట్మారే టీమ్ లీడర్ గా, సభ్యులు నలుగురు, రాష్ట్ర నోడల్ అధికారి వ్యవసాయ డైరెక్టర్ మనజీర్ జీలానీ సమూన్, జిల్లా పర్యటన.
■ జిల్లాలో క్షేత్రస్థాయిలో కరువు పరిస్థితులను పరిశీలన చేయనున్న కేంద్ర కరువు బృందం
■ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అనంతపురం బ్యూరో నవంబర్ 01 : ప్రజా వాణి నవంబర్ 02వ తేదీన సోమవారం అనంతపురం జిల్లాలో కేంద్ర కరువు బృందం (అంతర్-మంత్రిత్వ శాఖల కేంద్ర బృందం. పర్యటించనుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. కేంద్ర కరువు బృందం జిల్లాలో క్షేత్రస్థాయిలో కరువు పరిస్థితులను పరిశీలన చేస్తారని తెలిపారు. కేంద్ర కరువు బృందం మినిట్ టు మినిట్ పర్యటన వివరాలు : సోమవారం కేంద్ర కరువు బృందం జిల్లాలో పలు ప్రాంతాల్లో కరువు పరిస్థితులను పరిశీలన చేయనున్నారు. ముందుగా ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రానికి కేంద్ర కరువు బృందం చేరుకోనుంది.2వ తేదీన ఉదయం 10:30 గంటల నుంచి 12:00 గంటల వరకు అనంతపురం కలెక్టరేట్ లో ఉమ్మడి అనంతపురం ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన కరువు బృందం సభ్యులకు ప్రిన్సిపల్ సెక్రటరీ / డైరెక్టర్, రెవెన్యూ ఫోటో ఎగ్జిబిషన్ పై వారి బ్రీఫింగ్ ఇవ్వడం జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం 12:00 గంటల 12:30 గంటల వరకు ఆత్మకూరు మండలంలోని పంపనూరు గ్రామానికి వెళ్లి 12:30 నుంచి మధ్యాహ్నం 01:15 వరకు పంపనూరు గ్రామంలో కరువుతో



దెబ్బతిన్న ఆముదం గింజల పంట, కందిపప్పు, పెసరపప్పు పంటల క్షేత్ర సందర్శన, అక్కడే రైతు సేవా కేంద్రం వద్ద రైతులతో ఇంటరాక్షన్, కూలీలతో ఇంటరాక్ట్, అంగన్వాడి కేంద్రం సందర్శన చేయనున్నారు. తదనంతరం ఆత్మకూరులోని పి ఏ సి ఎస్ వెళ్లి అక్కడ 01:25 నుంచి 01:45 గంటల వరకు పశుపోషకులతో పశుగ్రాసం స్థితి మరియు పశువుల మేత గురించి సంభాషిస్తారు. ఆ తరువాత కళ్యాణదుర్గం ఆర్డబికి చేరుకుంటారు. అనంతరం 03:15 నుంచి 03:45 గంటల వరకు కళ్యాణదుర్గంలోని ఏపీ డెయిరీ) వద్ద లోతైన భూగర్భ జలమట్టం రీడింగ్ పరిశీలన చేస్తారు. తదనంతరం అక్కడి నుంచి కంబదూరు మండలం ములకనూరు గ్రామానికి వెళ్లి సాయంత్రం 04:00 నుంచి 04:30 గంటల వరకు వ్యవసాయం మరియు హార్టికల్చర్ పరిధిలో ములకనూరు గ్రామంలో కరువుతో దెబ్బతిన్న కంది, టమాటా పంటలను సందర్శించి, రైతులతో క్షేత్రస్థాయిలో సంభాషిస్తారు. ఆ తర్వాత కేంద్ర కరువు బృందం అక్కడ నుంచి బయలుదేరి అనంతపురం చేరుకుంటారు.కేంద్ర కరువు బృందంలో వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయ్ గోట్మారే గారు టీమ్ లీడర్ గా, సభ్యులుగా మహాలనోబిస్ జాతీయ పంట అంచనా కేంద్రం (వ్యవసాయ మరియు కుటుంబ సంక్షేమ శాఖ) సహాయ సంచాలకులు ప్రభా కాంతి, గ్రామీణ శాఖ అండర్ సెక్రటరీ వినోద్ సమంత్, వ్యయ విభాగం డిప్యూటీ డైరెక్టర్ పంకజ్ పహాడియా, ఆంధ్రప్రదేశ్ పర్యవేక్షణ డ మూల్యాంకన డైరెక్టరేట్ డైరెక్టర్ ఎన్.వి.సతీష్ సీమకుర్తి, రాష్ట్ర నోడల్ అధికారి వ్యవసాయ డైరెక్టర్ మనజీర్ జీలానీ సమూన్, పర్యటించనున్నారు. కేంద్ర కరువు బృందం జిల్లా పర్యటన కోసం అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

మొగుళ్ళపల్లిలో ఫ్లెక్సీల రగడ!

● రెండు గ్రూపులుగా చీలిపోయిన బీఆర్ఎస్ శ్రేణులు
● బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి దూరంగా ఉన్న మధుసూదనాచారి వర్గం
● ఉద్యమకారులు వర్సెస్ పార్టీ ఫిరాయింపు దారులుగా చీలిపోయిన గులాబీ శ్రేణులు

మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 1
బీసీ నేత అయినందుకే ఫ్లెక్సీలో మధుసూదనాచారి ఫోటో ముద్రించకుండా అవమానించారని ఆగ్రహం మొగుళ్ళపల్లిలో త్వరలోనే మరో బీఆర్ఎస్ కార్యాలయం ఏర్పాటుకు సిద్ధమవుతున్న మధుసూదనాచారి వర్గం బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి 3 సంవత్సరాలు గడుస్తున్న క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులను, ఒత్తిళ్లను తట్టుకొని..బీఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బీఆర్ఎస్ క్యాడర్ అంతా నానా తంటాలు పడుతుంటే. .భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వర్సెస్ మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారిగా గులాబీ శ్రేణులు రెండుగా చీలిపోయి..ఎవరికి వారే యమునా తీరే అనే చందంగా గ్రూపు రాజకీయాలను చేస్తున్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో అనుచరులు ఏర్పాటు



చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఖమ్మం, వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి ప్రారంభించారు. కార్యాలయం ప్రారంభోత్సవానికి సిరికొండ మధుసూదనాచారి వర్గానికి ఆహ్వానం అందకపోవడం..మరియు కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మధుసూదనా చారి ఫోటోను ముద్రించకపోవడంతో ఇరు వర్గాల మధ్య రగడ మొదలైంది. ఉద్యమకారులు వర్సెస్ పార్టీ ఫిరాయింపుదారులుగా బీఆర్ఎస్ క్యాడర్ విడిపోయి..పార్టీ కార్యక్రమాలను చేపడుతుం టే.ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పీకల్లోతుల్లో వ్యతిరేకత ఉన్న ప్రజలను బీఆర్ఎస్ పార్టీ వైపు మళ్లించి..2028లో వచ్చే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా విజయ దుందుభి మోగించాలని ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు ప్రణాళికలు చేస్తూ..రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుంటే..భూపాలపల్లి నియోజకవర్గంలో వర్గ పోరుతో క్యాడర్ అంతా సతమతమవుతుంది. దీంతో కాంగ్రెస్ పై వ్యతిరేకత ఉన్న ప్రజలు బీఆర్ఎస్ లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వైపు ఉండాలా..? మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి వైపు ఉండాలా..? అనే కోణంలో తేల్చుకోలేకపోతున్నారు. బీసీ నేత అయినందుకే సిరికొండ మధుసూదనా చారి ఫోటోను ఫ్లెక్సీలో ముద్రించ లేదని, బీఆర్ఎస్ పార్టీలోని ఉద్యమకారులతో పాటు బీసీ సమాజమంతా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో త్వరలోనే సిరికొండ మధుసూదనాచారి అనుచరులు మొగుళ్ళపల్లి లో మరో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సిరికొండ మధుసూదనా చారి సన్నిహితుడు సలాలి సమాధానం విలేకరులకు తెలిపాడు.

సర్వే సమయంలో ఊరెళ్లిన వారి ఓట్ల రద్దు! - డిక్లరేషన్ ఫారంపై సంతకం లేదంటూ లక్షల అర్జీలపై వేటు

హైదరాబాద్ :తల్లి మరణించడంతో ఊరికెళ్లిన ఓ కుటుంబంలో 10 ఓట్లు రద్దయ్యాయి. వివాహ వేడుక కోసం బంధువుల గ్రామానికెళ్లిన మరో కుటుంబంలోని అందరి పేర్లను ఓటర్ల జాబితా నుంచి పూర్తిగా తొలగించారు. హైదరాబాద్?లో ఎస్?ఐఆర్? ప్రక్రియలో భాగంగా నిర్దిష్ట గడువులోపు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించలేక ఇలా ఓటు హక్కు కోల్పోయిన బాధితులు కోకొల్లలుగా దర్శనమిస్తున్నారు.ఈ లోపాలను సరిదిద్దడం కోసం అధికారులు తిరిగి ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నా, డిక్లరేషన్ ఫారానికి సంబంధించిన సమస్యల కారణంగా ఆ ప్రయత్నాలూ ఫలించడం లేదు. 'నేను మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను' అని డిక్లరేషన్? ఫారంపై సంతకం పెడితే, చట్టప్రకారం తప్పుచేసినట్లే అవుతుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేలాది ఓటు నమోదు దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నా యి.పలువురు ఓటర్ల తొలగింపు కథనాలివీభోలక్‌పూర్‌లో నివసించే సాయిబాబా కుటుంబంలో ఎస్ఐఆర్?కు ముందు 11 మంది ఓటర్లు ఉండేవి. అయితే ఓటరు సర్వే తర్వాత ఒక్కరి పేరు మాత్రమే జాబితాలో మిగిలింది. అధికారులు ఇచ్చిన ఎన్యూమరేషన్? పత్రాల్లో వివరాలు రాసి, తిరిగి సమర్పించే సమయానికి సాయిబాబా తల్లి మరణించారు. దీంతో అతని కుటుంబమంతా నగరం నుంచి సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చింది. తిరిగొచ్చేసరికి ఎన్యూమరేషన్ పత్రాలను స్వీకరించే గడువు ముగిసింది. దీంతో ముసాయిదా ఓటర్ల జాబితాలో అతని కుటుంబంలోని ఓట్లన్నీ రద్దయ్యాయి.పాత రామంతాపూర్‌కు చెందిన రాజు, అతని భార్య



ఓటర్ సర్వే జరిగే సమయంలో వ్యక్తిగత కారణాలతో తమ సొంతూరికి వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత ఎన్యూమరేషన్ పత్రాలను ఇచ్చేందుకు వెళ్లగా, గడువు ముగిసిందన్నారు. దీంతో వారిద్దరి ఓట్లు రద్దయ్యాయి.మలక్‌పేటలో నివసించే ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబంలో 10 ఓట్లుండగా, పలు కారణాల వల్ల ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వడానికి ఆలస్యమైంది. దీంతో అందరి ఓట్లు రద్దయ్యాయి."నా వయస్సు 70 ఏళ్లు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుంచి నేను ఓటు వేస్తూనే ఉన్నాను. సర్వే సమయంలో నా ఓటు రద్దయింది. దాన్ని పునరుద్ధరించుకోవ డానికి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. ఆధార్ కార్డును కూడా సాక్ష్యంగా అంగీకరించడం లేదు. ఇన్నాళ్లూ ఓటు వేసిన నేను, ఇంకా బతికే ఉన్నా చనిపోయిన వ్యక్తిగా పరిగణిస్తున్నట్లు ఉంది" - షేక్ మహబూబ్, భోలక్‌పూర్‌మేం తప్పు దు ద్రువీకరణ ఎందుకివ్వాలి?ఓటరు నమోదు కోసం ఫారం-6లో దరఖాస్తుదారులు తమ వివరాలు నింపి, ఫొటోను జత చేసి, చివరలో సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ ఫారంతో పాటు మరో పత్రంపైనా సంతకం చేయాల్సి ఉంటుంది. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల ఓట్ల వివరాలు నమోదు చేయాలి. లేదంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి జత చేయాలి. వీటితో పాటు "నేను తొలిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను" అని పేర్కొంటూ చివర్లో డిక్లరేషన్? ఫారంపై సంతకం పెట్టాలి.ఎన్యూమరేషన్? పత్రాలు తిరిగివ్వకపోవ డం, తల్లిదండ్రులు లేదా పూర్వీకుల ఓట్లతో మ్యాపింగ్ చేసుకోకపోవడం లేదా బీఎల్వోల నిర్లక్ష్యం వంటి కారణాలతో ఓటు హక్కు కోల్పోయిన బాధితులు డిక్లరేషన్ ఫారంపై సంతకం చేయడానికి అభ్యంతరం తెలుపుతున్నారు. తమ ఓట్లు రద్దు చేస్తే, తిరిగి నమోదు చేసుకోవడానికి తామెందుకు తప్పుడు ధ్రువీకరణ ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఎస్?ఐఆర్?కు ?ముందు హైదరాబాద్? మహానగర ఓటరు జాబితాలో 1,14,15,542 ఓటర్లుండగా, ముసాయిదా జాబితాలో ఆ సంఖ్య 71,15,441గా నమోదైంది.

సూర్యాపేటలో 150 కిలోల గంజాయి పట్టివేత.. ఇద్దరి అరెస్ట్



సూర్యాపేట, నవంబర్ 1: జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి లభ్యమవడం కలకలం రేపింది. 150 కిలోల గంజాయిని తరలిస్తున్న యువకులను కోదాడ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.సూర్యాపేట జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు.. జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో 150 కేజీల గంజాయిని తరలిస్తున్న ఐదుగురు యువకుల ముఠాపై పోలీసులు దాడి చేశారు. కాగా.. ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా.. మరో ముగ్గురు పరారయ్యారు. ఈ మేరకు నిందితుల నుంచి 150 కిలోల గంజాయి, రెండు ఫోన్లు, ఓ కారును స్వాధీనం చేసున్నారు. రాజమండ్రి నుంచి బెంగళూరుకు గంజాయిను తరలిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా.. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ దందాతో ఎవరెవరికి సంబంధం ఉంది. ఇంత పెద్ద మొత్తంలో గంజాయి వీరికి ఎలా లభించింది అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ ఆస్ట్రేలియా బృందం



హైదరాబాద్ :బీఆర్ఎస్ ఆస్ట్రేలియా బృందం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆ ర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా బృందం సభ్యుడు వంశీ సాధు కుటుంబంలో జరగనున్న వివాహ వేడుకకు హాజరు కావాలని కేటీఆర్‌ను ఆహ్వానించారు. ఆస్ట్రేలియాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, తెలంగాణ సమాజ అభ్యున్నతికి బీఆర్ఎస్ ఆస్ట్రేలియా చేస్తున్న కృషిని కేటీఆర్ అభినందించారు. విదేశాల్లో ఉంటూ పార్టీ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు చేస్తున్న కృషిని ప్రశంసించారు.తమ నాయకుడు కేటీఆర్ ఆస్ట్రేలియా బీఆర్ఎస్ బృందం చేస్తున్న సేవలను అభినందించడం ఎంతో సంతోషంగా, ప్రోత్సాహకరంగా ఉందని బీఆర్ఎస్ ఆస్ట్రేలియా వ్యవస్థాపక అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి తెలిపారు. భవిష్య త్తులోనూ పార్టీ అభివృద్ధికి, తెలంగాణ సమాజ సేవకు మరింత అంకితభావంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. కేటీఆర్‌ను వంశీ సాధు , దీక్షిత ,తమ కుటుంబ సభ్యులతో కలిశారు.

హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు.. 43 మంది మహిళలకు విముక్తి

హైదరాబాద్ : హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్ బట్టబయలు నిందితుల చెర నుంచి 43 మంది మహి ళలకు విముక్తి కల్పించిన పోలీసులు ప్రధాన నిర్వాహకులతో సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు ఐవీఎఫ్, ఫెర్టిలి టీ సెంటర్లతో సంబంధాలపై లోతుగా దర్యాప్తు నకిలీ ఆధార్ కార్డులు, పత్రాలు సృష్టించి మోసాలకు పాల్పడినట్లు అనుమానం హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున సాగుతున్న అంతర్రాష్ట్ర అండాల అక్రమ సేకరణ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి నుంచి అండాలను సేకరించి ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు అమ్ముకుంటున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది మహిళలకు విముక్తి కల్పించారు. ముఠాకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. బేగంపేట్, సరూర్‌నగర్ పోలీసులు, మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ప్రకాశ్ నగర్, బేగంపేట్, ఎర్రగడ్డ, సరూర్‌నగర్, గోపాలపురం ప్రాంతాల్లోని పలు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి పేద మహిళలను ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసుల



విచారణలో తేలింది. ఒక్కో అండం సేకరణకు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు ఇస్తామని ఆశ చూపి వారిని హైదరాబాద్‌కు రప్పిస్తున్నారు. ఇక్కడ అద్దె ఇళ్లలో ఉంచి, ఫెర్టిలిటీ సెంటర్లకు అనుసంధానం చేస్తున్నారు. అండాల సేకరణ కోసం మహిళలకు బలవంతంగా హార్మోన్ల ఇంజెక్షన్లు, మందులు ఇస్తున్నట్లు బాధితులు పోలీసులకు తెలిపారు.దాడుల సమ యంలో పోలీసులు హార్మోన్ల ఇంజెక్షన్లు, సిరంజిలు, మాత్రలతో పాటు కీలకమైన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకు న్నారు. ఈ రాకెట్ ప్రధాన నిర్వాహకుడిగా అమిత్ శర్మ (44), మహిళలను రిక్రూట్ చేసే సహ నిర్వాహకురాలిగా నిక్కత్ పర్వీన్ (31)తో పాటు ఏజెంట్లు, ఏఆర్‌టీ బ్యాంక్ మేనేజర్ సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు అమిత్ శర్మ ప్రకాశ్ నగర్‌లో రూ.50,000 అద్దె చెల్లిస్తూ రెండేళ్లుగా ఈ కార్య కలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించారు.మహిళల పేరుతో నకిలీ ఆధార్ కార్డులు, అఫిడవిట్లు, అంగీకార పత్రాలు సృష్టించి ఈ దందా నడుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నా రు. ఈ రాకెట్ వెనుక ఉన్న ఐవీఎఫ్ సెంటర్లు, ఏఆర్‌టీ బ్యాంకుల పాత్రపై కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై బేగంపేట్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లలో మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) రెగ్యులేషన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిగింది.

గ్రామాలకు విస్తరించిన రియల్ దందా సాగు భూముల్లో వెలుస్తున్న ప్లాట్లు

హైదరాబాద్ :పట్టణాల్లో పెరుగుతున్న జనాభా అవసరాలకు తగిన వసతుల కల్పన కష్టసాధ్యమవుతోంది. దీంతోపాటు పట్టణాల విస్తీర్ణం పెరుగుతుండటంతో వాటి సమీపంలోని గ్రామాల్లో భూముల ధరలకు రెక్కలొస్తున్నాయి. దీన్ని ఆసరాగా పలువురు ముందస్తుగా తక్కువ ధరకు స్థలాలను కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. అయితే కొనుగోలు చేస్తున్న వాటిల్లో ఎక్కువగా సాగు భూములే ఉండటంతో పలు ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాటిని ప్లాట్లుగా విభజించి విక్రయాలు జరుపుతున్నారు. వాటిని కొనుగోలు చేసిన వారికి భవిష్యత్తులో చిక్కులు ఎదురయ్యే అవకాశముంది.సాగు భూముల్లో వెలుస్తున్న ప్లాట్లుకాగజ్‌నగర్ మండలంలోని వల్లకొండ పంచాయతీ నామానగర్ సమీపంలో వ్యవసాయ భూమిని మూడేళ్ల కిందట కొటాల మండలానికి చెందిన ఓ నాయకుడు



కొనుగోలు చేశారు. ఆ భూమిని ఇటీవలే ప్లాట్లుగా విభజించి సిమెంట్ పోల్స్?తో హద్దులను ఏర్పాటు చేశారు. ఆ ప్లాట్లను కొనుగోలు చేసిన ఒకరిద్దరు ఇంటి నిర్మాణాలకు ఇటుక కూడా తెచ్చుకున్నారు. కాగజ్‌నగర్-పెంచికల్‌పేట్ మెయిన్‌రోడ్ పక్కనే ఉండటంతో ఇక్కడ ఫుల్ డిమాండ్ ఉంది. ఈ ప్రాంతంలో గుంట విస్తీర్ణానికి రూ.2 లక్షల ధర పలుకుతోంది. నిబంధనలు యథేచ్ఛగా తుంగలోతొక్కి ప్లాట్ల దందా కొనసాగిస్తున్నప్పటికీ రాజకీయనాయకుల అండదండలతో చర్యలకు రెవెన్యూ అధికారులు సాహసించలేక పోతున్నారు.యాజమాన్య బదిలీ కాదని తెలిసినాకాగజ్‌నగర్ మండలంలోని ఉమ్మడి నజ్రుల్‌నగర్ పంచాయతీ గ్రామాల్లోని బెంగాలీలకు పునరావాసం కింద రాష్ట్ర ప్రభుత్వం సాగు భూములను సమకూర్చింది.తక్కువ ధరకు కొనుగోలు చేసి, కొంత మంది స్థిరాస్తి దందాను కొనసాగిస్తున్నారు. అయితే ఈ భూములకు పట్టా ట్రాన్స్ఫర్ కాదని తెలిసి కూడా ఇంటి నిర్మాణాలకు ఏమి కాదనే ధీమాలో పలువురు కొనుగోలు చేస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే రైతాంగానికి తీరని నష్టం

మహబూబ్ నగర్ : ఎల్ నినో పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఆరోపించారు. జిల్లాలోని నవాబ్ పేట మండలం అమ్మాపూర్ గ్రామంలో మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎండిన పంటలను పరిశీలించి, రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలు కరువు



వచ్చినా తట్టుకునే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను డిజైన్ చేసిందని వెల్లడించారు. ఇందులో భాగంగా కాళేశ్వరాన్ని నిర్మించి లక్షలాధి ఎకరాలకు నీరందించారని గుర్తు చేశారు. పంటలు వేసుకున్న రైతులకు నీరందించక, కరెంటు ఇవ్వక కాంగ్రెస్ తీరని నష్టం చేస్తుందని విమర్శించారు. ఎండిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయకపోవడం వల్లే ఈ ప్రాంత రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నవాబ్ పేట లో వందల ఎకరాలు ఎండిపోతే కరువు మండలంగా ప్రకటించలేదని విమర్శించారు. నవాబ్ పేట, మిడ్జిల్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

యాదాద్రి జిల్లాలో దారుణం.. కిలో బంగారం కోసం వ్యక్తి హత్య..



యాదాద్రి భువనగిరి, నవంబర్ 1: జిల్లాలో దారుణ హత్య ఘటన తీవ్ర కలకలం రేపింది. చౌటుప్పల్ మున్సి పాలిటీ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలో జోగిని రాళ్లబండి సుధాకర్ (48)ను గుర్తుతెలియని దుండగులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. సుధాకర్ స్వామిని కాళ్లు, చేతులు కట్టేసి హతమార్చిన నిందితులు.. అనంతరం ఆయన వద్ద ఉన్న భారీ మొత్తంలో బంగారు, వెండి ఆభరణాలను దోచుకుని పరారయ్యారు. సుమారు కిలో బంగారం, అర కిలో వెండి ఆభరణాలను అపహరించడంతో పాటు, మృతుడికి చెందిన కారును సైతం తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలకు దారితీయడంతో పాటు జిల్లావ్యాప్తంగా సంచలనంగా మారింది.హత్య అనంతరం స్వామి కారుతో పరారైన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అస్సాంకు చెందిన దుండగులుగా గుర్తించిన పోలీసులు.. వారు కారులో వెళ్తున్న క్రమంలో సిద్దిపేట సమీపంలో అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు హత్య జరిగిన విషయం తెలుసుకున్న ఎస్పీ అక్షాంష్ యాదవ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. హత్యకు గల అసలు కారణాలు ఏమిటి? నిందితులు సుధాకర్‌ను ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు? దోపిడీ కోసమే ఈ ఘాతుకానికి పాల్పడ్డారా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టే అవకాశం ఉంది. భారీ మొత్తంలో ఆభరణాల అపహరణ, మృతుడిని కాళ్లు చేతులు కట్టేసి హతమార్చిన తీరు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

సన్నబియ్యం ధరలకు కళ్లెం.. తెలంగాణలో గరిష్ఠ ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం

హైదరాబాద్:
తెలంగాణలో సన్న బియ్యం ధరల నియంత్రణకు చర్యలు రకాలను బట్టి గరిష్ఠ చిల్లర ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం నిర్దేశిత ధరల కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక కూకట్‌పల్లిలో తనిఖీలు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులుప్రతి దుకాణంలోనూ ధరల పట్టిక తప్పనిసరి తెలంగాణలో సన్న బియ్యం ధరల పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. మిల్లర్లు, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, అక్రమ నిల్వల ద్వారా ధరలను పెంచుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ రంగంలోకి దిగింది. వినియోగదారులపై అదనపు భారం పడకుండా వివిధ రకాల సన్న బియ్యంపై గరిష్ఠ చిల్లర ధరలను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది.శనివారం మిల్లర్లు, వ్యాపారులతో



నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ధరలను ఖరారు చేశారు. తాజా నిర్ణయం ప్రకారం.. బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలోకు గరిష్ఠంగా రూ.66, తెలంగాణ సోనా, ఆర్ఎన్ఆర్ రకం రూ.74, అలాగే హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకాలను రూ.79 మించి విక్రయించకూడదు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరల పట్టికను ప్రతి దుకాణంలోనూ వినియోగదారులకు కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఇటీవల మార్కెట్‌లో నాణ్యమైన సన్నబియ్యం కిలో రూ.75 నుంచి రూ.95 వరకు విక్రయిస్తున్న నేపథ్యంలో, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో తూకంలో తేడాలు, ఎంఆర్‌పీ స్టిక్కర్ల ట్యాంపరింగ్ వంటి ఉల్లంఘనలపై ఆరు కేసులు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 420తో పాటు నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

జగన్ రాజకీయ సమాధికి రాష్ట్ర ప్రజానీకం సిద్ధం: ఎమ్మెల్యే ఆదినారాయణ



కడప, నవంబర్ 01: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ రాజకీయ సమాధికి రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి పులివెందులతో సహా అన్ని చోట్లా ఘోర ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ కుట్రలు, డ్రామాల టైమ్ అయిపోయిందని ఎద్దేవా చేశారు. త్వరలోనే ప్రజాస్వామ్యం గెలవబోతోందని తెలిపారు. జమ్మలమడుగుకు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న తాను పులివెందుల్లో గూండాయిజం చేయడం ఏమిటని వైసీపీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.జగన్ అనుకూల మీడియాలో తన పేరు పదేపదే ప్రస్తావించడం సరైనా పద్ధతి కాదని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. గతంలో వైఎస్ వివేకానంద రెడ్డిని హత్య చేసి ఆ నేరం తమపై నెట్టే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు పులివెందుల్లో వాళ్లే గుండాయిజం చేసి ఆ తప్పు తమపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.11 సీబీఐ, 9 ఈడీ కేసుల్లో ఉన్న దొంగలే నీతి నిజాయితిల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేక భయంతోనే తమపై కుట్రలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

వేడెక్కిన రాజకీయ వాతావరణం – వైఎస్సార్సీపీ–టీడీపీ మధ్య తోపులాట, భారీగా వాహనాలు దగ్ధం

కడప జిల్లా : రాష్ట్రవ్యాప్తంగా పురపాలక ఎన్నికల పోలింగ్ జోరుగా సాగుతుంది. ఈ క్రమంలో పలు పట్టణాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం, తోపులాటలు జరగడంతో పోలింగ్ మరింత రసవత్తరంగా మారింది. గొడవలకు పాల్పడుతున్న వర్గాలను పోలీసులు చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెస్తున్నారు. అలానే పలు పట్టణాల్లో పోలీసులు భారీగా మోహరించారు.వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల మున్సిపాలిటీ 18 వార్డు యర్రగుడిపల్లి వద్ద వైఎస్సార్సీపీ, టీడీపీ వర్గీయుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. బూత్?ల వద్దకు వైఎస్సార్సీపీ ఏజెంట్లను అనుమతించడం లేదని ఆ పార్టీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. కడపలోని మానస కల్యాణ మండపం వద్ద ఏజెంట్ల పత్రాలను గుర్తుతెలియని వ్యక్తులు చించివేశారు. దీంతో గందరగోళం నెలకొంది.పులివెందుల సమీపంలోని ఉలిమెల గ్రామంలో 3 కార్లు, 10 బైక్‌లు, ఓ ట్రాక్టర్‌కు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. మంటల్లో 3 కార్లు, 10 బైక్‌లు, ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఉలిమెల్లకు చెందిన



మధుసూదన్‌రెడ్డి అనే వ్యక్తి తోట వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. విషయాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో అక్కడికి చేరుకుని మంటలు అదుపు చేశారు.బీటెక్ రవి గృహనిర్బంధం : పులివెందులలో టీడీపీ నాయకుడు బీటెక్ రవిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ క్రమంలో బీటెక్ రవి మాట్లాడుతూ అల్లర్లు సృష్టించడానికి జగన్ కుట్ర పన్నారని ఆరోపించారు. పెద్దఎత్తున బయట ప్రాంతాల నుంచి రౌడీలను పిలిపించారని ఇప్పటికే పలుచోట్ల రాళ్ల దాడులు చేయిస్తున్నారని అన్నారు.కాకినాడ జిల్లా సామర్లకోట మున్సిపాలిటీలోని 33వ వార్డులో ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైఎస్సార్సీపీ, జనసేన అభ్యర్థుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలింగ్ కేంద్రం వద్ద ఇరువర్గాల మధ్య మాటామాటా పెరగడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చి ఇరువర్గాలకు చెందిన వారిని పోలింగ్ కేంద్రం నుంచి పంపించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరువర్గాల వారిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిన వారిపై దాడి : అనంతపురంలోని పలు డివిజన్?లలో టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయల మధ్య స్వల్ప గొడవలు చోటుచేసుకున్నాయి. 38వ డివిజన్ పరిధిలో టీడీపీ నేతలు గుర్తుతెలియని వ్యక్తులతో దొంగ ఓట్లు వేయిస్తున్నారంటూ వైఎస్సార్సీపీ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిన వారిపై వెంబడించి దాడి చేశారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. నుంచి పంపించేశారు. 40వ డివిజన్ పరిధిలో వైఎస్సార్సీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించడానికి రాగా టీడీపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు.పుర ఎన్నికల సందర్భంగా కర్నూలు జిల్లా ఆదోనిలో 34వ వార్డు పరిధిలో వైఎస్సార్సీపీ-టీడీపీ శ్రేణుల మధ్య వాగ్వాదం జరిగింది. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారంటూ ఇరుపార్టీల కార్యకర్తలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ఘర్షణకు దిగారు అప్రమత్తమైన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. అక్కడ్నుంచి పంపేయడంతో వివాదం సద్దుమణిగింది.

అర్నబ్ తుపాను నష్టం రూ.4,764 కోట్లు కేంద్ర బృందానికి నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం

అమరావతి:తుపాను నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నివేదిక రూపొందించి శనివారం కేంద్ర బృందానికి అందించింది. అర్నబ్ తుపానుతో రూ.4,764 కోట్లు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక నివేదికలో వివరించారు. 3.75 లక్షల హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు నష్టం జరిగిందని 3,365 కిలోమీటర్ల పరిధిలో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారులు కోతకు గురయ్యాయని తెలిపారు. వేర్వేరు ఘటనల్లో 9 మంది మృతి చెందారని రాష్ట్ర బృందం కేంద్ర బృందానికి నివేదించింది.అర్నబ్ అతితీవ్ర తుపాను రాష్ట్రంలో పెను బీభత్సమే సృష్టించిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందానికి నివేదించింది. అక్టోబరు 26 నుంచి 3 రోజుల పాటు 16 జిల్లాల్ని వణికించిన అర్నబ్ వివిధ రంగాలకు రూ.4,764 కోట్ల నష్టాన్ని మిగిల్చిందని నివేదికలో తెలిపింది. వరి, ఉద్యానపంటలు నేలమట్టమయ్యాయని వలలు, పడవలు దెబ్బతిన్నాయని, రోడ్లు కోతకు గురయ్యాయని వివరించింది. అన్ని రంగాలనూ అతలాకుతలం చేసిన అర్నబ్ వేర్వేరు ఘటనల్లో 9 మందిని బలి తీసుకుందని కేంద్ర బృందానికి తెలిపింది. ఎల్‌నినో నేపథ్యంలో ప్రతికూల పరిస్థితుల్లో సాగు చేస్తున్న రాష్ట్ర రైతాంగం అర్నబ్ ధాటికి అతలాకుతలమైందని 2,253 గ్రామాల్లోని 3.33లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని అధికారులు ప్రాథమిక అంచనాల్లో తేల్చారు. 4.63లక్షల మంది రైతులకు పెట్టుబడి రాయితీగా రూ.520 కోట్లు చెల్లించాలని 2.70లక్షల ఎకరాల్లో వరి దెబ్బతిందని వివరించారు.216 మండలాల్లోని



1,318 గ్రామాల్లో ఉద్యాన పంటల్నీ అర్నబ్ తుపాను తుడిచిపెట్టిందని 80,822 మంది రైతులకు చెందిన 23,383 హెక్టార్లలో కొబ్బరిచెట్లకు తీవ్రనష్టం వాటిల్లిందని ప్రాథమిక నివేదికలో స్పష్టం చేసింది. రూ.739 కోట్ల పెట్టుబడి రాయితీ చెల్లించాలని అంచనా వేసినట్లు వివరించింది. అరటి 15,600 హెక్టార్లు, కూరగాయ పంటలు 4,036, కొబ్బరి 1,243, బొప్పాయి 716 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని తెలిపింది. అలాగే 8 జిల్లాల్లో 2,366 పడవలు ధ్వంసమయ్యాయని 3,308 వలలు దెబ్బతిన్నాయని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందానికి వివరించింది. 4,795 హెక్టార్లలో ఆక్వా చెరువులకు నష్టం జరిగిందని, పశ్చిమగోదావరి జిల్లాలో రూ.70.46 కోట్లు, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రూ.12 కోట్ల మేర నష్టం జరిగిందని వివరించింది. 10 జిల్లాల్లో 272 పశువులు చనిపోయాయని రూ.1.52 కోట్ల పరిహారం చెల్లించాలని తేల్చామని కేంద్ర బృందానికి వివరించారు.948 గ్రామాలపై అతితీవ్ర ప్రభావం : గుంటూరు నుంచి శ్రీకాకుళం వరకు 16 జిల్లాల్లోని 948 గ్రామాలపై అతితీవ్ర తుపాను ప్రభావం చూపిందన్న నివేదికలో తెలిపిన అధికారులు 6 లక్షల 257 మంది ప్రభావితం అయ్యారని నివేదించారు. 81,306 మందిని పునరావాస శిబిరాలకు తరలించారని తీవ్రగాలులకు 6,659 ఇళ్లు ధ్వంసమయ్యాయని మొత్తం రూ.16.51 కోట్ల నష్టం జరిగిందని కోనసీమ జిల్లాలోనే 6,328 ఇళ్లు దెబ్బతిన్నాయని కేంద్ర బృందానికి చెప్పారు. తీరం దాటేటప్పుడు వీచిన గాలుల ధాటికి ఈపీడీసీఎల్ పరిధిలో 4,999 గ్రామాలు, సీపీడీసీఎల్ పరిధిలో 1,267 గ్రామాల్లో అంధకారం నిండిందన్న రాష్ట్ర అధికారులు 31.46లక్షల గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్తు సర్వీసులకు సరఫరాపై ప్రభావం పడిందని, ఇంధన రంగానికి 1,233 కోట్ల నష్టం వాటిల్లిందని వివరించారు.రహదారులు భవనాలశాఖ పరి కలిగిందని తెలిపారు. అత్యధికంగా పశ్చిమగోదావరి జిల్లాలో 552 కిలోమీటర్లు, కోనసీమ జిల్లాలో 396 కిలోమీటర్ల పరిధిలో నష్టం జరిగిందని తెలిపారు. తాత్కాలిక, శాశ్వత పునరుద్ధరణ పనులకు రూ.1,439 కోట్లు అవసరమని అంచనా వేశారు. పంచాయతీరాజ్‌శాఖ పరిధిలోని 917 కిలోమీటర్ల విస్తీర్ణంలోని రోడ్లు దెబ్బతిన్నాయని పునరుద్ధరణకు 184.60 కోట్లు అవసరమని తెలిపారు. 70 తాగునీటి పథకాలపై ప్రభావం పడిందని పేర్కొన్నారు.

అనంతపురం 45వ డివిజన్‌లో ఉద్రిక్తత.. రాళ్ల దాడిలో టీడీపీ నేతలకు గాయాలు



అనంతపురం, నవంబర్ 01: రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో అనంతపురంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. నగర పాలక సంస్థ పరిధిలోని 45వ డివిజన్‌లో వైసీపీ నేతలు రెచ్చిపోయారు. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఎన్నికల సామాగ్రిని ధ్వంసం చేసి దౌర్జన్యానికి దిగారు. దొంగ ఓట్లు వేస్తూ రిగ్గింగ్‌కు తెగబడ్డారు. వారిని టీడీపీ నేతలు అడ్డుకోబోయారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ మూకలు.. వారిపై రాళ్లతో దాడికి దిగారు.
వైసీపీ నేతల దాడిలో ఇద్దరు టీడీపీ నేతలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. పోలింగ్ జరుగుతున్న వేళ.. వైసీపీకి చెందిన కార్పొరేటర్ అభ్యర్థి అనిల్ రెడ్డి పులివెందుల నుంచి భారీగా జనాన్ని తెప్పించుకున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. పోలింగ్ కేంద్రంలోకి అనిల్ రెడ్డి చొరబడి రిగ్గింగ్‌కు పాల్పడ్డారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

బంగాళాఖాతంలో 'మురసు' తుఫాన్.. ప్రస్తుత పరిస్థితి ఇది.

అమరావతి, నవంబరు 1: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుఫాన్ క్రమంగా బలపడుతోంది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 27 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న ఈ తుఫాన్.. ప్రస్తుతం చెన్నైకి 480 కిలోమీటర్లు, నెల్లూరుకు 550 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 560 కిలోమీటర్లు, ఒంగోలుకు 600 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 610 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.తుఫాన్ సోమవారం ఉదయానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా బలపడే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము మధ్య నెల్లూరు-నరసాపురం మధ్య తీరాన్ని దాటే అవకాశముందని అంచనా వేసింది. తుఫాన్ ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.సోమవారం నాడు కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.



పోలింగ్ కేంద్రాల్లో వైసీపీ ఏజెంట్లుగా రౌడీషీటర్లు

కర్నూలు, నవంబర్ 1:
కర్నూలులోని టంగుటూరి ప్రకాశం పంతులు స్కూల్‌లో మంత్రి టీజీ భరత్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కర్నూలులో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, సజావుగా జరుగుతోందని మంత్రి తెలిపారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారంటూ ప్రశంసించారు. చిన్నచిన్న అవాంఛనీయ ఘటనలకు వైసీపీ నాయకులే కారణమని ఆరోపించారు. సందర్భంగా మంత్రి టీజీ భరత్ వైసీపీ నాయకుల తీరుపై మండిపడ్డారు. 'పోలింగ్ కేంద్రాల్లో రౌడీషీటర్లను ఏజెంట్లుగా కూర్చోబెట్టి ఓటర్లను భయపెట్టేందుకు వైఎస్ఆర్‌సీపీ ప్రయత్నిస్తోంది. మరోవైపు నిబంధనలు పాటించకుండా ఆ పార్టీ నేతలు ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల నిబంధనలు



అందరికీ సమానమే. వాటిని ప్రతి ఒక్కరూ పాటించాలి' అని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నాయకుల రెచ్చగొట్టే చర్యలను కూటమి కార్యకర్తలు ఎంతో సహనంతో ఎదుర్కొంటున్నారని మంత్రి చెప్పారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు.కర్నూలులో ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని భరత్ అన్నారు. 'ప్రతి ఓటరూ ఉత్సాహంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. కర్నూలులో 55 నుంచి 60 శాతం పోలింగ్ నమోదవుతుందని ఆశిస్తున్నాం. ప్రజలంతా ఎన్నికల సరళిని గమనిస్తున్నారు. ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాం. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి. ప్రజల తీర్పే అంతిమం' అని ఆయన వెల్లడించారు.

రాబోయే 48 గంటలు కీలకం.. బెంగళూరులో రాప్తాడు బాలికను పరామర్శించిన మంత్రి లోకేశ్

అమరావతి:రాప్తాడు పాఠశాలలో దుండగుడి దాడిలో అత్యంత దారుణంగా గాయపడిన పదో తరగతి విద్యార్థినిని ఆంధ్రప్రదేశ్ విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించిన బాలికను ఆయన ఆదివారం స్వయంగా వెళ్లి చూశారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, బాలిక సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకునే వరకు అయ్యే పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ



సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు."రాప్తాడులో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఇలాంటివి జరగాల్సింది కాదు. విషయం తెలిసిన వెంటనే పోలీసు, ఆరోగ్య శాఖలను అప్రమత్తం చేశాను. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు దాదాపు 8 గంటల పాటు శ్రమించి బాలికను విషమ పరిస్థితి నుంచి గట్టెక్కించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించాం. ప్రస్తుతం బాలికను ఐసీయూకి తరలించారు. రాబోయే 48 గంటలు చాలా కీలకం. మనందరి ప్రార్థనలు ఆ బిడ్డకు ఎంతో అవసరం. ఆమె మన బిడ్డ, మనందరి మద్దతుతో సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలి" అని లోకేశ్ ఆకాంక్షించారు.ఈ ఘటనపై ప్రభుత్వం చాలా తీవ్రంగా స్పందించిందని లోకేశ్ స్పష్టం చేశారు. "పాఠశాలలో 'భవిత' సెంటర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆ నిర్మాణ పనులకు వచ్చే కార్మికుడి ముసుగులో దుండగుడు పాఠశాలలోకి ప్రవేశించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఇది కచ్చితంగా భద్రతా లోపమే. ప్రధానోపాధ్యాయుడి అనుమతి తప్పనిసరి. కానీ ఇక్కడ నిర్మాణ పనుల వల్ల ఈ లోపం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటాం" అని వివరించారు. దాడిని అడ్డుకునే క్రమంలో గాయపడిన మరో బాలిక అనంతపురంలో చికిత్స పొందుతోందని, ఆమె క్షేమంగా ఉందని తెలిపారు. బాధితురాలి గుర్తింపును గోప్యంగా ఉంచాలని, ఆమె కోలుకునే క్రమంలో మీడియా కూడా సహకరించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

ఫేక్ జగన్, ఫేక్ షెడ్యూల్.. వైసీపీ ఫేక్ ప్రచారం

అమరావతి:"ఫేక్ జగన్, ఫేక్ షెడ్యూల్ ఇచ్చి ఫేక్ ప్రచారం చేస్తున్నారు" అంటూ పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి వైఎస్ జగన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఓటు వేయడా నికి పులివెందుల వచ్చిన జగన్, తన అనుచ రులతో దౌర్జన్యాలు చేయించి, తిరిగి టీడీపీపైనే నిందలు వేస్తున్నారని ఆయన ఆరోపించారు. యథేచ్ఛగా రిగ్గింగ్‌కు పాల్పడుతున్న వైసీపీకి ప్రజా స్వామ్యం గురించి మాట్లాడే అర్హతే లేదని ఒక వీడియో సందేశం ద్వారా



ధ్వజమెత్తారు. హెలికాప్టర్ ల్యాండింగ్ వివాదంపై బీటెక్ రవి స్పందిస్తూ, "పోలీసులకు తప్పుడు హెలికాప్టర్ షెడ్యూల్ ఇచ్చింది జగన్ రెడ్డి. నిర్ణీత సమయం కంటే ముందే వచ్చినా పోలీసులు ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. అయినా, హెలికాప్టర్ ల్యాండింగ్‌కు , ఇంధన ం అయిపోవడంతో అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చిందని సాక్షి మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారు.

ఎన్నికల్లో ఓటమి పాలైన నిరాశతో ప్రజాస్వామ్య సంస్థలపై కాంగ్రెస్ దాడి

న్యూ ఢిల్లీ :ఎన్నికల్లో ఓటమి పాలైన నైరాశ్యంతో కాంగ్రెస్ ప్రజాస్వామ్య సంస్థలపై దాడి చేస్తోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ విమర్శించారు. వంశపారంపర్య పాలనను కాంగ్రెస్ ప్రోత్సహిస్తోందని, రాజ్యాంగ పరిరక్షకులుగా నటిస్తూ దాని నిబంధనలను బలహీనపరుస్తోందని ఆరోపించారు. విదేశీ శక్తుల ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశంలో అస్థిరతను సృష్టించడానికి ప్రతిపక్షం ప్రయత్నిస్తోందని విమర్శించారు. 'ఇండీ' కూటమి ర్యాలీకి పోటీగా హరియాణాలో అధికార బీజేపీ చేపట్టిన ర్యాలీ పాల్గొన్న ఆయన ఈ మేరు వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టేందుకు 'లోక్‌తంత్ర్ బచావో, అరాచక్ హటావో' పేరిట బీజేపీ ర్యాలీలు నిర్వహించింది. ఈ క్రమంలోనే రోహ్‌తక్‌లోని ఛోటూరామ్ పాలిటెక్నిక్ గ్రౌండ్ నుంచి మోడల్ టౌన్‌లోని డి-పార్క్ వరకు నితిన్ నబిన్



పాదయాత్ర చేపట్టారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. 'కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లే రాజ్యాంగాన్ని చించివేశారు' కాంగ్రెస్ ప్రజా తీర్పును పొందడంలో విఫలమై రాజ్యాంగ సంస్థలను నిందిస్తోందని నితిన్ నబిన్ ఆరోపించారు. అదే సమయంలో పార్టీ అంతర్గత ప్రజాస్వామ్య పనితీరును ప్రశ్నించారు. "ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లను వేసి ఎవరు పాలించాలో తీర్పు ఇస్తారు. మీకు ఆ తీర్పు కాంగ్రెస్?కు అనుకూలంగా రాలేదు. ఫలితంగా, మీరు నిరాశ, నిస్పృహలతో నిండిపోయారు. దీంతో రాజ్యాంగ సంస్థలను నిందిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులకు నిజంగా ధైర్యం ఉంటే ముందుగా తమ సొంత పార్టీలో కొనసాగుతున్న 'రాచరికం', రాహుల్ గాంధీ వంశపారంపర్య పాలనను కూల్చివేసి, దాని స్థానంలో ప్రజాస్వామ్యాన్ని స్థాపించాలి. కాంగ్రెస్‌లో ఒకే కుటుంబ పాలనకు మాత్రమే చోటు ఉన్నట్లు కనిపిస్తోంది. రాహుల్ గాంధీ లేదా ఆయన కుటుంబం చెప్పిందే వేదం అనే విధంగా కాంగ్రెస్ నాయకులు పనిచేస్తున్నారు. ఈ దేశ చట్టాలు కూడా రాహుల్ గాంధీ ఇషా ్టనుసారం రూపొందించాలని వారు నమ్ముతారు. రాజ్యాంగం ప్రతి మన దగ్గర ఉంది, కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లే దాని పేజీలను చించివేశారు." అని రాహుల్ అన్నారు.మరోవైపు ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ వైఖరిని లక్ష్యంగా చేసుకుని నితిన్ నబిన్ విమర్శలు గుప్పించారు. దేశ ఓటర్ల కంటే చొరబాటుదారులపైనే ఆ పార్టీకి ఎక్కువ నమ్మకం ఉందని ఆరోపించారు. "కాంగ్రెస్‌కు దేశంలోని 140 కోట్ల మంది ప్రజలపై నమ్మకం లేదు. మరి ఇంకెవరిపై నమ్మకం ఉంచుతారు? 3 కోట్ల మంది చొరబాటుదారులపైనా! రాహుల్ గాంధీ అసలు మీ ఉద్దేశం ఏమిటి? మీరు ప్రజాస్వామ్యాన్ని ఎందుకు సవాలు చేస్తున్నారు ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పు సర్వోన్నతమైనది. ప్రజలు తమ ఓట్లను వేసినప్పుడల్లా మీరు ఓటమిని చవిచూశారు. ప్రమాదంలో ఉందని అంటారు. ఇది ఎలాంటి ద్వంద్వ వైఖరి? గాంధీ కుటుంబం ఆదేశాల ప్రకారం ప్రజాస్వామ్యాన్ని నడపాలని కోరుకుంటున్నారనే విషయం స్పష్టమవుతోంది. కానీ ప్రజాస్వామ్యం దేశ రాజ్యాంగం ద్వారానే పాలన జరగాలి." అని నబిన్ అన్నారు.

పట్టాలెక్కిన బెంగళూరు-ముంబై వందే భారత్ స్లీపర్ రైలు.



బెంగళూరు: బెంగళూరు-ముంబై వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదివారం జెండా ఊపి దీనిని ప్రారంభించారు. 16 కోచ్‌లు ఉన్న ఈ రైలు బెంగళూరులోని సర్ ఎం. విశ్వేశ్వరయ్య టెర్మినల్ (ఎస్ఎంవీటీ) నుంచి బయలుదేరింది. (ఝఅఎవ దీష్ఝుతీఫ్ ూశ్రీవవజూవతీ ుతీఫుఅఅ) సోమవారం ఉదయం 6.15 గంటలకు ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్‌కు ఇది చేరుకుంటుంది. కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయ మంత్రులు వి. సోమన్న, శోభా కరంద్లాజె, పార్లమెంటు సభ్యులు తేజస్వి సూర్య, పి.సి. మోహన్, సి.ఎన్. మంజునాథ్ సహా పలువురు ప్రముఖులు ఈ రైలు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు.కాగా, బెంగళూరు నుంచి ముంబైకి రాత్రి వేళ నడిచే, ప్రయాణికులకు నిద్రించే సౌకర్యం ఉన్న వందే భారత్ స్లీపర్ రైలు నంబర్ 27652 సోమవారాలు తప్ప వారానికి ఆరు రోజులు అందుబాటులో ఉంటుంది. నవంబర్ 2 నుంచి రెగ్యులర్‌గా ఎస్ఎమ్‌వీటీ బెంగళూరు స్టేషన్ నుంచి రాత్రి 7:45 గంటలకు బయలుదేరుతుంది. మరునాడు ఉదయం 11:55 గంటలకు సీఎస్ఎమ్‌టి ముంబైకి చేరుతుంది. ఈ రైలు అనంతపురం, గుంతకల్, రాయచూర్, యాద్గిర్, కలబురగి, షోలాపూర్, పూణె, కళ్యాణ్ రైల్వే స్టేషన్లలో ఆగుతుంది.మరోవైపు ముంబై-బెంగళూరు మార్గంలో నవంబర్ 3న అధికారికంగా ఈ రైలు ప్రారంభమవుతుంది. తిరుగు ప్రయాణంలో, రైలు నంబర్ 27651 రాత్రి 8:10 గంటలకు సీఎస్ఎంటీ ముంబై స్టేషన్ నుంచి బయలుదేరుతుంది.బెంగళూరుకు చేరుకుంటుంది. ఈ రైలు మంగళవారాలు తప్ప వారానికి ఆరు రోజులు నడుస్తుంది.

బహిరంగంగా మద్యం తాగడాన్ని అడ్డుకున్న హోమ్ గార్డు.. కొట్టి చంపిన ముగ్గురు వ్యక్తులు

చెన్నై: బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీస్ సిబ్బంది హెచ్చరించారు. ఒక గుడి సమీపంలో వారు మళ్లీ మద్యం సేవిస్తూ కనిపించడంతో అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ ముగ్గురు వ్యక్తులు ఒక హోమ్ గార్డును కొట్టి చంపారు. తమిళనాడులోని అరియలూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 29న రాత్రి వేళ తలవాయి పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ రాజకన్ను, హోమ్ గార్డు వెంకటేశన్ పెట్రోలింగ్ విధుల్లో ఉన్నారు. ఒక ప్రైవేట్ సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవిస్తూ కనిపించారు. పోలీసులు వారిని హెచ్చరించారు. అక్కడి నుండి వెళ్లిపోవాలని చెప్పారు. కాగా, తెల్లవారుజామున ఆ ముగ్గురు వ్యక్తులు వినాయక ఆలయం సమీపంలో మద్యం తాగుతూ మళ్లీ కనిపించారు. కానిస్టేబుల్ రాజకన్ను, హోమ్‌గార్డు వెంకటేశన్ వారిని ప్రశ్నించగా ఆ ముగ్గురు వ్యక్తులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. కానిస్టేబుల్‌ను నిర్బంధించి హోమ్‌గార్డ్ వెంకటేశన్‌పై దాడికి పాల్పడ్డారు. ఆయన తల, ముఖంపై పదేపదే కొట్టారు. తీవ్రంగా గాయపడిన వెంకటేశన్ అక్కడ స్పృహ



తప్పి పడిపోయారు. ఆ తర్వాత ఆ ముగ్గురు వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు.సెందురై ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. తీవ్రంగా గాయపడిన హోమ్‌గార్డు వెంకటేశన్‌ను మొదట తిరుచిరాపల్లిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం తంజావూరు మెడికల్ కాలేజీ ఆసుపత్రికి షిఫ్ట్ చేయగా చికిత్స పొందుతూ ఆయన మరణించాడు. దీంతో నిందితులైన సిలప్పనూరు గ్రామానికి చెందిన మధివనన్, తమరైకన్నన్, పరిధిని అక్టోబర్ 31న పోలీసులు అరెస్ట్ చేశారు. వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఈసీని అడ్డుపెట్టుకుని బీజేపీ విజయం- మోదీని సాగనంపాలి, రాజ్యాంగాన్ని కాపాడాలి:

న్యూ ఢిల్లీ :గతంలో విపక్షాలను భయపెట్టేందుకు సీబీఐ, ఈడీ, ఐటీలను వాడుకున్న బీజేపీ, ఇప్పుడు వాటితో పనిజరగకపోవడంతో ఏకంగా ఎన్నికల సంఘాన్ని వాడుకుంటోందని కాంగ్రెస్ అధ్య క్షుడు ఖర్గే ఆరోపించారు. దిల్లీలోని రామ్?లీలా మైదానంలో ఇండీ కూటమి చేపట్టిన 'చలో దిల్లీ' సభలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను మోదీ, అమిత్ షాలు కాపాడుతున్నారని, ఆయన కోసం ఎంతోవ ుందిని జైలులో పెడుతున్నారని ఆరోపించారు. సీఈసీని అడ్డుపెట్టుకునే బీజేపీ పలు రాష్ట్రాల ఎన్నికల్లో గెలిచిందని విమర్శించారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు మోదీని సాగనంపాలని పిలుపునిచ్చిన ఖర్గే, "మోదీ హఠావో దేశ్ బచావో" అని నినదించారు .యూపీలో అభివృద్ధి శూన్యం: అఖిలేశ్ రాజ్యాం గాన్ని కాపాడుకోవాలనే తపన దేశంలోని అందరిలో కనిపిస్తోందని సమాజ్ వాదీ పార్టీ అధినేత



అఖిలేశ్ యాదవ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో బీజేపీ ప్రజలను మోసం చేస్తోందని, యూపీలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఒక్క ఉత్తర్‌ప్రదేశ్‌లోనే 1.17 కోట్ల మంది ఓట్లను తొలగించారని ఆరోపించిన ఆయన, బీజేపీ ప్రజల మద్దతుతో కాకుండా ఎన్నికల సంఘం సహకారంతోనే గెలుస్తోందని మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో వ్యతిరేక ఓట్లను తొలగించి అనుసరించిన విధానాన్నే దేశమంతా అమలు చేయాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. యూపీ ఉపఎన్నికల్లో బీజేపీ ఎన్నో అక్రమాలకు పాల్పడిందని, ప్రజలను భయపెట్టి ఓటు వేయకుండా చేశారని అఖిలేశ్ ఆరోపించారు. మహాభారతంలో శకుని పాత్రను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పోషిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాముడి గుడి విరాళాలను సైతం బీజేపీ చోరీ చేసిందని ఆరోపించిన అఖిలేశ్, బీజేపీ పతనం యూపీ ఎన్నికలతోనే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు.'జ్ఞానేశ్‌ను సాగనంపితేనే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోగలం' బంగాల్‌లో ఎన్నికల వ్యవస్థను, అధికార యంత్రాంగాన్ని బీజేపీ హైజాక్ చేసి పూర్తిగా ఓట్ల చోరీకి పాల్పడిందని తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగబద్ధ సంస్థలను లూటీ చేస్తోందని ఆమె మండిపడ్డారు. ముందుగా జ్ఞానేశ్‌ను సాగనంపితేనే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోగ లమని స్పష్టం చేసిన ఆమె, రామ్‌లీలా మైదానం వేదిక నుంచే 'బీజేపీ హఠావో' ప్రతిజ్ఞ తీసుకో వాలని పిలుపునిచ్చారు. మరోవైపు, పేదలు, మైనార్టీలకు ఓట్లు లేకుండా చేయాలని బీజేపీ చూస్తోందని ఎన్నికల్లో భారీ మెజా ర్టీతో గెలిస్తే, రాజ్యాంగాన్ని మార్చాలని చూశా రని తీవ్ర ఆరోపణలు చేశారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్, సర్?కు వ్యతిరేకంగా ఇండియా కూట మి రామ్‌లీలా మైదానంలో చలో దిల్లీ సభ నిర్వహించింది. ఖర్గే నివాసం నుంచి ప్రతిపక్ష పార్టీల అగ్రనేతలంతా ఓపెన్ టాప్ వాహనంలో సభాస్థ లికి చేరుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిగా వచ్చిన ప్రతిపక్ష పార్టీల శ్రేణులతో రామ్‌లీలా మైదానం నిండిపోయింది. ఈ ర్యాలీ నేపథ్యంలో దిల్లీ పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు

ప్రజల గొంతుకను కాపాడేందుకే విపక్షాల పోరాటం

న్యూ ఢిల్లీ :కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్ఞానేశ్‌తో పాటు ఇతరులను జవాబుదారీతనం నుంచి తప్పించుకోనివ్వమని హెచ్చరించారు. భవిష్యత్తులో వీరంతా భారత ప్రజల ప్రతినిధుల ఎదుట జవాబు చెప్పాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. దేశంపై జరుగుతున్న దాడిలో సీఈసీ కేవలం ఒక భాగస్వామి మాత్రమేనని ఆరోపించారు. రాజ్యాంగాన్ని, ప్రజల గొంతుకను కాపాడేందుకు ప్రతిపక్షాలు నిరంతరం పోరాడుతున్నాయని అన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష కూటమి చేసిన 'ప్రజా అభిశంసన' తీర్మానం సందర్భంగా రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.'దేశంలో రాజకీయ పరిస్థితులు మారుతున్నాయ్'"మేము మిమ్మల్ని (జ్ఞానేశ్, ఇతర అధికారులనుద్దేశించి) తప్పించుకోనివ్వం. దేశంపై దాడికి పాల్పడిన వారందరినీ ఉద్దేశించి నేను మాట్లాడుతున్నాను. దేశంలో రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. రాజ్యాంగాన్ని, ప్రజల గొంతుకను కాపాడేందుకు విపక్షాలు నిరంతరం పోరాడుతున్నాయి. మేము



చెడ్డవాళ్లం . కానీ రాజ్యాంగాన్ని, దేశ ప్రజల గొంతుకను కచ్చితంగా కాపాడుకుంటాం. జ్ఞానేశ్ కుమార్‌ను కేవలం అభిశంసించడమే కాకుండా, ఆయనపై దేశద్రోహం వంటి ఆరోపణలతో కోర్టులో విచారణ జరగాలి. అప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుంది."

– రాహుల్ గాంధీ, లోక్‌సభలో విపక్షనేత

దేశంలోని మొత్తం ఓటర్లలో 15 శాతానికి సమానమైన 13.3 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఎస్ఐఆర్ పేరిట తొలగించారని రాహుల్ ఆరోపించారు. "అంటే ప్రతి ఏడుగురు భారతీయులలో ఒకరి పేరును ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. గత లోక్‌సభ ఎన్నికల్లో వీరంతా ఓటు వేసి ఉండొచ్చు. అప్పట్లో ప్రతిపక్షానికి, అధికార పక్షానికి మధ్య ఉన్న ఓట్ల తేడా కేవలం 3శాతం మాత్రమే. ఇప్పుడు ఎన్నికల సంఘమే స్వయంగా ఆ ఓటర్లలో 15శాతం మంది అసలు ఓటు వేసి ఉండకూడదని చెబుతోంది. అంటే 2024 లోక్‌సభ ఎన్నికలు చట్టవిరుద్ధమని, ఆ ఎన్నికల ద్వారా లోక్‌సభలోకి ప్రవేశించిన బీజేపీ సభ్యుల ప్రవేశం కూడా చట్టవిరుద్ధమేనని ఈసీ పరోక్షంగా అంగీకరిస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు.జ్ఞానేశ్ ఎక్కువ కాలం సీఈసీగా కొనసాగలేరు : రాహుల్ఎస్ఐఆర్‌లో అక్రమాలకు సంబంధించి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాల వద్ద తగినన్ని ఆధారాలు ఉన్నాయని రాహుల్ చెప్పారు. జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా ఎక్కువ కాలం కొనసాగలేరని అన్నారు. జ్ఞానేశ్‌కు వ్యతిరేకంగా తాము సేకరించిన ఆధారాలను బయటపెట్టిన తర్వాత కూడా బీజేపీ ఆయనను ఆ పదవిలో ఉంచాలని పట్టుపడితే అప్పుడు ఆ పార్టీ అసలు ఉద్దేశ్యం ఏమిటో స్పష్టమవుతుందన్నారు. దిల్లీలో నిర్వహించిన 'మాక్ పార్లమెంట్' సమావేశాన్ని కేవలం ఎంపీలు, పౌరుల సమావేశంగా మాత్రమే కాకుండా ఎన్నికల ప్రక్రియను దెబ్బతీయడంలో భాగస్వాములైన వారందరికీ వ్యతిరేకంగా ప్రయోగించే ఒక రాజకీయ ఆయుధంగా చూడాలని రాహుల్ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్నికల వ్యవస్థను దెబ్బతీసిన వారిలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఉన్నారని ఆరోపించారు.కూటమిలోని పార్టీల ప్రతినిధులు కూర్చోవడానికి ేఆ తర్వాత రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, పౌర సమాజ సంస్థలను ఏకతాటిపైకి తెచ్చే ర్యాలీని చేపట్టాలని విపక్షాలు నిర్ణయించాయి.

దాడులు ఆపితే ఒక బిలియన్ డాలర్‌లు ఇస్తాం. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

సౌదీ :సౌదీ అరేబియా హౌతీ తిరుగుబాటుదారులమధ్య దాడులతో పశ్చిమాసియా లో ఘర్షణలు తీవ్రస్థాయికి చేరాయి. సౌదీలోని మౌలిక సదుపాయాలు, చమురు క్షేత్రాలను హౌతీలు డ్రోన్‌లు, క్షిపణులతో టార్గెట్ చేస్తుండటంతో సంపన్న దేశం తీవ్ర ఆర్థిక, ప్రాణ నష్టాలను చవిచూస్తున్నది. హర్మూజ్ జలసంధి లో ట్యాంకర్లపై ఇరాన్ చేస్తున్న దాడులవల్ల గల్ఫ్ దేశాల నుంచి చమురు ఎగుమతులకు కూడా అంతరాయం కలుగుతున్నది.దేశంలోని విమానాశ్రయాలు, చమురు కేంద్రాలపై దాడులు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఎట్టకేలకు హూతీలతో రాజీకొచ్చారు. కాల్పుల విరమణ కోసం ఇరాన్ మధ్యవర్తిత్వంతో తిరుగుబాటుదారులకు ఓ ఆఫర్ ఇచ్చారు. హౌతీలు తమ దేశంపై దాడులను పూర్తిగా ఆపితే 1 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.9,500 కోట్లు) ఇస్తామని సౌదీ యువరాజు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మొత్తాన్ని ఇరాన్ ద్వారానే హూతీలకు అందించే అవకాశం ఉంది.ఈ మేరకు ఇజ్రాయెల్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ఒప్పందం కోసమే ఇటీవల సౌదీ రక్షణ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్ టెహ్రాన్‌కు వెళ్లినట్లు సమాచారం. ఆయన వచ్చిన సైనిక రవాణా విమానంలోనే హౌతీలకు ఇవ్వదలిచిన మొత్తం డబ్బును తీసుకువచ్చినట్లు తెలుస్తున్నది. అయితే ఈ విషయాన్ని సౌదీ అధికారులు ధ్రువీకరించాల్సి ఉంది. ఇరాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన శాంతి చర్చల్లో టర్కీ ఇంటెలిజెన్స్ చీఫ్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, ఐఆర్‌జీసీ సీనియర్ అధికారులు పాల్గొన్నట్లు తెలిసింది.



ప్రాపర్టీపై వివాదం.. హోటల్‌లో అయిదుగురి కాల్చివేత

గౌహతి:



అస్సాంలోని గౌహతిలో దారుణం జరిగింది. ఓ హోటల్‌లో అయిదురు కాల్చివేతకు గురయ్యారు. ప్రాపర్టీ ఓనర్, లీజ్‌హోల్డర్ మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. హోటల్ బిలాస్ ఇన్‌లో రాత్రి 9 గంటలకు కాల్పులు జరిగాయి. అస్సాం పోలీసు ప్రధాన కార్యాలయానికి 2 కిలోమీటర్ల దూరంలో జరిగింది. ఆరుగురికి బుల్లెట్ గాయాలు కాగా, దాంట్లో అయిదుగురు మృతిచెందినట్లు పోలీసు కమీషనర్ పార్థసారథ మహంత తెలిపారు. నిందితుడిని గణకంట గగోయ్‌గా గుర్తించారు. ప్రాపర్టీ లీజ్‌హోల్డర్ అతను. ఘటన జరిగిన గంటలోనే అతన్ని పల్టన్ బజార్ ఏరియాలో అదుపులోకి తీసుకున్నారు. .32 బోర్ లైసెన్స్ పిస్తోల్‌ను వాడారు. దాన్ని సీజ్ చేశారు. కేసులో దర్యాప్తు జరుగుతున్నది. హోటల్ లీజు అగ్రిమెంట్ అంశంలో గొడవ జరిగిందని, ప్రాపర్టీ వివాదం నేపథ్యంలో ఫైరింగ్ జరిగినట్లు మహంత్ తెలిపారు. మృతిచెందిన అయిదుగురు వ్యక్తులు హోటల్ ఓనర్‌కు సంబంధితులే. దాంట్లో నలుగురు ఒకే కుటుంబసభ్యులు. ఏడాది క్రితం గగోయ్ హోటల్‌ను లీజుకు తీసుకున్నాడు.

ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు- ఫారం 6లో మార్పు పిటిషన్లపై విచారణ

న్యూ ఢిల్లీ ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు సుప్రీంకోర్టు 10 రోజుల గడువు ఇచ్చింది. ఎస్ఐఆర్ చట్ట నిబంధనలకు అనుగుణంగానే చేపట్టామని, ఈ ప్రక్రియకు సంబంధించిన నిర్ణయాలను ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యులూ ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన అఫిడవిట్‌లో పేర్కొంది. మరోవైపు, బిహార్‌లో ఎస్ఐఆర్ సందర్భంగా ఓటరు నమోదు కోసం ఉపయోగించే ఫారం-6లో సుప్రీంకోర్టు అనుమతి లేకుండానే మార్పులు చేశారన్న ఆరోపణలపై దాఖలైన తాజా పిటిషన్‌పైనా ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల సంఘం సోమవారం రాత్రి దాఖలు చేసిన అఫిడవిట్‌పై పది రోజుల్లోగా ప్రత్యుత్తర అఫిడవిట్ సమర్పించాలని తొలి పిటిషనర్ రాకేశ్ కుమార్ సింగ్ తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని అంశాలను



పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యురాలు దోలా సేన్ దాఖలు చేసిన మరో పిటిషన్‌పై ఎన్నికల సంఘం, ఇతర సంబంధిత పక్షాలకు కూడా ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.ఫారం-6లో మార్పులపై వివాదంబిహార్ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఫారం-6లో మార్పులు చేశారంటూ దోలా సేన్ తన పిటిషన్‌లో ఆరోపించారు. ఆమె తరఫున సీనియర్ న్యాయవాది, ఎంపీ మేనకా గురుస్వామి వాదనలు వినిపించారు. ఫారం-6లో చేసిన మార్పులకు సుప్రీంకోర్టు ఆమోదం ఉందని ఎన్నికల సంఘం తప్పుగా పేర్కొంటోందని ఆమె కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే చట్టబద్ధమైన ఫారం-6లో ఎలాంటి మార్పులూ చేయలేదని తన 248 పేజీల అఫిడవిట్‌లో స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆరోపణలు చేయడం విచారకరమని పేర్కొంది.ఎస్ఐఆర్‌కు చట్టబద్ధత ఉందన్న ఈసీప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈసీ తన వైఖరిని వెల్లడించింది. ఎస్ఐఆర్ నిర్వహణకు చట్టపరమైన అధికారం ఉందని, సంబంధిత ఉత్తర్వులకు ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యులూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని అఫిడవిట్‌లో పేర్కొంది. ఈ అఫిడవిట్‌ను కోర్టులో దాఖలు చేయడానికి కూడా ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఉప ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యేతురు తరఫున ఈ సమాధానాన్ని దాఖలు చేశారు.

టీమిండియాకు వజ్రంలాంటోడు దొరికాడు



న్యూజిలాండ్ పర్యటనలో టీమిండియా యువ ఆటగాళ్లు అంచనాలకు మించి రాణిస్తూ క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా యువ ఆల్‌రౌండర్ నమన్ ధీర్ తన అద్భుతమైన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇప్పటివరకు జరిగిన రెండు టీ20 మ్యాచ్‌లలో నమన్ బ్యాట్‌తో తన సత్తాను చాటాడు, మూడో టీ20లోనూ తన జోరును కొనసాగించేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో, టీమిండియా మాజీ కెప్టెన్ అజింక్య రహానే యువ ఆటగాళ్ల ప్రదర్శనపై కీలక వ్యాఖ్యలు చేశారు. సోనీ లివ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన నమన్ ధీర్, అభిషేక్ శర్మల గురించి ప్రస్తావించారు.నమన్ ధీర్ ప్రదర్శన పట్ల రహానే ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. నమన్ ధీర్ రూపంలో భారత్‌కు ఒక అరుదైన వజ్రం దొరికిందని రహానే కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా ఉండే నమన్ ధీర్ మైండ్‌సెట్ తనకు బాగా నచ్చిందని ఆయన అన్నారు. నిజంగా అతడి రూపంలో భారత జట్టుకు ఒక వజ్రం లాంటి ప్లేయర్ దొరికాడని, మునుముందు మ్యాచుల్లో అతడు గొప్ప ఫినిషర్‌గా ఎదుగుతాడని, అంతేకాకుండా మంచి ఆల్‌రౌండర్‌గా తనవంతు టీమిండియాకు కృషి చేస్తాడని రహానే విశ్వాసం వ్యక్తం చేశారు. నమన్ నిలకడైన ప్రదర్శన జట్టుకు ఎంతో ఉపయుక్తమని ఆయన అభిప్రాయపడ్డారు.అతను అన్న మాటలు గుర్తొచ్చాయి.. అందుకే అంతగా కసిగా చితక్కొట్టా..!ఇక, మూడో టీ20లో మరో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రదర్శన పైన అందరి కళ్ళు ఉన్నాయని రహానే పేర్కొన్నారు. ఇప్పటివరకు తొలి రెండు మ్యాచ్‌లలో నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత్, ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని బలంగా భావిస్తోంది. సిరీస్ విజయం కోసం అభిషేక్ శర్మ భారీ ఇన్నింగ్స్ ఆడాలని రహానే కోరుకున్నారు. అతడు మంచి ఫామ్‌లో ఉన్నాడని, అయితే ఈ టూర్‌లో ఇంకా అతని నుంచి బెస్ట్ పెర్ఫార్మెన్స్ రాలేదని రహానే అన్నారు. అభిషేక్ శర్మ ఆరంభంలోనే పరుగులు సాధిస్తే టీమిండియాకు చాలా మంచిదని, అది జట్టుకు బలమైన పునాది వేస్తుందని ఆయన చెప్పారు. సంజు కూడా మంచి టచ్‌లో ఉన్నారని, తొలి టీ20లో ఇప్పటికే కీలక ఇన్నింగ్స్ ఆడాడని రహానే గుర్తుచేశారు. ఇప్పుడు అభిషేక్ శర్మ కూడా 50కి పైగా పరుగులు సాధిస్తే భారత్‌కు తిరుగు ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా నమన్ ధీర్ నుంచి మరోసారి మంచి నాక్ ఆశిస్తున్నానని రహానే పేర్కొన్నారు.కాగా, వెల్లింగ్టన్ వేదికగా జరిగే మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా గెలిచి మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు, సిరీస్‌ను నిలబెట్టుకోవాలని న్యూజిలాండ్ కూడా తీవ్రంగా ప్రయత్నించే అవకాశం ఉంది. దీంతో మూడో టీ20 హోరాహోరీగా జరిగే అవకాశం ఉంది, ఈ మ్యాచ్‌లలో యువ ఆటగాళ్ల ప్రదర్శన కీలకం కానుంది. రహానే వ్యాఖ్యలు యువ ఆటగాళ్లకు మరింత ప్రోత్సాహాన్ని అందించనున్నాయి.

ఆన్‌లైన్ మోసాల్లో డబ్బులు కోల్పోయారా..? ప్రతీఒక్కరికీ రూ.25 వేలు.



డిజిటల్ బ్యాంకింగ్ మోసాలకు గురైనవారికి ఊరటనిచ్చేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. 2027 జనవరి 1వ తేదీ నుంచి కొత్త రూల్స్ తీసుకురానుంది. డిజిటల్ బ్యాంకింగ్ మోసాలకు గురైనవారిని ఆదుకోనుంది. ఇందుకోసం బాధితులకు పరిహారం అందించనుంది. బాధితులు తాము నష్టపోయిన సొమ్ములో 85 శాతం వరకు పరిహారం పొందవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఈ రూల్స్ వచ్చే ఏడాది జనవరి నుంచి అమల్లోకి వస్తాయి. ఈ నిబంధనలు ఒక సంవత్సరం పాటు అమల్లో ఉంటాయి. డిజిటల్ మోసాలకు గురై బ్యాంక్ అకౌంట్లలోని సొమ్మును కోల్పోయినప్పుడు ఫిర్యాదులకు సంబంధించి కస్టమర్ బాధ్యతను నిరూపించాల్సిన భారాన్ని కూడా బ్యాంకులకు ఆర్బీఐ అప్పగించింది.ఎంతవరకు పరిహారం పొందవచ్చు..?సైబర్ నేరాల వల్ల రూ.50 వేలలోపు మోసపోయిన సమయంలో బాధితులకు ఈ పరిహారం అందుతుంది. 85 శాతం వరకు లేదా రూ.25 వేల వరకు.. ఈ రెండింటిల్లో ఏది తక్కువ విలువైతే అంత సొమ్ము పరిహారంగా అందిస్తారు. అయితే జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఇది అందిస్తారు. ప్రతీసారి జరిగే సైబర్ మోసాలకు వర్తింపచేయరు. రికవరీ అయిన మొత్తాన్ని తీసివేసిన తర్వాత మీరు కోల్పోయిన నష్టంలో 85 శాతం లేదా రూ.25 వేలల్లో ఏది తక్కువ మొత్తం అయితే అంత అందుతుంది. ఉదాహరణకు చూస్తే ఒక వ్యక్తి రూ.40 వేలు నష్టపోతే ఎలా లెక్కిస్తారంటే.. 85 శాతం అంటే రూ.34 వేలు అవుతుంది. కానీ ఆర్బీఐ గరిష్ట పరిమితిని రూ.25 వేలు మాత్రమే నిర్ణయించింది. దీంతో రూ.25 వేలు మాత్రమే అందుతాయి. రూ.20 వేలు కోల్పోయిన సమయంలో బ్యాంక్ రూ.10 వేలు రికవరీ చేస్తే.. నికర నష్టం రూ.10 వేలు అవుతుంది. అప్పుడు 85 శాతం చొప్పున అంటే రూ.8,500 పరిహారం అందుతాయి. రూ.50 వేలకు మించి కోల్పోతే ఈ జాబితాలో రావు నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారు..?నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యతను బ్యాంకులకు ఆర్బీఐ అప్పగించింది. కస్టమర్ ఫిర్యాదు చేసిన తర్వాత విచారణ జరపాలి. అనంతరం రికవరీ చేసిన సొమ్మును సర్దుబాటు చేసిన తర్వాత పరిహారాన్ని లెక్కించి అకౌంట్లో జమ చేయాలి. బ్యాంకులు ఈ పరిహారం చెల్లించినా.. ఆ తర్వాత దీనిని బ్యాంకులు, ఆర్బీఐ పంచుకుంటాయి. అయితే పరిహారం అందుకోవాలంటే మోసం జరిగిన ఐదు

: ఆస్ట్రేలియా ఆధిపత్యానికి చెక్.. ర్యాంకింగ్స్‌లో దుమ్ములేపిన సౌతాఫ్రికా


దుమ్ములేపిన దక్షిణాఫ్రికా

టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యానికి సౌతాఫ్రికా బ్రేక్ వేసింది. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ మైదానంలో జరిగిన మూడో టెస్టులో కంగారూలను 176 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఒక దశలో మ్యాచ్‌పై పూర్తి పట్టుతో కనిపించిన ఆస్ట్రేలియాకు సౌతాఫ్రికా బౌలర్లు ఊహించని షాక్ ఇచ్చారు. 288 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఆసీస్ కేవలం 111 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌ను సౌతాఫ్రికా 2-1తో కైవసం చేసుకుంది. అంతేకాదు, ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కూడా దక్కించుకుంది.2018 నాటి వివాదాస్పద మైదానంలో చారిత్రక విజయంఈ మ్యాచ్‌కు న్యూలాండ్స్ మైదానం మరో ప్రత్యేకతను తీసుకొచ్చింది. 2018లో ఇదే వేదికపై ఆస్ట్రేలియా జట్టుకు సంబంధించిన బాల్ ట్యాంపరింగ్ వివాదం ప్రపంచ క్రికెట్‌ను కుదిపేసింది. ఆ ఘటన తర్వాత దాదాపు ఎనిమిదేళ్లకు ఇరు జట్లు మళ్లీ ఇక్కడ టెస్ట్ మ్యాచ్ ఆడాయి. ఈసారి మాత్రం ఆస్ట్రేలియాకు చేదు అనుభవం ఎదురైంది. నిర్ణయాత్మక మూడో టెస్టులో సౌతాఫ్రికా చివరి రోజు అద్భుతంగా పోరాడి మ్యాచ్‌ను తనవైపు తిప్పుకుంది. దీంతో సిరీస్‌తో పాటు టెస్ట్ క్రికెట్‌లో నంబర్ 1 స్థానాన్ని కూడా అందుకుంది.111 పరుగులకే కంగారూల ప్యాకప్288 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. మాట్ రెన్‌షా పరుగుల ఖాతా తెరవకుండానే రబాడ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. మార్నస్ లబుషేన్ 4, ట్రావిస్ హెడ్ 14, జోష్ ఇంగ్లిస్ 4, అలెక్స్ క్యారీ 2 పరుగులకే అవుటయ్యారు. కూపర్ కొన్నోలీ, మిచెల్ స్టార్క్ డకౌట్ అయ్యారు. దీంతో ఆసీస్ ఓటమి దిశగా సాగింది. కామెరాన్ గ్రీన్ 27 పరుగులు, కెప్టెన్ పాట్ కమిన్స్ 11 పరుగులు చేశారు. నాథన్ లయన్ 33 పరుగులతో నాటౌట్‌గా నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడు.

హార్మర్ స్పిన్‌కు ఆసీస్ బ్యాటర్లు బోల్తా

సౌతాఫ్రికా విజయంలో సైమన్ హార్మర్ కీలక పాత్ర పోషించాడు. తన స్పిన్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ఇబ్బంది పెట్టి 21.1 ఓవర్లలో కేవలం 16 పరుగులే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. కగిసో రబాడ మూడు వికెట్లు తీసి ఆసీస్ పతనాన్ని వేగవంతం చేశాడు. చివరికి

ఫ్లిప్‌కార్ట్‌లో చీర రిటర్న్ చేయబోయి భారీ మోసం.



ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండకపోతే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుని భారీగా డబ్బు నష్టపోయే ప్రమాదం ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని ఓ మహిళకు ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. ఫ్లిప్‌కార్ట్‌లో కొనుగోలు చేసిన చీరను తిరిగి ఇచ్చి డబ్బులు పొందాలనుకున్న ఆమె.. సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకుని ఏకంగా రూ.99,518 కోల్పోయింది. అసలు ఏం జరిగిందంటే? రూ.674 చీర కొనుగోలు.. రీఫండ్ కోసం ఎదురుచూపులు:ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా జిల్లాకు చెందిన ఆకాంక్ష అనే మహిళ ఫ్లిప్‌కార్ట్‌లో రూ.674 విలువైన చీరను కొనుగోలు చేసింది. అయితే ఆ చీర ఆమెకు నచ్చకపోవడంతో తిరిగి ఇచ్చి డబ్బులు పొందాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం రిటర్న్ రిక్వెస్ట్ పెట్టింది. ఏడు రోజులు గడిచినా ఆమె ఖాతాలో రీఫండ్ డబ్బులు జమ కాలేదు. దీంతో ఆర్డర్‌కు సంబంధించిన నంబర్‌కు ఫోన్ చేసి తన డబ్బుల గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించింది. ఇదే ఆమెకు పెద్ద సమస్యగా మారింది.స్క్రీన్ షేర్ చేయించుకుని.. ఖాతా ఖాళీ!రీఫండ్ ఇప్పిస్తామని చెప్పిన సైబర్ నేరగాళ్లు ఆమెను నమ్మించారు. డబ్బులు తిరిగి రావాలంటే మొబైల్ స్క్రీన్‌ను షేర్ చేయాలని, ఫోన్‌కు వచ్చిన గిఫ్ట్ కార్డు కూపన్‌ను ఓపెన్ చేయాలని సూచించారు. వారి మాటలు నమ్మిన ఆకాంక్ష అలా చేయడంతో నేరగాళ్లు ఆమె మొబైల్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు సమాచారం. ఆ తర్వాత ఆమె బ్యాంకు ఖాతా నుంచి విడతల్లో డబ్బులు మాయమయ్యాయి. మొదటిసారి రూ.10,000, రెండోసారి రూ.10,000, మూడోసారి రూ.19,999, నాలుగోసారి రూ.55,000, ఐదోసారి రూ.4,495 చొప్పున డబ్బులు కట్ అయ్యాయి.మొత్తంగా రూ.99,518 ఆమె ఖాతా నుంచి మాయమయ్యాయి. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించినప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది.పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన విషయం తెలిసిన వెంటనే ఆమె తన తండ్రికి సమాచారం ఇచ్చింది. ఇద్దరూ బ్యాంకుకు వెళ్లేలోపే బ్యాంకు మూసివేసినట్లు సమాచారం. ఈ ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించినప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది.పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన ఘటనపై కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదుపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపినట్లు తెలుస్తోంది.

8 బంతుల్లో 4 పరుగులు.. ఆ ట్రిక్ మిస్ అయిందిగా.



న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉంది. రెండో టీ20లో టీమిండియా విజయం సాధించినా.. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి మాత్రం బ్యాటింగ్‌లో పెద్దగా అవకాశం దక్కలేదు. కేవలం 8 బంతులు ఎదుర్కొన్న వైభవ్ 4 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. వైభవ్ ఒక్క బౌండరీ కూడా కొట్టలేకపోయాడు. కొత్త పరిస్థితుల్లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో అతడిలో కొంత ఆందోళన కనిపించిందని భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విశ్లేషించాడు.వైభవ్ వరుసగా 8 బంతులు ఎదుర్కొన్నా షాట్లలో సరైన టైమింగ్ కనిపించలేదని అశ్విన్ పేర్కొన్నాడు. అలాంటి సమయంలో ప్రతి బంతినీ బౌండరీకి తరలించాలనే ఆలోచనకు బదులుగా స్ట్రైక్ రొటేట్ చేయాలని వైభవ్‌కు సూచించాల్సిందని తెలిపాడు.ఎక్కువమంది చదివినది: ×చీణ జం చ్గీ: కివీస్‌తో వన్డే సిరీస్.. బుల్లెట్ షాట్లతో కోహ్లీ లోడింగ్.. రోకో జోడీ బయల్దేరేది ఎప్పుడంటే?"వైభవ్ ప్రశాంతంగా కనిపించలేదు. అతడికి స్ట్రైక్ రొటేట్ చేయమని చెప్పాల్సింది. ఆ ట్రిక్ మిస్ అయింది" అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పాడు.యువ ఆటగాడికి ఇదొక విలువైన పాఠం..వైభవ్‌కు ఈ ఇన్నింగ్స్ ఒక మంచి పాఠంగా ఉపయోగపడుతుందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. విదేశీ పర్యటనల్లో పరిస్థితులను అర్థం చేసుకోవడం యువ బ్యాటర్‌కు అంత సులభం కాదని చెప్పాడు.ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు జింబాబ్వే టూర్‌లో కూడా వైభవ్ సీనియర్ టీమిండియాతో అనుభవం సంపాదిస్తున్నాడని గుర్తు చేశాడు. ఇలాంటి ప్రతి మ్యాచ్ అతడి ఎదుగుదలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నాడు.వైభవ్‌పై తొందర అవసరం లేదు..వైభవ్‌ను వెంటనే ప్రతీ మ్యాచ్‌లో ఆడించాలనే ఒత్తిడి టీమ్ మేనేజ్‌మెంట్‌పై ఉండకూడదని అశ్విన్ స్పష్టం చేశాడు. సంజూ శాంసన్ (ఝుఅయిబ ఝుఎంశీఅ), అభిషేక్ శర్మ వంటి ఆటగాళ్లు

మీ డబ్బు డబుల్ అవ్వాలా.. కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్‌లో పెట్టుబడితో అదిరే లాభాలు..



నేటి రోజుల్లో కేవలం డబ్బు సంపాదించడమే కాదు.. కష్టపడి సంపాదించిన రూపాయిని సరైన మార్గంలో పొదుపు చేయడం కూడా ఎంతో ముఖ్యం. చాలామంది స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లలో ఉండే రిస్క్ చూసి అటువైపు వెళ్లడానికి భయపడుతుంటారు. పైసా నష్టం లేకుండా, ప్రభుత్వ గ్యారెంటీతో కూడిన సురక్షితమైన రాబడిని కోరుకునే వారికి పోస్టాఫీస్ అందిస్తున్న కిసాన్ వికాస్ పత్ర ఒక అద్భుతమైన మార్గంగా నిలుస్తోంది. కేవలం రూ. 1,000 నుంచే ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉండటంతో సామాన్యులకు ఇది చక్కటి ఆర్థిక రక్షణ కల్పిస్తోంది. కిసాన్ వికాస్ పత్ర అనేది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో నడిచే పాపులర్ చిన్న పొదుపు పథకం. ప్రస్తుత త్రైమాసికానికి ఈ పథకంపై కేంద్ర ప్రభుత్వం వార్షికంగా 7.5 శాతం స్థిర వడ్డీని అందిస్తోంది. ఈ వడ్డీ రేటు ప్రకారం.. ఇందులో ఇన్వెస్ట్ చేసిన మొత్తం 115 నెలల్లో (అంటే సరిగ్గా 9 సంవత్సరాల 7 నెలల్లో) రెట్టింపు అవుతుంది. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం, పిల్లల ఉన్నత చదువులు లేదా భవిష్యత్తు అవసరాల కోసం రిస్క్ లేకుండా పొదుపు చేయాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.లెక్కలు ఇలా..రూ.50,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 1,00,000రూ.1,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 2,00,000రూ.5,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 10,00,000రూ. 1,000 నుంచే ప్రారంభం.. గరిష్ట పరిమితి లేదు..ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 1,000 కాగా, ఆపై రూ.100 గుణిజాల్లో ఎంతైనా జమ చేసుకోవచ్చు. అత్యంత ఆకర్షణీయమైన విషయం ఏమిటంటే.. ఇందులో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి గరిష్ట పరిమితి లేదు. మీ ఆర్థిక స్తోమతను బట్టి లక్షల్లోనైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ ఖాతాను సింగిల్ ఖాతాగా లేదా గరిష్టంగా ముగ్గురు పెద్దలు కలిసి జాయింట్ ఖాతాగానూ ప్రారంభించవచ్చు. అలాగే 10 ఏళ్లు పైబడిన పిల్లల పేరు మీద గార్డియన్ల పర్యవేక్షణలో కూడా ఖాతా తెరిచే వెసులుబాటు ఉంది. మధ్యలోనే డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చా? మెచ్యూరిటీ కంటే ముందే అత్యవసరంగా డబ్బు అవసరమైతే ఏంటనే సందేహం చాలామందికి ఉంటుంది. కేవీపీ ఖాతా ప్రారంభించిన తర్వాత రెండున్నర సంవత్సరాలు పూర్తయితే, నిర్దేశిత నిబంధనలకు లోబడి ఖాతాను క్లోజ్ చేసుకుని అసలు, వడ్డీని విత్‌డ్రా చేసుకునే సదుపాయం కల్పించారు. అంతేకాకుండా ఏదైనా అత్యవసర సమయాల్లో బ్యాంకుల నుంచి పర్సనల్ లేదా బిజినెస్ లోన్లు పొందేందుకు ఈ కేవీపీ సర్టిఫికేట్‌ను పూచీకత్తుగా కూడా ఉపయోగించుకోవచ్చు.పెట్టుబడి పెట్టే ముందు తెలుసుకోవాల్సిన నిబంధనలు చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్ర



3 వేల మంది న్యాయ సలహాదారులా.. స్వచ్ఛంద ఉద్యమం చేపట్టనున్న ధనుష్

తమిళనాడు రాజకీయాల గురించి ఇప్పుడు ఆసక్తికర చర్చ నడుస్తుంది. ఇటీవలే సొంతంగా పార్టీ ప్రారంభించి అఖండమైన మేజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు విజయ్ దళపతి. ఇప్పుడు ఆయన దారిలో మరో హీరో ధనుష్ సైతం నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ హీరో త్వరలోనే రాజకీయ ప్రవేశం చేయనున్నారనే ప్రచారం తమిళనాడు సినీ వర్గాల్లో జోరుగా సాగుతుంది. ఇప్పటివరకు ఈ విషయం పై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ నెట్టింట మాత్రం రోజుకో వార్త హల్చల్ చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా మరో న్యూస్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం వినిపిస్తున్న టాక్ ప్రకారం ధనుష్ అభిమాన సంఘాన్ని స్వచ్ఛంద సంస్థగా మార్చి రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది న్యాయసలహాదారులను నియమించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆన స్వచ్ఛంద సంస్థ 234 నియోజకవర్గాల కోసం ఏసీ సౌకర్యాలతో కూడిన ట్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతుందని ప్రచారం జరుగుతుంది.అభిమాన సంఘం ఒక స్వచ్ఛంద సంస్థగా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో, రాజకీయ మార్గంలో భవిష్యత్తులో తలెత్తే న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడానికి ఈ న్యాయ సలహాదారులను నియమించనున్నట్లు సమాచారం. మొత్తం 234 నియోజకవర్గాల్లోనూ వీరిని నియమిస్తే, ప్రతి నియోజకవర్గానికి పెద్ద సంఖ్యలో న్యాయ సలహాదారులు అందుబాటులో ఉంటారని అంటున్నారు. భవిష్యత్తులో ధనుష్ స్వచ్ఛంద సంస్థ కార్యనిర్వాహకులపై ఉన్న కేసులను పరిష్కరించడంలో, నిరసనల సమయంలో తలెత్తే చట్టపరమైన సమస్యలలో, స్థానిక సమస్యలలో వారు సహాయపడవచ్చని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. ఇటీవల, ధనుష్ స్వచ్ఛంద సంస్థ వరుసగా అనేక చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా, అక్టోబర్ 15, 2026న, ఫ్యాన్ క్లబ్‌ను స్వచ్ఛంద సంస్థగా మార్చి, ఒక జెండా , లోగోను ఆవిష్కరించారు.ని తర్వాత, అక్టోబర్ 18, 2026న జరిగిన మహిళా బృంద నిర్వాహకుల సమావేశంలో పాల్గొన్న 3,000 మందికి పైగా మహిళా నిర్వాహకులకు ఒక్కొక్కరికి 20 గ్రాముల వెండి దీపాన్ని బహూకరించారు. దీని తర్వాత, జనవరి 2027 నుండి మొత్తం 234 నియోజకవర్గాలలో 10వ, ప్లస్ 2 విద్యార్థుల కోసం ఏసీ సౌకర్యాలతో ఉచిత ట్యూషన్ కేంద్రాలను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు ప్రకటించారు. దీనిలో భాగంగా, ఆయన ఢిల్లీలోని ప్రముఖులను కలిశారని, కొత్త పార్టీకి పేరు నమోదు చేశారని వార్తలు వస్తున్నాయి. అయితే, వీటిలో ఏదీ అధికారికంగా ధృవీకరించబడలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్, రాజకీయాల్లోకి ప్రవేశించడానికి ముందు, తన అభిమాన సంఘాలను 'విజయ్ మక్కల్ ఉద్యమం'గా మార్చి ప్రతి జిల్లాలో సంక్షేమ సహాయం అందించారు. ఆ తర్వాత, ఆయన పార్టీని ప్రారంభించి, తాను పోటీ చేసిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. ధనుష్ కూడా అభిమాన సంఘాన్ని ఒక ఉద్యమంగా మార్చడం, నియోజకవర్గాల వారీగా నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం, ప్రజా సంక్షేమ పనుల్లో నిమగ్నమవడం వంటి అదే మార్గాన్ని అనుసరించడం ప్రారంభించారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తన రాజకీయ ప్రవేశంపై ధనుష్ ఇప్పటివరకు స్పందించలేదు.



11 సినిమాలతో మొదలై.. స్పెషల్ సాంగ్స్‌తో సెన్సేషన్..

సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకునే హీరోయిన్లు కొందరైతే.. గ్లామర్‌తో పాటు స్పెషల్ సాంగ్స్ ద్వారా భారీ క్రేజ్ సంపాదించుకునే భామలు మరికొందరు. ముఖ్యంగా ఒకప్పుడు హీరోయిన్‌గా సినిమాలు చేసినప్పటికీ, ఆ తర్వాత ఐటమ్ సాంగ్స్‌తో ప్రేక్షకులకు మరింత దగ్గరైన నటీమణులు చాలామంది ఉన్నారు. అలాంటి వారిలో బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌటేలా ఒకరు. సినిమాల కంటే ప్రత్యేక పాటలు, గ్లామరస్ లుక్స్, సోషల్ మీడియా పోస్టులతో ఎక్కువగా వైరల్ అవుతుంది. ఊర్వశి రౌటేలా పేరు వినగానే చాలామందికి గుర్తొచ్చేది ఆమె గ్లామరస్ లుక్స్. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ, అందాల పోటీల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది.చిన్న వయసులోనే ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఊర్వశి మిస్ టీన్ ఇండియా టైటిల్‌తో పాటు పలు అందాల పోటీల్లో విజయాలు అందుకుంది. 2015లో మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమెకు మోడలింగ్ రంగంలో మరిన్ని అవకాశాలు వచ్చాయి. 2013లో వచ్చిన సింగ్ సాబ్ ది గ్రేట్ సినిమాతో ఊర్వశి వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత సనం రే, గ్రేట్ గ్రాండ్ మస్తీ, హేట్ స్టోరీ 4, పాగల్‌పంతీ వంటి సినిమాల్లో నటించింది. అయితే హీరోయిన్‌గా ఆశించిన స్థాయిలో వరుస విజయాలు అందుకోలేకపోయింది. చిన్న వయసులోనే ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఊర్వశి మిస్ టీన్ ఇండియా టైటిల్‌తో పాటు పలు అందాల పోటీల్లో విజయాలు అందుకుంది. 2015లో మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమెకు మోడలింగ్ రంగంలో మరిన్ని అవకాశాలు వచ్చాయి. 2013లో వచ్చిన సింగ్ సాబ్ ది గ్రేట్ సినిమాతో ఊర్వశి వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత సనం రే, గ్రేట్ గ్రాండ్ మస్తీ, హేట్ స్టోరీ 4, పాగల్‌పంతీ వంటి సినిమాల్లో నటించింది. అయితే హీరోయిన్‌గా ఆశించిన స్థాయిలో వరుస విజయాలు అందుకోలేకపోయింది. హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న సమయంలోనే ప్రత్యేక పాటల్లో కనిపించడం ప్రారంభించింది. హసీనో కా దీవానా, బాస్ పార్టీ, వైల్డ్ సాలా, కల్ట్ మామా వంటి పాటల్లో తన గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా సౌత్ ఇండియన్ సినిమాల్లో చేసిన స్పెషల్ అపియరెన్స్‌లు ఆమెకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. తెలుగు ప్రేక్షకులకు కూడా ఊర్వశి సుపరిచితమే. వాల్తేరు వీరయ్య సినిమాలో బాస్ పార్టీ పాటతో పాటు ఏజెంట్, బ్రో, స్కంద సినిమాల్లో ప్రత్యేక పాటలు, పాత్రల్లో కనిపించింది. బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలోనూ కీలక పాత్ర పోషించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఊర్వశి కెరీర్‌ను గమనిస్తే ఆమె కేవలం ఐటమ్ సాంగ్స్‌కే పరిమితం కాలేదని తెలుస్తుంది. జేఎన్‌యూ: జహంగీర్ నేషనల్ యూనివర్సిటీ,



రామ్ చరణ్, సుకుమార్ సినిమా ముహూర్తం ఫిక్స్..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ , సక్సెస్ ఫుల్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ '=జ 17' (వర్కింగ్ టైటిల్). ఈ సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అప్పట్లో బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించిన 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న చిత్రం కావడంతో అభిమానుల్లో ఆసక్తి తారాస్థాయికి చేరింది. అంతేకాదు కొన్ని రోజులుగా ఈ మూవీకి సంబంధించి ఎన్నో విషయాలు అటు ఫిల్మ్ వర్గాల్లో, ఇటు సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా ప్రారంభానికి ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. నవంబర్ 1న హైదరాబాద్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభం కానుంది. మరుసటి రోజు నుంచే ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు టాక్.కాగా, సినిమా పూజా కార్యక్రమానికి కొన్ని గంటల ముందు దర్శకుడు సుకుమార్ సతీమణి తబిత సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతూ మెగా ఫ్యాన్స్‌లో జోష్ నింపుతోంది. "సుక్కు భార్యగా ఈ ప్రాజెక్ట్ విషయంలో నేను ఎంతగానో గర్వపడుతున్నాను. ఆయన ఈ స్క్రిప్ట్ కోసం పడ్డ కష్టం, వెచ్చించిన సమయం నాకు తెలుసు. అందరికీ ఇష్టమైన ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం చాలా ప్రత్యేకమైన విషయం. ఈ ప్రయాణం ఎలా సాగుతుందో చూడాలనుకుంటున్నాను" అంటూ తబిత తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చారు. అంతేకాకుండా రామ్ చరణ్, సుకుమార్‌లకు ఎలివేషన్ ఇస్తూ ఆమె షేర్ చేసిన వీడియోకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ యాడ్ చేయడం విశేషం.ఈ సినిమాకు సంబంధించి టెక్నీషియన్ల విషయంలోనూ ఆసక్తికర మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు సుకుమార్ సినిమాలన్నింటికీ దేవిశ్రీ ప్రసాద్ (ణవజఱఱ ూతీఱ్ఱాతీఱ్ఱుఱఱ) సంగీతం అందించగా.. ఈ చిత్రానికి మాత్రం ఆయన స్థానంలో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ బాధ్యతలు చేపట్టారు. మైత్రీ మూవీ మేకర్స్ , సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్



ఆమె అందమే వేరయా.. వయసు పెరుగుతున్న చెక్కు చెదరని సౌందర్యం..

దక్షిణాది సినీ పరిశ్రమలో 'లేడీ సూపర్‌స్టార్'గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న అందాల తార నయనతార గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. దశాబ్దాలుగా టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ అనే తేడా లేకుండా అన్ని భాషల్లోనూ స్టార్ హీరోల సరసన నటిస్తూ తన హవా కొనసాగిస్తున్నారు. కేవలం సినిమాల పరంగానే కాకుండా, సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నయన్.. తన లేటెస్ట్ ఫొటోషూట్స్, వ్యక్తిగత విశేషాలను అభిమానులతో పంచుకుంటూ అభిమానులకు దగ్గరగా ఉంటారు.తాజాగా ఆమె షేర్ చేసిన బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో నయనతార బ్లాక్ కలర్ ఆఫ్-షోల్డర్ డ్రెస్‌లో అత్యంత స్టైలిష్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తున్నారు. లూజ్ హెయిర్‌స్టైల్, సింపుల్ మేకప్ , ఆమె క్యారీ చేసిన విధానం చూస్తుంటే ఫ్యాషన్ ప్రపంచంలో ఆమెకు ఉన్న టేస్ట్ ఎలాంటిదో స్పష్టమవుతుంది. తాజాగా ఆమె షేర్ చేసిన బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో నయనతార బ్లాక్ కలర్ ఆఫ్-షోల్డర్ డ్రెస్‌లో అత్యంత స్టైలిష్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తున్నారు. లూజ్ హెయిర్‌స్టైల్, సింపుల్ మేకప్ , ఆమె క్యారీ చేసిన విధానం చూస్తుంటే ఫ్యాషన్ ప్రపంచంలో ఆమెకు ఉన్న టేస్ట్ ఎలాంటిదో స్పష్టమవుతుంది. కెమెరా ముందు ఆమె ఇచ్చిన స్టైలిష్ ఫోజులు ఈ పిక్స్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఆమె అందం మరింత రెట్టింపు అవుతోందని, ట్రెండింగ్ లుక్స్‌తో ఆమె యూత్‌కు గట్టి పోటీ ఇస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మలయాళ చిత్రంతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన నయనతార.. తెలుగులో విక్టరీ వెంకటేష్ సరసన 'లక్ష్మి', 'తులసి', నటసింహం నందమూరి బాలకృష్ణతో 'శ్రీరామరాజ్యం' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు.కెమెరా ముందు ఆమె ఇచ్చిన స్టైలిష్ ఫోజులు ఈ పిక్స్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఆమె అందం మరింత రెట్టింపు అవుతోందని, ట్రెండింగ్ లుక్స్‌తో ఆమె యూత్‌కు గట్టి పోటీ ఇస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మలయాళ చిత్రంతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన నయనతార.. తెలుగులో విక్టరీ వెంకటేష్ సరసన 'లక్ష్మి', 'తులసి', నటసింహం నందమూరి బాలకృష్ణతో 'శ్రీరామరాజ్యం' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు.ముఖ్యంగా 'శ్రీరామరాజ్యం' చిత్రంలో సీతాదేవిగా ఆమె నటనా ప్రతిభ ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసింది. అటు కోలీవుడ్‌లో 'మాయ', 'నానుమ్ రౌడీ దాన్', 'అరమ్' వంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో పాటు ప్రయోగాత్మక చిత్రాలు చేస్తూ తనకంటూ సపరేట్ మార్కెట్ సృష్టించుకున్నారు. కేవలం సౌత్ ఇండస్ట్రీకే పరిమితం కాకుండా, బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ సరసన 'జవాన్' చిత్రంతో హిందీలోనూ గ్రాండ్ ఎంట్రీ ఇచ్చి నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ సృష్టించారు.ముఖ్యంగా 'శ్రీరామరాజ్యం' చిత్రంలో సీతాదేవిగా ఆమె నటనా ప్రతిభ ప్రేక్షకులను

భోజనం చేస్తుంటే ప్రొడక్షన్ బాయ్ వచ్చి అవమానించాడు..



టాలీవుడ్ నటుడు రాజీవ్ కనకాల తన సినీ ప్రస్థానంలోని కొన్ని ఆసక్తికరమైన, కొన్ని షాకింగ్ విషయాలను ఇటీవల పంచుకున్నారు. ముఖ్యంగా, ఆయన తన తొలిరోజు షూటింగ్‌లో ఎదుర్కొన్న అవమానకరమైన సంఘటనను, మహేష్ బాబు పోకిరి సినిమాలో అవకాశం కోల్పోయిన వైనాన్ని వెల్లడించారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ, తన నటన జీవితపు తొలిరోజున ఒక ప్రొడక్షన్ బాయ్ తనను అత్యంత అవమానకరంగా మాట్లాడినట్లు గుర్తు చేసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో, తాను చేతులు కడుక్కుంటుండగా, ఆ ప్రొడక్షన్ బాయ్ "హేయ్, బుద్ధుందా లేదా? నువ్వు ఇక్కడ కూర్చున్నావేంటి? పో ఎహే లే" అని అరిచినట్లు తెలిపారు. అప్పటికి హాస్య నటుడు ఏవిఎస్ కూడా సినీ పరిశ్రమకు కొత్త కావడంతో, ఈ సంఘటనపై ఆయన కూడా ఏమీ మాట్లాడలేకపోయారని రాజీవ్ చెప్పారు. ఈ అనుభవం నటుడిగా తన మొదటిరోజు తనకు ఎదురైన ఒక చేదు జ్ఞాపకమని వివరించారు. అంతేకాకుండా, మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాలో అజయ్ పోషించిన కీలక పాత్రకు తాను మొదట ఎంపికైనట్లు రాజీవ్ కనకాల తెలిపారు. ఈ విషయం తనకు ఇటీవల సోషల్ మీడియా ద్వారానే తెలిసిందని పేర్కొన్నారు. గతంలో తను నటించిన అమ్మాయి బాగుంది సినిమాలో తన పాత్ర మరణించినందున, పోకిరిలో మళ్ళీ అలాంటి పాత్రను చేయకూడదని మహేష్ బాబు స్వయంగా సూచించారని, దీంతో అజయ్‌కు ఆ అవకాశం

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, peerzadi guda, GHMC, medchal malkaj giri AND PUBLICATIONS, , Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONSContact No : 9440032006. MAIL ID : prajavaani006@gmail.comepaper.prajavaani.net